# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 20 సంచిక:97 హైదరాబాద్, 30-9-2025, మంగళవారం పేజీలు: 12 వెల: 1.00


## నిమిషాంబిక దేవి ఆలయములో అన్నప్రసాదం పంపిణి

హైదరాబాద్ (మేడ్చల్ )సెప్టెంబర్ 29 దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిమిషాంబిక దేవి ఆలయములో మాజీ జెడ్.పి.టి.సి, బోడుప్పల్ బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్ రెడ్డి నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమములో మాజీ మంత్రి వర్యులు మేడ్చల్ ఎం.ఎల్.ఏ చామకూర మల్లారెడ్డి బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి , మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్ , బోడుప్పల్ బి.ఆర్.ఎస్. పార్టీ ప్రధాన కార్యదర్శి మిసాల కృష్ణ మొదలగు వారితో బోడుప్పల్ 15వ డివిజన్ బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు సిగురు రవికుమార్ , సూరజ్ నగర్ కాలని సీనియర్ నాయకులు సోమ నర్సింహాచారి పాల్గొన్నారు.

# యువతకు శాపం యువ వికాస పథకం..

- పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా మారిన వైనం..
- పథకం వర్తిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్న యువత..
- దరఖాస్తుదారుల నడ్డివిరుస్తున్న సవాలక్ష నిబంధనలు..
- పథకం ఆశయం మంచిదే.. ఆచరణ మాత్రం శూన్యం..
- రుణం ఇవ్వడానికి వెనుకంజవేస్తున్న బ్యాంకర్లు..
- నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల మాటేమో గానీ..ఎదురుచూసి విసిగిపోతున్న యువత..
- ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మిగిలిపోయిన యువ వికాస పథకం..
- యువత జీవితాలకు ఒక వెలుగు చూపాలన్నదే " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..


12లో




## నేటి భారతం

- మిమ్మల్ని మీరు నమ్ముకోండి. మీరు అనుకున్నదానికంటే ధైర్యవంతులు, మీకు తెలిసిన దానికంటే ఎక్కువ ప్రతిభావంతులు, మీరు ఊహించిన దానికంటే ఎక్కువ సామర్థ్యం కలిగి ఉంటారు.. ఇది మీకు మాత్రమే సాధ్యం..
- మీ కలలుగన్న జీవితాన్ని గడపండి.. ఇతరుల అంచనాలు, అభిప్రాయాలకు బదులుగా..
- మీ దృష్టి ఎలా సాగుతోంది.. మీ ఉద్దేశ్యం ఎలా ఉంటుంది. దాని ప్రకారం గడపడానికి తగినంత ధైర్యంగా ఉండటానికి ప్రయత్నం చేయండి..

గంగుల. నరసింహ రెడ్డి..




12లో

# 'స్థానిక' పోరుకు మోగిన నగారా..

## గిన్నిస్ రికార్డులో 'మన బతుకమ్మ కార్నివాల్'



12లో




హైదరాబాద్: సెప్టెంబర్ 29 ( భారత శక్తి ) దేశంలోనే అతిపెద్ద సినిమా పైరసీ ముఠాను తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు (%జతీఅవివ చీవషం%). ముఠాకు చెందిన ఆరుగురిని అరెస్టు చేశారు. తెలుగు సహా పలు భాషల సినిమాలను పైరసీ చేసినట్లు గుర్తించారు.

12లో

## రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ అసత్య ప్రచారాలు: ఉత్తమ్‌కుమార్ రెడ్డి



12లో

## 20 ఏళ్లు పార్టీ కోసం కష్టపడ్డా.. అవమానాలు ఎదుర్కొన్నా: కవిత



12లో




హైదరాబాద్: సెప్టెంబర్ 29 ( భారత శక్తి ) దసరా పండగకు ఊరెళ్తున్న ప్రయాణికులతో హైదరాబాద్‌లో రోడ్లు కిక్కిరిసిపోతున్నాయి. కోఠి, చాదర్‌ఘాట్ ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కోఠి నుంచి మలక్‌పేట వైపు వెళ్లేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాదర్‌ఘాట్ మీదుగా మలక్‌పేటకు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు. కోఠి-దిల్‌సుఖ్‌నగర్ మార్గంలో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. మరోవైపు వరదలకు దెబ్బతిన్న చాదర్‌ఘాట్ పాత వంతెనపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

# సంపాదకీయ

## తొక్కిసలాటలు ఎందుకు జరుగుతున్నాయి..

తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవీకే అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 38 మంది ప్రాణాలు కోల్పోవడం.. దేశవ్యా?ప్తంగా సంచలనం సృష్టించింది. ఇదొక్కటే కాదు దేశవ్యాప్తంగా తరచుగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో కుంభమేళా మొదలు ఢిల్లీ రైల్వేస్టేషన్, గోవా, ఆర్సీబీ విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. సముద్రం ఉప్పొంగలేదు, అగ్ని కీలలు ఎగసి పడలేదు, గాలివాన బీభత్సం సృష్టించలేదు, ఏ వాహనానికి ప్రమాదం జరగనూ లేదు. కానీ ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే 38 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. తమిళనాడులోని కరూర్‌లో నటుడు, టీవికే పార్టీ అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట అంతులేని విషాదం మిగిల్చింది. ఈ ఘటనలో మరో 50 మందికి పైగా గాయాలపాలయ్యారు. మృతుల్లో పిల్లలు కూడా ఉండటం గుండెలను పిండేస్తోంది. అయితే ఇది ఎక్కడో ఒక చోట, ఎప్పుడో ఒకసారి జరిగిన ఘటన కాదు. ఈ ఏడాది జనవరి మొదలు ఇప్పటి దాకా.. దేశవ్యాప్తంగా జరిగిన తొక్కిసలాటల్లో అనేక మంది మృత్యువాతపడ్డారు. వేడుకగా నిర్వహించే కార్యక్రమాలే.. మృత్యుకూపాలుగా మారుతుండటంపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2025 జనవరిలో మహాకుంభ మేళాలో తొక్కిసలాట జరిగింది. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరించడానికి భక్తులు వచ్చిన క్రమంలో తొక్కిసలాట జరిగి 30 మంది మృతిచెందారు. 60 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. ఆ తర్వాత ఫిబ్రవరిలో ఢిల్లీలోని రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో మహిళలు, పిల్లలు సహా 18 మంది చనిపోగా మరో 20 మందికిపైగా గాయపడ్డారు. మేలో గోవాలోని శ్రీ లైరై దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు, జూన్‌లో ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలిచిన సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద చేపట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది గాయపడ్డారు. ఇదే నెల.. పూరి రథయాత్రలో ముగ్గురు చనిపోయారు. సెప్టెంబర్ 27న కరూర్‌లో 8 మంది పిల్లలతో సహా 38 మంది తొక్కిసలాటకు బలయ్యారు. అప్పటివరకు ఆహ్లాదంగా ఉన్న ప్రదేశాలు.. తొక్కిసలాటతో మృత్యుకూపాలుగా మారుతున్నాయి. దీనికి సాధారణంగా.. క్రౌడ్‌లో ఉండే ప్యానిక్ కారణం అని నిపుణులు చెబుతున్నారు. అయితే ఫోరెన్సిక్ సమీక్షలు, పరిశోధనల వివరాల ప్రకారం తొక్కిసలాటలకు ముఖ్య కారణం.. ప్రమాదకర రీతిలో జన సాంద్రత ఉండటమే అని తెలుస్తోంది. ఒక చదరపు మీటర్ ప్రదేశంలో సాధారణంగా 5-7 మంది ఉండాల్సింది.. అంతకంటే ఎక్కువగా కుక్కినట్లుగా ఉండటం, కాలు కదిపే అవకాశం కూడా లేకపోవడం వల్ల.. తో పరిస్థితి దగజారుతోంది. మనం నీళ్లను చిన్నగా తాకితే ఎలా అలలు ఏర్పడతాయో.. మొత్తం ప్యాక్డ్‌గా ఉన్న జనాన్ని ఎవరైనా చిన్నగా తోసినా.. అది పలు రెట్లు పెరిగి కిందపడిపోతారు. అనంతరం ఇతరులు ప్యానిక్ అవుతూ.. అటు ఇటు పరుగెడుతూ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో కింద పడిపోయిన వారు.. మిగతా వాళ్ల కాళ్ల కింద చిక్కుకుపోయి, ఊపిరాడక ప్రాణాలు కోల్పోతారు. రాజకీయ పార్టీల సభలు, సినిమా వేడుకలు, రవాణా ప్రాంతాల్లో ఇలాంటి తొక్కిసలాటలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కార్యక్రమాల్లో కొన్ని సందర్భాల్లో పుకార్లు ప్యానిక్‌ను సృష్టిస్తున్నాయి. అది తొక్కిసలాటలకు దారి తీస్తోంది. క్రౌడ్ కంట్రోల్ విషయంలో నిర్వహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సరైన ఎంట్రీ, ఎగ్జిట్ ప్లానింగ్.. కార్యక్రమం జరిగే ప్రదేశంలో లైనింగ్స్, బ్యారికేడ్లు లేకపోవడం తొక్కిసలాటలకు దారితీస్తోంది. ఇక జనం ఎక్కువగా వచ్చే ఈవెంట్లలో క్రౌడ్ మేనేజర్లను మోహరించడం లేదు. కొన్ని సందర్భాల్లో పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకునేందుకు వారికి ట్రైనింగ్, అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ వలంటీర్లను నియమించినా.. వారికి ప్రమాదకర జనసాంద్రత గురించి అవగాహన లేక క్రౌడ్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నారు. ఫలితంగా తొక్కిసలాటలకు దారితీస్తోంది. వివిధ కార్యక్రమాల్లో లీడర్లు, పూజలు, దర్శనం అంటూ.. జనాలను ఎక్కువ సమయం వెయిట్ చేయిస్తున్నారు. తాజాగా కరూర్‌లో విజయ్ కోసం కూడా అభిమానులు దాదాపు 6 గంటలు ఎదురుచూడాల్సి వచ్చింది. ఇలా జరిగినప్పుడు ప్రజల్లో అసహనం పెరుగుతుంది. కుంభమేళా లాంటి ప్రదేశాల్లో సీసీటీవీలు, క్రౌడ్‌ను సూచించే సెన్సార్లు ఏర్పాటు చేసినా.. అవి ఇచ్చిన డేటా ఆధారంగా నిర్ణయం తీసుకోవడంలో నిర్వాహకులు విఫలం అయ్యారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే.. అంబులెన్స్‌లు రావడానికి, జనాలు పారిపోవడానికి సరైన మార్గాలు ఉండటం లేదు. ఇంత మంది ప్రాణాలు తీస్తున్న ఇలాంటి తొక్కిసలాటలను సీరియస్‌గా పరిగణించాలి. అవసరమైతే నిర్వాహకులు పటిష్ట భద్రత చర్యలు తీసుకునేలా చట్టాలు రూపొందించాలి. ఆర్సీబీ ఘటన తర్వాత కర్ణాటక ప్రభుత్వం క్రౌడ్ కంట్రోల్ బిల్ 2025 తీసుకొచ్చింది. రాజకీయ, సినిమా, మతపరమైన కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు.. నిర్వాహకులకు.. వారు తీసుకోవాల్సిన భద్రత చర్యల గురించి వివరించాలి. అంతర్జాతీయంగా అమలులో ఉన్న భద్రత ప్రమాణాలు పాటించేలా చేయాలి. లేదంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాలి. కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రదేశానికి అనుగుణంగా జన సమూహానికి (అంచనాలు కాదు, శాస్త్రీయంగా లెక్కించాలి) అనుమతించాలి. అలాగే ఇండిపెండెంట్ నిపుణులు ధ్రువీకరించిన క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్లాన్లను నిర్వాహకులు అధికారులకు ముందే సమర్పించేలా చర్యలు చేపట్టాలి. ఇలాంటి కార్యక్రమాల్లో మన భద్రత కేవలం నిర్వాహకులపై మాత్రమే లేదు. మన గురించి కూడా మనం జాగ్రత్తలు తీసుకోవాలి. ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లాలనుకుంటున్నవారు.. వీలైతే ముందుగా లేదా ఆలస్యంగా వెళ్లాలి. జనం ఎక్కువగా ఉన్నప్పుడు ప్రశాంతంగా ఉండాలి, ఎవరినీ ముందుకు తోయకూడదు. ఈవెంట్లలో బయటకు వెళ్లే దారులు ఎటు వైపు ఉన్నాయో తెలుసుకోవాలి. అనూహ్యంగా తొక్కిసలాటలో చిక్కుకున్నప్పుడు.. చేతులు చెస్ట్‌పై పెట్టుకోవాలి. ఇలా చేస్తే ఊపిరి తీసుకోవచ్చు. ఒకవేళ కింద పడిపోతే.. తల, మెడ కవర్ అయ్యేటట్లు చేతులు అడ్డుపెట్టుకుని ముడుచుకుపోవాలి. వీలైనంత త్వరగా పైకి లేచేందుకు ప్రయత్నించాలి. మతపరమైన కార్యక్రమం అయినా, రాజకీయ ప్రచార సభ అయినా, సినిమా ఈవెంటైనా.. అధిక సంఖ్యలో జనం పాల్గొంటారు. ఇలాంటి భారీ సమావేశాలకు భారత్ ప్రసిద్ధి. అయితే ఇలాంటి కార్యక్రమాల్లో నిర్వహణ లేమితో తొక్కిసలాటలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలా జరగకుండా ఉండాలంటే.. నిర్వాహకులు జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాలి. సరైన సౌకర్యాలను ఏర్పాటు చేసి జనం భద్రతకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. క్రౌడ్ మేనేజర్లకు సరైన శిక్షణ ఇవ్వాలి.

# బాలకృష్ణతో డ్యామేజ్

## చిరంజీవితో చంద్రబాబు భేటీ!

హైదరాబాద్, సెప్టెంబర్ 29(భారత శక్తి ప్రతినిధి) ఇటీవల ఏపీలో జరిగిన రాజకీయ పరిణామాలతో పరిస్థితి మారింది. ముఖ్యంగా శాసనసభలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో కలకలం రేగింది. ఈ ఎపిసోడ్ మొత్తాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మార్చుకుంటుంది. ఎప్పటి వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై సినీ పరిశ్రమకు ఉన్న అభిప్రాయాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. మరోవైపు కుల రాజకీయాన్ని తెరపైకి తెస్తోంది. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ ఘటనపై అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వివాదానికి కారణమైన వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ స్పందించారు. తన వ్యాఖ్యలతోనే అపార్థాలు చోటుచేసుకున్నాయని.. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును కోరారు. మరోవైపు చిరంజీవితో మాట్లాడేందుకు కొందరు ప్రముఖులు సైతం రంగంలోకి దిగినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ఏపీ సీఎం చంద్రబాబు మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అవుతారని తెలుస్తోంది. సాధారణంగా నందమూరి బాలకృష్ణ అసెంబ్లీకి హాజరు కారు. చాలా అరుదుగా వస్తారు. అటువంటిది వచ్చి రాగానే ఈ అంశం పై మాట్లాడుతూ రచ్చ చేశారు. అయితే వాస్తవానికి నందమూరి బాలకృష్ణ స్పందనలో తప్పులేదు. కానీ చిరంజీవి ప్రస్తావన తీసుకొచ్చి.. అప్పట్లో ఎవరూ గట్టిగా అడగలేదని అనేసరికి చిరంజీవి స్పందించాల్సి వచ్చింది. తన కోరిక మేరకు మాత్రమే అప్పట్లో టిక్కెట్ ధరల పెంపునకు వైసీపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మాత్రమే చెప్పారు. అయితే అది మొదలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అప్పట్లో చిరంజీవి విషయంలో జగన్మోహన్ రెడ్డి సోదర భావంతో మెలిగేవారని.. సినీ పరిశ్రమకు చాలా రకాల సహాయం చేశారని ప్రచారం చేయడం



ప్రారంభించింది. అదే సమయంలో కూటమి పార్టీలో కీలక భాగస్వామిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పూర్తి ఇరకాటంలో పడ్డారు. ఇటువంటి విషయాల్లో దూకుడుగా స్పందించే ఎమ్మెల్సీ నాగబాబు సైతం సైలెంట్ అయ్యారు. అయితే ఈ మొత్తం పరిస్థితిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందుకే చంద్రబాబు రంగంలోకి దిగనున్నారు. నేరుగా మెగాస్టార్ చిరంజీవితో సమావేశం అయి ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టనున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా సార్లు చంద్రబాబును కలిశారు చిరంజీవి. వివిధ వేదికల వద్ద కలిసినప్పుడు ఈ ఇద్దరూ పరస్పరం గౌరవించుకున్నారు. చిరంజీవిని చంద్రబాబు ఎక్కువగా అభిమానించారు. అదే సమయంలో చిరంజీవి సైతం చంద్రబాబును చాలా గౌరవభావంతో చూసేవారు. మరోవైపు తన సోదరుడు పవన్ కళ్యాణ్ కూటమిలో కీలక భాగస్వామి కావడంతో చిరంజీవి సైతం చాలా బాధ్యతగా మెలిగేవారు. అందుకే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే ప్రస్తుతం ఇండస్ట్రీకి పెద్దదిక్కుగా ఉన్నారు చిరంజీవి. ఈ క్రమంలో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో నిత్యం మాట్లాడుతూ ఉండేవారు. పరిశ్రమలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా నడుచుకునేవారు. ఈ క్రమంలోనే చిన్న చిన్న తప్పిదాలు జరిగాయి. అయితే పరిశ్రమ కోణంలో నందమూరి బాలకృష్ణ మాట్లాడారు. కానీ ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా కూటమికి డ్యామేజ్ చేస్తున్నాయి. అందుకే దిద్దుబాటు చర్యల్లో భాగంగా చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగుతారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవితో సమావేశంతో ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

### కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలతో..

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను సైతం ఇబ్బంది పెట్టిందని సభలో వ్యాఖ్యానించారు కామినేని శ్రీనివాస్. అప్పట్లో టిక్కెట్ ధర పెంపు అనేది మెగాస్టార్ చిరంజీవి గట్టిగానే అడిగితేనే జగన్ ఒప్పుకున్నట్లు కామినేని ప్రకటించారు. దానికి కౌంటర్ ఇచ్చారు నందమూరి బాలకృష్ణ. అప్పట్లో జరిగింది ఇది అంటూ చెప్పే క్రమంలో.. చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ స్పందించారనేది తప్పు అని.. అప్పట్లో ఎవరు గట్టిగా అడగలేదని.. పైగా చిరంజీవికి అవమానం జరిగిందని చెప్పుకొచ్చారు బాలకృష్ణ. అయితే తన పేరు ప్రస్తావనకు తీసుకురావడంతో చిరంజీవి విదేశాల నుంచి స్పందించారు. నాడు ఏం జరిగింది అనే దానిపై ప్రకటనలో పేర్కొన్నారు. అప్పట్లో సినీ ప్రముఖుల విన్నపం మేరకు మాత్రమే తాను జగన్మోహన్ రెడ్డిని అందరినీ తీసుకెళ్లి కలిశానని.. దాని ఫలితమే వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి లాంటి సినిమాలకు టిక్కెట్ల ధర పెంపు అనుమతి అంటూ చెబుతూ ముగించారు. అప్పటినుంచి వివాదం చినికి చినికి గాలి వానలా మారి.. చిరంజీవికి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలన్న స్థితికి చేరుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అప్పట్లో సినీ పరిశ్రమకు వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డిని చెప్పుకొచ్చారని.. ఆ ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదని.. ఇదంతా టీడీపీ కూటమి పని అని తేల్చి చెప్పే ప్రయత్నం చేసింది. చిరంజీవిని టార్గెట్ చేసుకున్న బాలకృష్ణ క్షమాపణ చెప్పాల్సిందేనని చెప్పింది. చిరంజీవి పట్ల జగన్మోహన్ రెడ్డి తన అభిమానాన్ని చాటుకుంటూ వచ్చారని గుర్తుచేసింది. తద్వారా కూటమిలో విచ్ఛిన్నం తేవాలని చూసింది. సామాజిక రంగు కూడా దీనికి పులుముకుంది. దీంతో సీఎం చంద్రబాబు సైతం అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం నడిచింది. అయితే ఇంతటి వివాదానికి కారణమైన కామినేని శ్రీనివాస్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్లు.. అపార్థాలకు కారణమైన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలను రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేయడం విశేషం. దీంతో ఈ వివాదానికి కొంతవరకు ఎండ్ కార్డు పడినట్టే.

## గీత దాటేస్తున్న తెలుగు తమ్ముళ్లు


విజయవాడ, సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాలుగో సారి బాధ్యతలను చేపట్టారు. అయితే గత మూడు దఫాలుగా ఇలాంటి పరిస్థితిని ఆయన ఎదుర్కొనలేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు చేయి దాటి పోయే పరిస్థితి ఏర్పడింది. ఎమ్మెల్యేలు గాడి తప్పుతున్నారు. కూటమిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ తాను వస్తుంటే వాటిని చెడగొట్టేందుకు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నారు. పార్టీ లైన్ తో పాటు నాయకత్వంపై కొంచెం కూడా భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. 1999 లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా దగ్గర నుంచి చూసిన వారికి ఇది అర్థమవుతుంది. నాడు మంత్రులు మీడియా సమావేశం పెట్టి మాట్లాడాలన్నా నాటి సీపీఆర్వో విజయ్ కుమార్ ను అడిగి పర్మిషన్ తీసుకోవాలి. అంటే చంద్రబాబు అనుమతితోనే మీడియా సమావేశాలు, అందులో మాట్లాడాల్సిన అంశాలను ప్రస్తావించేవారు. కానీ ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువగా టీడీపీలో కనిపిస్తుంది... కానీ ఇప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు. ఎవరికి వారే యమునా తీరే. ఒకరు ఇద్దరు కాదు.. అనేక మంది ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల కూటమిలోని మిత్రపక్షాల మధ్య వైరం నెలకొనేలా సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారు. కావాలనే చేస్తున్నారా? లేక అవగాహన లోపంతో చేస్తున్నారా? అంటే వాళ్లేమీ కొత్త వారు కాదు. సీనియర్ నేతలు. అన్నీ విషయాలు తెలుసు. వారిలో పార్టీ నాయకత్వంపై ఉన్న అసంతృప్తిని ఇలా తీర్చుకుంటున్నారని అర్థం చేసుకోవాల్సి వస్తుంది. ప్రతిపక్షం లేకపోయినంత మాత్రాన అంత స్వేచ్ఛగా వ్యవహరించాలా? అని చంద్రబాబు మండిపడుతున్నట్లు తెలిసింది. సీనియర్ నేతలే ఇలా వ్యవహరిస్తున్నారంటే పార్టీ క్రమశిక్షణ పట్టుతప్పుతున్నట్లే కనిపిస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. దీంతో త్వరలోనే దీనిపై చంద్రబాబు సీరియస్ గానే నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలిసింది. పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వైఖరి ని కూడా చంద్రబాబు తప్పుపట్టారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారిని తన్నాలన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం ఏమిటని చంద్రబాబు సీరియస్ అయ్యారని తెలిసింది. అలాగే ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోషల్ మీడియా పోస్టుల విషయంలో హోంశాఖ తీరు సరిగా లేదంటూ తప్పు పట్టారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన సీఎం... సీనియర్లు కూడా ఇలా మంత్రులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడితే ఎలా అని ప్రశ్నించినట్లు తెలిసింది. కైకలూరు, హిందూపురం ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ సంవాదంపై కూడా చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అయితే ఇటీవల కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు అత్యుత్సాహంతో చేసిన ప్రసంగాలు ప్రభుత్వానికి తలనొప్పులు తెచ్చిపెట్టాయి. కొన్నిచోట్ల శాంతి భద్రతల సమస్యలున్నాయని, మరికొన్ని చోట్ల ఉద్యోగుల ట్రాన్స్



ఫర్ల విషయంలో ఎమ్మెల్యేలు వ్యక్తిగత విషయాలను ప్రస్తావించారు. వారంతా పరోక్షంగా ప్రభుత్వాన్నే విమర్శించారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. కూన రవికుమార్, బొజ్జల సుధీర్ రెడ్డిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి రిపీట్ చేయొద్దని గట్టిగానే చెప్పారట. ముందు జాగ్రత్తలు.. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరే అయింది. మరో మూడున్నరేళ్లపాటు ఎవరు ఏమన్నా కూటమిదే అధికారం. ఒకవేళ కూటమిలో లుకలుకలు వచ్చినా క్లియర్ కట్ మెజార్టీ టీడీపీదే కాబట్టి సీఎంగా చంద్రబాబు స్థానానికి వచ్చిన ముప్పేమీ లేదు. అలాగని ఆయన రిలాక్స్ కావడం లేదు. 2029 నాటికి ఈ పరిస్థితుల్లో ఎలాంటి తేడాలు రాకూడదని ఆయన కోరుకుంటున్నారు. అందుకే ఇప్పట్నుంచి ఎమ్మెల్యేలను కంట్రోల్ లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. క్రమశిక్షణ గీత దాటితే సహించేది లేదంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకరిద్దరు ఎమ్మెల్యేలపై విమర్శలు రావడంతో వారిని పక్కనపెట్టారు చంద్రబాబు. ఇప్పుడు మరికొంతమందిని సెట్ రైట్ చేస్తున్నారు. జగన్ చేసిన తప్పు అదే గతంలో జగన్ హయాంలో కూడా ఎమ్మెల్యేలు కొంతమంది హద్దుమీరు ప్రవర్తించినా ఆయన పట్టించుకోలేదు. సరికదా వారిని మరింత ప్రోత్సహించారు కూడా. మాటల దాడులు, చేతల దాడుల్ని కూడా జగన్ ప్రోత్సహించారని, దానికి తగ్గ మూల్యం 2024 ఎన్నికల్లో చెల్లించుకున్నారనే వాదన ఉంది. ఆ తప్పు కూటమి తరపున 2029లో జరగకూడదనే చంద్రబాబు ఇప్పట్నుంచి ప్రయత్నాలు ప్రారంభించారు. పార్టీని, నేతల్ని సెట్ రైట్ చేస్తున్నారు. కూటమి పొందిక విషయంలో కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగానే ఉంటున్నారు. అక్కడక్కడ ఒకరిద్దరు కాస్త గీత దాటినా, వెంటనే ఆ తప్పుల్ని సరిదిద్దుతున్నారు. ప్రస్తుతానికి కూటమి కుదురుగానే ఉంది. ఎన్నికల నాటికి ఏం జరుగుతుందో వేచి చూడాలిఇది జరిగి ఉండాల్సిన పరిణామం కాదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సభలో పీసీబీ చైర్మన్ మీద ఆరోపణలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేరునూ చంద్రబాబు ప్రస్తావిస్తున్నట్లు తెలిసింది.

## టమాటా రైతుల కన్నీరు

కర్నూలు సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) దసరాసమీపిస్తోంది. కూరగాయలతో పాటు నిత్యవసరాల అమ్మకాలు పెరిగాయి. వాటి ధరలు చూస్తుంటే మాత్రం మండిపోతున్నాయి. ముఖ్యంగా టమాటా ధర పాతిక రూపాయల కు పైగానే ఉంది. కానీ ఏపీలో ఆ ప్రాంతాల్లో మాత్రం కిలో 50 పైసలకే దొరుకుతుంది. రూపాయి ఇస్తామంటే రైతులు ఎగబడి ముందుకు వచ్చి అమ్ముతున్నారు. అయితే ధరల స్థిరీకరణ లేకపోవడం, యంత్రాంగం ముందు చూపు లేకపోవడం వంటి కారణాలతో పంట లభ్యమయ్యే చోట తక్కువ ధర పలుకుతోంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం అందనంత దూరంలో ఉంది. దీంతో



టమాటా రైతు పడుతున్న బాధ అంతా ఇంతా కాదు. ఏపీలో టమాటా పంటకు పెట్టింది పేరు కర్నూలు జిల్లా. జిల్లా వ్యాప్తంగా విరివిగా పండుతుంది టమాట. ప్రస్తుతం పంట అందుబాటులోకి వచ్చింది. దిగుబడి బాగా ఉంది. కానీ ధర మాత్రం పూర్తిగా పడిపోయింది. కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపలేదు. అయితే ధర విషయంలో చేదు అనుభవం ఎదురు కావడంతో రైతులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. మార్కెట్లో పోసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. టమాటా విక్రయాలు జరపకుండానే

ఆరుగాళం కష్టపడే రైతుకు శ్రమకు తగ్గ ఫలితం రావడం లేదు. పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదు. ఈ క్రమంలో పంటలు పండించి అప్పుల పాలవుతున్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో కిలో టమాట పాతిక రూపాయల పై మాటే. కానీ కర్నూలు జిల్లాలో(రైతులు వద్ద టమాటా రూపాయికి కూడా అడగడం లేదు. ఇలా ధరల స్థిరీకరణ లేకపోవడంతో నష్టపోవడం రైతుల వంతు అవుతోంది. కనీసం గ్రామం నుంచి మార్కెట్ కు తీసుకొచ్చేందుకు రవాణా ఖర్చులు కూడా రావడం లేదు. అటువంటప్పుడు పంట సేకరణ ఎందుకు చేయాలని కొందరు.. తెచ్చిన పంటను రహదారుల పక్కనే పారేస్తున్నారు మరి కొందరు. మార్కెట్కు తీసుకువచ్చినవారు వ్యాపారులు తక్కువ ధరకు అడుగుతుండడంతో.. తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. మార్కెట్లో టమాటా పారబోసి నిరసన తెలుపుతున్నారు.

## కూటమికి దూరమౌతున్న కాపు వర్గం

కాకినాడ, సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ఏదో ఒక రూపంలో విపక్షానికి కాల కలసి వస్తుందని భావించి ఉంటారు కానీ.. అందులో టీడీపీ నేత, చంద్రబాబు నాయుడు బామ్మర్ది బాలకృష్ణ రూపంలో తమ పార్టీకి హైప్ వస్తుందని వైసీపీ నేతలు ఊహించి ఉండరు. వైసీపీకి ఎటూ దారి తోచని స్థితిలో నందమూరి బాలకృష్ణ ఫ్యాన్ పార్టీకి ఒక మార్గం చూపినట్లయింది. ఇటీవల నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాల్లో చేసిన వ్యాఖ్యలు కూటమి పార్టీలో కలతలు ఎత వరకూ పెడతాయో తెలియదు కానీ, వైసీపీకి మాత్రం కొండంత బలం చేకూర్చాయని చెప్పాలి. జగన్ సైకోగాడంటూ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు కొంత బాధ కలిగించవచ్చు కానీ, అదే సమయంలో బాలయ్య చిరంజీవి పై చేసిన కామెంట్లు తమకు కలసి వచ్చేటట్లుగా ఉన్నాయని తెగ ఖుషీ ఫీలవుతున్నారు. గతంలో జగన్ పై చేసిన ఆరోపణలన్నీ ఒక్కసారిగా బాలయ్య తెలిసీ తెలియకుండా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రయోజనం కల్పించాయి. ఎందుకంటే గత ఎన్నికల సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ జగన్ వద్దకు వెళ్లినప్పుడు తన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవిని అవమానించారని పదే పదే ఆరోపించారు. జగన్ యాటిట్యూడ్ అదేనని, సాక్షాత్తూ చిరంజీవినే అవమానిస్తే ఇక సామాన్యుల మాటేమిటని ప్రశ్నించారు. కానీ అప్పుడు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను ఖండించని చిరంజీవి నేడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో కొంత ఘాటుగానే స్పందించారు. జగన్ తనను సాదరంగా ఆహ్వానించారన్నారు. తనను అవమానించలేదని చిరంజీవి చెప్పడంతో వైసీపీకి పవన్ కల్యాణ్ గతంలో చేసిన ఆరోపణలు అబద్ధమని తేలిపోయింది. మరొకవైపు బాలయ్య చేసిన వ్యాఖ్యలతో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన నేతలపై కూడా అక్కడ కాపు సామాజికవర్గం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ అన్ని మాటలు చిరంజీవిని అన్నప్పటికీ జనసేన మంత్రులు అసెంబ్లీలో ఉండి ఎందుకు ఖండించలేదని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో రాయలసీమలోని బలిజ సామాజికవర్గం నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతుంది.

# 15 నెలల కాలంలోనే రూ.10,600 కోట్లు



తిరుమల సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తోంది. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ.10,600 కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో 50 వేల గదులు, 10 వేల హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిరుపతి, అన్నవరం వంటి ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చడంతో పాటు, బౌద్ధ స్థలాలను అభివృద్ధి చేయడమే కాక 100 ఆలయాల్లో టెంట్ సిటీలు అభివృద్ధి చేయబోతున్నట్లు ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే పర్యాటక రంగంలో భారీగా పెట్టుబడులు వచ్చాయని.. రాష్ట్రాన్ని పర్యాటక రంగానికి గమ్యస్థానంగా మారుస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విజయవాడలో నిర్వహించిన పర్యాటక దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే సుమారు 103 పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పందాలు చేసుకున్నామని.. రూ.10,600 కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామని తెలిపారు. అలానే రానున్న రోజుల్లో 50 వేల గదులు, 10 వేల హోం స్టేలను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు.ఈ సదర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రానున్న భవిష్యత్తు అంతా పర్యాటక రంగం మీదనే ఆధారపడి ఉండబోతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని 2024-29 పర్యాటక విధానం తీసుకొచ్చాం.. రాయితీలు అందిస్తామని తెలిపారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో పర్యాటక రంగంలో ఎకో సిస్టమ్‌ని తీసుకొస్తామని తెలిపారు. ఈ రంగంలోని అన్ని సర్వీసులను కృత్రిమ మేథకు అనుసంధానిస్తామని తెలిపారు. అలానే స్మార్ట్ టూరిజం యాప్‌ను కూడా తీసుకొచ్చామని చెప్పుకొచ్చారు.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయి.. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. దీనిలో భాగంగా అరకువ్యాలీ, విశాఖ, తిరుపతి, రాయలసీమ, కోనసీమలో ఉన్న హోంస్టేలను వినియోగించుకుని.. ఆ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. పర్యాటక రంగం వల్ల వ్యక్తిగత ఆదాయంతో పాటు తలసరి ఆదాయం కూడా పెరుగుతాయని చెప్పుకొచ్చారు.అమెరికాలో కేవలం పర్యాటక రంగం వల్ల 2.36 ట్రిలియన్ డాలర్ల ఆదాయం వస్తుండగా.. మన దేశంలో మాత్రం 231 బిలియన్ డాలర్లు మాత్రమే వస్తుంది అన్నారు. ప్రతి రోజు లక్షల మంది తిరుమలకు వస్తున్నారు. అయితే వారు కేవలం దర్శనం చేసుకుని.. ఒక్కరోజు ఉండి వెళ్లి పోతున్నారు. అలా కాకుండా వారు తిరుపతిలోనే కనీసం మూడు రోజులు ఉండేలా కార్యక్రమాలు రూపొందిచబోతున్నాము. అనలానే



తిరుపతి, అన్నవరం ప్రాంతాలను వివాహ వేదికలుగా మార్చబోతున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో 40 బౌద్ధ స్థలాలు అభివృద్ధి చేయడమే కాక.. 100 ఆలయాల్లో టెంట్ సిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. అలానే కేంద్ర ప్రభుత్వం 422 కోట్లతో 8 పర్యాటక ప్రాజెక్టులు మంజూరు చేసిందన్నారు. వీటిని పీపీపీ విధానంలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి రాజమహేంద్రవరాన్ని అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తయారు చేస్తామని చెప్పుకొచ్చారు.

# లంచాలు తీసుకొని అభివృద్ధి చేస్తున్నా.. వైరల్ గా మారిన కామెంట్స్

ఏలూరు, సెప్టెంబర్ 29,(భారత శక్తి ప్రతినిధి)
ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల తీరు ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు కూటమిలో క్రమశిక్షణను ప్రశ్నిస్తున్నాయి. శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. జగన్ హయాంలో సినీ ప్రముఖులు కలిసినప్పుడు జరిగిన పరిణామాలపై స్పందించారు. ఎగతాళిగా మాట్లాడారు. చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో మెగా అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. అయితే ఈ వివాదం పై సీఎం చంద్రబాబు కూడా స్పందించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. సరిగ్గా ఇటువంటి సమయంలో జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల లంచాల పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ప్రముఖ జర్నలిస్టు జాఫర్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల ఆదాయంపై ప్రశ్నించారు. అయితే దీనిపై మనసులో ఉన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు బొలిశెట్టి. తనతో పాటు నూటికి 99 మంది ఎమ్మెల్యేలు ఇలానే చేస్తున్నారు అంటూ ఆయన చెప్పుకు రావడం విశేషం. వాత పెట్టేది మేమే.. వెన్న పూసేది మేమే.. అలాగే ప్రతి అంశంలోనూ డబ్బుల లావాదేవీలు నడుస్తాయని చెప్పుకొచ్చారు. నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయల వరకు లంచాలు వస్తాయని బహిరంగంగానే ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎమ్మెల్యేలకు ఎక్కువగా ఆదాయం సమకూరు తోందని? తనకు కూడా అదే మాదిరిగా వచ్చిందని బొలిశెట్టి నిర్మొహమాటంగా చెప్పడం విశేషం.అయితే ఇటీవల జరుగుతున్న పరిణామాలు కూటమిని ఇరకాటంలో పెడుతున్నాయి. ప్రస్తుతం మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం నడుస్తోంది. ఎమ్మెల్యేలు క్రమశిక్షణతో మెలగాలని మూడు పార్టీల నాయకత్వాలు సూచించాయి. కానీ ఎమ్మెల్యేలు స్వేచ్ఛకు మించి మాట్లాడుతున్నారు. తమ పార్టీలతో పాటు కూటమికి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే బొలిశెట్టి అలా స్పందించేసరికి.. సోషల్ మీడియాలో ఈ అంశం వైరల్ గా మారింది. తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు బొలిశెట్టి శ్రీనివాస్. అప్పట్లో అల్లు అర్జున్ సినిమా విషయంలో సైతం అతిగా స్పందించారన్న విమర్శ ఉంది. అప్పట్లో హై కమాండ్ గట్టిగానే హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు లంచాలు సహజం అన్నట్లు.. ఏకంగా ఓ మీడియా ఇంటర్వ్యూలోనే బొలిశెట్టి వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారుతోంది. మరి దీనిపై జనసేన నాయకత్వం, కూటమి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.నేను పదవిని అడ్డంపెట్టుకుని లంచాలు తీసుకుంటున్నా. .దోచుకున్న సొమ్ముతో అభివృద్ధి చేద్దాం

## అక్రమంగా ఆవుల రవాణా పట్టుకున్న హిందూ సంఘాలు

ఏలూరు , సెప్టెంబర్ 29,(భారత శక్తి ప్రతినిధి)
అక్రమంగా ఆవులను తరలిస్తున్న కంటైనర్ వాహనాన్ని హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏలూరు జాతీయ రహదారిలో పట్టుకున్నారు. ఏలూరు ఆశ్రమం రోడ్డులోని పాలగుడం వంతెన వద్ద ఈ కంటైనర్ను ఆపి హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు తనిఖీచేయుగా వారు ఆవులను గుర్తించమని తెలిపారు కంటైనర్లు పోలీస్ స్టేషన్కు అప్పగిస్తున్నామని కూడా వారు స్పష్టం చేశారు

## కోలివింగ్ హాస్టల్స్ చుట్టూ కండోమ్స్ వరద

హైదరాబాద్, సెప్టెంబర్ 29 ( (భారత శక్తి ప్రతినిధి)
వర్షం పడితే పాత వాతలు తేలుతాయని ఓ సామెత. ఆ సామెత ఎలా పుట్టిందో తెలియదు కానీ.. ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్న వీడియో మాత్రం ఆ సామెతను నూటికి నూరు శాతం నిజం అని నిరూపిస్తోంది. ఆ వీడియోలో చూసిన దృశ్యాలు.. మామూలుగా లేవు. చూస్తుంటేనే వెన్నులో వణుకు పుడుతుంది. జనం ఇంత కరువులో ఉన్నారా.. తమ కరువు తీర్చుకోవడానికి ఇంతలా తాపత్రయపడుతున్నారా.. అని అనిపిస్తోందిఆ మధ్య గుంటూరులో వర్షం పడితే వాడి పడేసిన కండోమ్ లు రోడ్డుమీదికి ప్రవాహ మాదిరిగా వచ్చాయి. వర్షపు నీటికి అవన్నీ కొట్టుకొని వచ్చి రోడ్డుమీద పేరుకుపోయాయి. ఆ ప్రాంతంలో లాడ్జీలు, హోటల్లు అధికంగా ఉండడంతో ఇవన్నీ బయటపడ్డాయని తెలిసింది. గుంటూరులో జరిగిన సంఘటన మర్చిపోకముందే హైదరాబాదులో కృష్ణానగర్ ప్రాంతంలో వర్షపు నీటికి కండోమ్ ప్యాకెట్లు వెల్లువలా వచ్చాయి. దానికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి.కృష్ణ నగర్ ప్రాంతంలో ఎక్కువగా సినీ ఆర్టిస్టులు ఉంటారు. చాలామంది అవకాశాల కోసం ప్రొడక్షన్ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఉంటారు. ఇక్కడ హోటళ్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. లాడ్జిల సంగతి చెప్పాల్సిన అవసరం లేదు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో కో లివింగ్ హాస్టల్స్ కూడా ఏర్పాటయ్యాయి. ఐటి కంపెనీలలో పని చేసే ఉద్యోగులు ఇక్కడే ఉంటున్నారు. ఇక్కడ నుంచి మాదాపూర్, మియాపూర్, ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వాళ్లంతా ఇక్కడ ఉంటున్నారు. వారంతా కూడా కో లివింగ్ హాస్టల్స్ లో ఆశ్రయం పొందుతున్నారు. కో లివింగ్ హాస్టల్ అంటే పెళ్ళి కాకుండానే ఆడ మగ కలిసి ఉండటం.. అవసరమైతే కలిసి పడుకోవడం.. ఇవన్నీ సౌలభ్యాలు ఉన్నాయి కాబట్టే కండోమ్ ప్యాకెట్లను దండిగా వాడుతున్నారు. ఆ తర్వాత వాటిని పడేస్తున్నారు. వర్షం విపరీతంగా కురవడంతో.. వచ్చిన వరదకు ఆ ప్యాకెట్లు రోడ్డు మీద పేరుకుపోయాయి. ఈ దృశ్యాలను చూసి చాలామంది ఆశ్చర్యపోతున్నారు..” ఇంటికి దూరంగా ఉంటున్నారు. ఒంటి సాంగత్యం కోసం కండోమ్ ప్యాకెట్లు వాడుతున్నారు. ఇంత స్థాయిలో బయటికి వచ్చాయంటే ఎంత కరువులో ఉన్నారో.. బాబాయ్ చూస్తుంటేనే ఒకరకంగా ఉందని” స్థానికులు చర్చించుకుంటున్నారు.

## అండమాన్ లో భారీగా చమురు నిల్వలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) భారతదేశ ఇంధన రంగానికి ఒక భారీ శుభవార్తను కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. అండమాన్ బేసిన్‌లో భారీ మొత్తంలో సహజ వాయువు నిక్షేపాలను కనుగొన్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణతో అండమాన్ సముద్రంలో శక్తి అవకాశాల మహాసముద్రం తెరుచుకుందని కేంద్రమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా అండమాన్ సముద్రంలో ప్రాథమికంగా నిర్వహించిన పరీక్షల్లో ఈ సహజ వాయువు నిల్వలు ఉన్నట్లు తేలిందని హర్దీప్ సింగ్ పూరీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.అండమాన్ దీవుల తూర్పు తీరం నుంచి 9.20 నాటికల్ మైళ్లు, 17 కిలోమీటర్ల దూరంలో.. 295 మీటర్ల నీటి లోతులో తవ్విన శ్రీ విజయపురం 2 బావిలో ఈ సహజ వాయువు నిక్షేపాలు ఉన్నట్లు హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు. ప్రాథమికంగా నిర్వహించిన పరీక్షల్లో గ్యాస్ ఉనికి బయటికి వచ్చిందని పేర్కొన్నారు. పరీక్షల్లో సేకరించిన నమూనాలను నౌక ద్వారా కాకినాడకు తీసుకువచ్చి పరీక్షించగా.. అందులో 87 శాతం మీథేన్ ఉన్నట్లు తేలిందని కేంద్రమంత్రి వివరించారు.ఈ ప్రాంతం మయన్మార్ నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్న ఇంధన సంపదకు కేంద్రంగా ఉందని తెలిపారు. ఈ ఆవిష్కరణతో అండమాన్ బేసిన్‌లో హైడ్రోకార్బన్‌లు ఉన్నాయని ఎప్పటి నుంచో మనం నమ్ముతోంది నిజమైందని హర్దీప్ సింగ్ పూరీ స్పష్టం చేశారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. నేషనల్ డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే.అయితే ఈ నేషనల్ డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ లక్ష్యాలను చేరుకోవడంలో తాజా ఆవిష్కరణ ఒక ప్రధాన ముందడుగుగా మారనుందని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మిషన్‌ను సముద్ర మంథన్ అని అభివర్ణించిన ప్రధాని మోదీ.. ఇంధన రంగంలో దేశాన్ని ఆత్మనిర్భర్ చేసేందుకు ఉద్దేశించబడిందని పేర్కొన్నారు.ఇక ఈ సరికొత్త సహజ వాయువు నిల్వలను కనుగొని.. హైడ్రోకార్బన్ నిల్వలను పూర్తిగా వినియోగించుకోవడానికి దేశీయ, ప్రపంచ స్థాయి నిపుణులతో సమన్వయం చేసుకుంటున్నట్లు హర్దీపీ సింగ్ పూరీ వెల్లడించారు. రాబోయే కొన్ని నెలల్లో మరిన్ని డీప్‌వాటర్ అన్వేషణ బావుల తవ్వకాలకు ప్రణాళికలు రచించినట్లు చెప్పారు. భారతదేశ అమృత కాలం ప్రయాణంలో ఈ సహజ వాయువు ఆవిష్కరణ ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని కేంద్రమంత్రి నొక్కి చెప్పారు.

# కూటమిలో కుంపట్లు

తిరుపతి, సెప్టెంబర్ 29,(భారత శక్తి ప్రతినిధి)
ఆ ఎమ్మెల్యేను వదల బొమ్మాలి అంటూ ఆ మహిళా నేత వెంటాడుతోందా? ఇప్పటికే టీజర్ చూపించిన అమె? ఇప్పుడు ట్రైలర్ సైతం వదలడంతో ఆ నియోజకవర్గ కూటమి నేతల్లో హాట్ హాట్ గా చర్చలు నడుస్తున్నాయా?ఇప్పుడే ఇలా ఉంటే త్వరలోనే అసలు సినిమా చూపిస్తానంటూ ఆమె చెప్పడం వెనుక అంతర్యమేంటి? ఆ నియోజకవర్గంలో అసలు ఏం జరగబోతోంది..వదల బొమ్మాలి అంటూ ఆ ఎమ్మెల్యేను వెంటాడుతున్న ఆ మహిళ నేత ఎవరు? తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇప్పుడు ఓ లేఖ కూటమి నేతలను తెగ భయపెడుతోందట. ఎన్నికల ముందు నుంచే హాట్ హాట్ గా ఈ నియోజకవర్గంలో రాజకీయాలు నడిచాయి. పొత్తులో భాగంగా సీటు ఎవరికి వస్తుందన్న పంచాయితీ.. తెగేదాకా లాగిన కూటమి పార్టీ పెద్దలు..చివరికి టీడీపీకే సీటు కేటాయించడంతో బొజ్జల సుధీర్ రెడ్డి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు. అంతవరకు బాగానే ఉన్న ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోజు నుంచి కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా పరిస్థితి నెలకొంది ముఖ్యంగా టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్ రెడ్డికి అప్పటి జనసేన పార్టీ ఇన్చార్జిగా ఉన్న వినూత కోట దంపతులకు మధ్య తీవ్రస్థాయిలో అంతర్గత విభేదాలు నెలకొన్నాయనేది బహిరంగ రహస్యమే. ఊహించని రీతిలోకారు డ్రైవర్, పీఏ కూడా అయిన రాయుడి హత్య కేసులో వినూత దంపతులు జైలుపాలయ్యారు. తర్వాత పార్టీ సైతం ఆమెను జనసేన నుంచి బహిష్కరించింది..జైలుకు వెళుతున్న సమయంలో రాయుడు హత్యకు,ఇలా జైలు పాలు అవ్వడానికి కారణం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు వినూత భర్త చంద్రబాబు. కొన్ని రోజుల తర్వాత వినూత బెయిల్ పై బయటికి వచ్చారు.తర్వాత ఆమె ఏం మాట్లాడకపోవడం పోవడంతో ఇక అంతా సద్దుమణిగిందిలే అనుకున్నారు.కానీ తాజాగా శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ ఎంపిక వ్యవహారం మాత్రం జనసేనలో చిచ్చు రేపింది.ఈ దఫా నేరుగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు వినూత బహిరంగ లేఖ రాసి, ఆయన్ని నిలదీయడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనపై కుట్ర చేసి, జైలుకు పంపడంలో సాయిప్రసాద్ ప్రధాన పాత్ర పోషించారని వినూత రాజకీయ బాంబ్ పేల్చారు. కొట్టే సాయి ప్రసాద్‌కు పదవి ఇవ్వడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నానని,త్వరలో అన్ని ఆధారాలతో మీడియా ముందుకు వస్తానని ఆమె లేఖ రాసి మరోసారి సంచలనానికి తెరలేపారు. ఆమె ఆవేదన అటు ఉంచితే చివరిలో త్వరలోనే తనకు జరిగిన అన్యాయంపై పూర్తి ఆధారాలతో మీడియా ముందుకు వస్తాను అని ప్రకటించడం శ్రీకాళహస్తి కూటమి నేతల్లో కొందరి నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేసిందట? ఇప్పటికే తాము ఇలా హత్య చేసేంతవరకు వెళ్లడానికి కారణం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అని ప్రకటించిన వినూత దంపతులు ఇప్పుడు తాజాగా కొట్టే సాయి సైతం సుధీర్ రెడ్డికి అనుచరుడే అనే లాగా లేఖలో ప్రస్తావించడంపై మరింత చర్చకు దారి తీసింది. రాయుడు ఆడియో మెసేజ్ లు, వీడియోలు, కాల్ డేటా సైతం ఉన్నాయని అంటున్నారట.ఇప్పుడు వాటిని అస్త్రాలుగా ప్రయోగించడానికి సిద్ధమవుతున్నారని ప్రచారం గట్టిగానే నడుస్తుందట? దీంతో ఎమ్మెల్యే అనుచార్లలోనూ టెన్షన్ మొదలైనట్టుగా సమాచారం? ఒకవేళ ఆమె గనుక వదల బొమ్మాలి అంటూ సుధీర్ రెడ్డికి సంబంధించిన వ్యవహారంపై తగిన ఆధారాలతో ముందుకు వస్తే ఏంటని చర్చలు శ్రీకాళహస్తి పొలిటికల్ సర్కిల్లో హాట్ హాట్ గా మారాయట.

## త్వరలో టీడీపీ కమిటీలు

గుంటూరు, సెప్టెంబర్ 29 (భారత శక్తి ప్రతినిధి)
టీడీపీ రాష్ట్ర కమిటీ ఎలా ఉండబోతోంది.. ఎవరెవరికి ఈ సారి అవకాశాలు ఉంటాయి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు త్వరలో టీడీపీ స్టేట్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని స్పష్టత ఇవ్వడంతో పార్టీ వర్గాల్లో చర్చ మొదలయింది.. ఆ దిశగా ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సమావేశాలు ముగిసాయి. అసలు తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు ఎలా ఉండబోతున్నాయి? టీడీపీలో సంస్థాగత మార్పులపై చర్చ. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు..క్రియాశీల పదవులు, మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి చర్చ జరుగుతోంది. ఈ నెలాఖరులోగా మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉంది.. దీంతో పాటు త్వరలో జిల్లా కమిటీలను పూర్తి చేసి ఆ తర్వాత రాష్ట్ర టీడీపీ కార్యవర్గం ఏర్పాటుపై దృష్టి పెట్టనుంది టీడీపీ అధిష్టానం.. ఆ క్రమంలో రాష్ట్ర టీడీపీ కమిటీకి సంబంధించి పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లా కమిటీలు పూర్తి చేసి వెంటనే స్టేట్ కమిటీలపై దృష్టి పెట్టనున్నారు. యువత, మహిళలకు ఎక్కువగా అవకాశాలు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.. యువతను బాగా ఎంకరేజ్ చెయ్యాలనే అలోచనలో పార్టీ అధిష్టానం ఉందంట. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోందంట.. ఎన్నికల సమయంలో పార్టీకి సేవలు అందించిన వారికి , టికెట్లు రానివారు.. అదే విధంగా మహిళలకు ఈసారి కమిటీల్లో ప్రాధాన్యత దక్కనుంది. కార్యకర్తలుగా కెరీర్ ప్రారంభించి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు అవకాశాలు రానున్నాయి. సీఎం చంద్రబాబు కూడా ఇదే అంశాన్ని నేతలకు చెబుతున్నారు. పార్టీతో పాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి గురించి ఆరా. పార్టీ పదవులు తీసుకోడానికి ఎవరెవరు సుముఖత వ్యక్తం చేస్తున్నారు? ఎవరు నామినేటెడ్ పదవులు అడుగుతున్నారనే అంశంపై కూడా హైకమాండ్ స్పష్టత తీసుకుంటోంది. జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు జరిగిన తర్వాత రాష్ట్ర కమిటీపై దృష్టి పెట్టనున్నారు. కొంతమంది నామినేటెడ్ పదవులు కోరుకుంటున్నారు, పార్టీ పదవులు నిర్వహించేందుకు అంత సుముఖంగా లేరు. వీరిని కూడా దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. ఆ దిశగా జిల్లాల వారీగా యువ నేతలు, మహిళా నేతల లిస్ట్ రెడీ అవుతోందంట. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలని సూచనలు. ఇదే విధంగా పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సీఎం పదే పదే చెబుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ పరంగా ముందుకు తీసుకు వెళ్లాలనే విధంగా నేతలకు సూచనలు ఇస్తున్నారు.. పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనాలని నేతలకు చెబుతున్నారు.

# మూసీ కష్టాలు...



హైదరాబాద్, సెప్టెంబర్ 29 (భారత శక్తి ప్రతినిధి)
తెలంగాణ రాజధాని, విశ్వనగరం హైదరాబాద్‌లో లోపాలను మూసీ నది బయటపెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి మొదటి నుంచీ చెబుతున్నదే జరిగింది. ఆక్రమణలు, నగరీకరణ వల్ల కలిగే సమస్యలు, ప్రభుత్వ చర్యలు ఈ సందర్భంలో చర్చనీయాంశాలుగా మారాయి. వికారాబాద్ లో భారీ వర్షం పడుతుండటంతో మూసీ, ఈసీ నదులు ఈరాత్రికి ఉప్పొంగి ప్రవహించే అవకాశముందని కూడా అధికారులు చెబుతున్నారు. నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి మూసీ నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని కాలనీలు నీట మునిగాయి.దీంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నిన్న కురిసిన భారీ వర్షాలతో నగరం అతలాకుతలమైంది. మూసీ నది ఉధృతంగా ప్రవహించడంతో పలు లోతట్టు కాలనీలు మునిగిపోయాయి.. వీధులు, ప్రధాన రహదారులు నీటమునిగిపోయి రాకపోకలు దాదాపు ఆగిపోయాయి. మూసారాం బ్రిడ్జి, చాదర్ ఘాట్ వంతెన పై నుంచి ఆరడుగుల మేర నీరు ప్రవహించింది. అలాగే మహాత్మాగాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్)లోనూ నీరు చేరింది. పరిసరాలు పూర్తిగా మునిగిపోవడంతో బస్ సర్వీసులను నిలిపివేయాల్సి వచ్చింది. ప్రయాణికుల కోసం ఎక్కే ప్రదేశాలను అధికారులు మార్చారు. గతంలో ఎన్నడూ లేని పరిస్థితులు నేడు చూడాల్సి వచ్చింది. ప్రభుత్వ యంత్రాంగం, హైడ్రా బృందాలు కలసి మునిగిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాయి. సెప్టెంబర్ 27?28, 2025లో కురిసిన భారీ వర్షాలకు మూసీ నదిని పొంగింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ వంతెనలు, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వంటి కీలక స్థలాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి, సుమారు 1,000 మంది నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టారు. రోడ్లు మూసివేశారు. ఈ వరదలు 1908లో జరిగిన భారీ ఉపద్రవాన్ని గుర్తుచేస్తున్నాయి, అప్పుడు 15 వేల మంది మరణించారు. నగరం తీవ్ర నష్టం చవిచూసింది. వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు ఇలాంటి సంఘటనలను మరింత తీవ్రతరం చేస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.మూసీతో ముప్పు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి మొదటి నుంచి చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే మూసీ నదిని పునరుజ్జీవనం చేయడానికి భారీ ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇది నగరాన్ని వరదల నుంచి రక్షించడంతోపాటు పర్యావరణ సమతుల్యతను పెంచుతుందని తెలిపారు. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి రూ.4,100 కోట్ల రుణం మంజూరైంది, డిసెంబర్ 9న ప్రాజెక్ట్ ప్రారంభం కానుంది. గోదావరి నుంచి 17.5 టీఎంసీల నీటిని తీసుకువచ్చి నదిని శుభ్రపరచడం, రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, చెరువులు, నాలాలను లింక్ చేయడం ఇందులో భాగం. బ్రిటిష్ కంపెనీలు, ఇతర అంతర్జాతీయ భాగస్వాములను కూడా ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా మార్చాలని లక్ష్యం. ఈ చర్యలు భవిష్యత్ 100 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయి.భారత్ రాష్ట్ర సమితి, బీజేపీ ఈ ప్రాజెక్ట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి, ముఖ్యంగా పేదల ఇళ్లను కూల్చివేతలు భారీ ఆందోళనకు దారితీస్తాయని ఆరోపిస్తున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును రూ.1.5 లక్షల కోట్ల దోపిడీ‘గా వర్ణిస్తూ, ప్రాజెక్ట్ డీటెయిల్డ్ రిపోర్ట్ లేకుండా ముందుకు సాగడాన్ని ప్రశ్నిస్తున్నారు. పర్యావరణవాదులు, యాక్టివిస్టులు కూడా 10 వేలకు పైగా ఇళ్లు కూల్చివేతలు పర్యావరణ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయని, ప్రైవేటీకరణకు దారితీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఈ వివాదం రాజకీయ రంగు పులుముకుంది, ప్రజల మద్దతు కీలకంగా మారింది.హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ఏజెన్సీ (హైడా) ఆక్రమణలను తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తోంది, చెరువులు, నాలాలను పునరుద్ధరించి వరదలను నిరోధించడానికి ఉద్దేశించబడింది. ఇటీవలి కూల్చివేతలు నగరంలోని సహజ డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచాయి, కానీ పేద కుటుంబాలను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని విమర్శలు వచ్చాయి, పెద్ద బిల్డర్లను వదిలేస్తున్నారని ఆరోపణలు. ఈ చర్యలు దీర్ఘకాలంలో వరదలను తగ్గించవచ్చు, అయితే సామాజిక ప్రభావాలు మరియు డ్యూ ప్రాసెస్ లోపాలు చర్చనీయాంశాలుగా ఉన్నాయి.మూసీ పునరుద్ధరణ హైదరాబాద్‌ను మరింత సుస్థిరంగా మార్చవచ్చు, కానీ నిర్వాసితులకు సరైన పునరావాసం, పారదర్శకత, అన్ని పక్షాల సంప్రదింపులు అవసరం. వాతావరణ మార్పుల నేపథ్యంలో, స్థానిక ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారం కీలకం. ప్రజల అవగాహన పెంచడం ద్వారా ఈ ప్రాజెక్ట్ విజయవంతమవుతుంది. నగర అభివృద్ధిని సమతుల్యంగా సాధించవచ్చు.వర్షపాతం ఇంకా కొనసాగుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. అదృష్ట వశాత్తూ ప్రాణ నష్టం జరగలేదు. ఆస్తినష్టం బాగానే జరిగినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే మూసీ పునరుజ్జీవం పథకంపై మాట్లాడుతున్నారు. దీనికి అనేక రాజకీయ పార్టీలు అభ్యంతరం తెలుపుతున్నాయి. మూసీ పునరజ్జీవ ప్రాజెక్టు అవసరాన్ని నిన్నటి కురిని వర్ష బీభత్సం కళ్లకు కట్టినట్లు చూపించింది. ఇలాగే మరికొన్నేళ్లు ఉంటే నగరం ఖచ్చితంగా నీటిలో మునుగుతుందన్న ఆందోళన ప్రతి ఒక్కరిలోనూ బయలుదేరింది. నగరంలో ఎక్కడ చూసినా నీరు చేరింది. అలాగే మూసీ ఒడ్డున ఉన్న అనేక ఆక్రమణలను తొలగించాల్సిన అవసరాన్ని ఇప్పుడు అందరూ గుర్తించాల్సి ఉంటుంది. ఎందుకంటే రానున్న కాలంలో ఉష్ణోగ్రతలు ఏ స్థాయిలో ఉంటాయో.. వర్షాలు కూడా అదే స్థాయిలో ఉంటాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఇప్పటికైనా ప్రభుత్వానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలన్న వాదనలు మొదలయ్యాయి.

# డిసెంబర్‌లో భారత్‌కు పుతిన్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29,(భారత శక్తి ప్రతినిధి)
అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల ఒత్తిడిలోనూ తమ నుంచి భారత్ చమురు కొనుగోళ్లు కొనసాగించడాన్ని రష్యా సమర్థించింది. ఈ విషయంలో భారత్ ఆత్మాభిమానాన్ని ప్రశంసించిన రష్యా.. ఇరు దేశాల మధ్య సుదీర్ఘకాలంగా సాగుతోన్న భాగస్వామ్యానికి ఎటువంటి ముప్పులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు న్యూయార్క్‌లో జరుగుతోన్న ఐక్యరాజ్యసమితి సాధారణ సభ సమావేశానికి హాజరైన రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ భారతీయ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత ఇంధన ఎంపికలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చేసిన వ్యాఖ్యలకు లావ్రోవ్ మద్దతు తెలిపారుఅంతకు ముందు ఐరాస వేదికపై భారత గ్లోబల్ విజన్ 'ఆత్మనిర్భరత, ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం' అని జైశంకర్ వివరించారు. 'అమెరికా తన చమురును మాకు అమ్మాలనుకుంటోంది. దాని షరతులపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం... కానీ రష్యా లేదా ఇతర దేశాల నుంచి ఆయిల్ కొనుగోలు చేసే విషయానికి వస్తే, అది మా స్వంత వ్యవహారం. దీనికి భారత్-అమెరికా అజెండాతో ఎటువంటి సంబంధం లేదు' అని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. ఈ ప్రకటనను లావ్రోవ్ ప్రశంసించారు.ఈ క్రమంలో భారత్ తన భాగస్వామ్యాలను స్వయంగా నిర్ణయించుకుంటుందని ఉద్ఘాటించారు. 'రష్యా-భారత్ బంధానికి ఎటువంటి ముప్పులేదు.. ఎవరైనా అలాంటి చర్యలకు దిగితే భారత్ తన భాగస్వాములను తానే ఎన్నుకుంటుందని ఆ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే బహిరంగంగా ప్రకటించారు' అని ఆయన పేర్కొన్నారు.'అమెరికా-భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఎలా అభివృద్ధి చేయాలో వాషింగ్టన్ ఏవైనా ప్రతిపాదనలు చేస్తే షరతులపై చర్చించడానికి భారత్ సిద్ధంగా ఉంది. కానీ వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక, సైనిక, సాంకేతికత లేదా ఇతర సంబంధాలు వేరే దేశాలతో ఉంటే వాటి గురించి చర్చలు భారత్ ఆయా దేశాలతోనే జరుపుతుంది' అని లావ్రోవ్ స్పష్టం చేశారు.అలాగే, ఈ ఏడాది డిసెంబరులో అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటనకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇరు దేశాల మధ్య విస్తృత ద్వైపాక్షిక అజెండా ఉందని పేర్కొన్నారు. వాణిజ్యం, సైనిక, టెక్నాలజీ, ఏఐ వంటి కీలకమైన రంగాల్లో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వివరించారు. సాధారణ దౌత్య చర్చల్లో భాగంగా భారత్ విదేశాంగ మంత్రి జైశంకర్ రష్యాలో పర్యటించే అవకాశం ఉందని, తాను కూడా భారత్‌లో పర్యటిస్తానని లావ్రోవ్ వెల్లడించారు.వాణిజ్యం, ఇంధన సంబంధిత అంశాల్లో భారత్ చర్యల్లో తాము జోక్యం చేసుకోమని లవ్రోవ్ స్పష్టం చేశారు. వీటిపై స్వయంగా నిర్ణయాలు తీసుకొనే సామర్థ్యం ఆ దేశానికి ఉందన్నారు. చమురు వాణిజ్య విధానాలపై భారత వైఖరిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చమురు కొనుగోళ్లపై ఇంతకుముందు జైశంకర్ పేర్కొన్న విషయాలను లవ్రోవ్ మరోసారి ప్రస్తావించారు. అమెరికా తన చమురును అమ్మాలనుకుంటే.. దీనికి సంబంధించిన నిబంధనలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని జైశంకర్ పేర్కొన్నట్లు తెలిపారు. కానీ, యూఎస్‌తో కాకుండా రష్యా లేదా ఇతర దేశాలతో వాణిజ్యం కొనసాగించడం అనేది తమ సొంత విషయమని ఆయన తెలిపినట్లు వెల్లడించారు. దీనిని ఉదహరిస్తూ భారత్‌కు ఆత్మగౌరవం ఉందని లావ్రోవ్ వ్యాఖ్యానించారు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం. హరిత



రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 29,(భారత శక్తి ప్రతినిధి)
జిల్లా కలెక్టర్ గా ఎం. హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం. హరిత బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

హైదరాబాద్ సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)
ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు సోమవారం అసెంబ్లీకి వచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన అడ్వకేట్లతో పాటు వచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ ప్రకాష్ గౌడ్ పై పిటిషన్ వేసారు. సంజయ్ ను ప్రకాష్ గౌడ్ అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. స్పీకర్ కార్యాలయం ముందు తన ఫోన్, తన అడ్వకేట్ల మొబైల్ ఫోన్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డిపాజిట్ చేసారు.
====================

## ఇంద్రకీలాద్రిపై పెరిగిన భక్తుల రద్దీ

విజయవాడ సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)
సోమవారం నాడు ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ పెరిగింది. వీఎంసీ హోల్డింగ్ ఏరియాల్లోల్లోని కంపార్టుమెంట్లలో భక్తులతో నిండిపోయింది. ఇంద్రకీలాద్రి పరిసరాల్లో వాహన రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఉదయం 7.15 వరకు అమ్మవారిని 55,513 మంది భక్తులు దర్శించుకున్నారు. మూలా నక్షత్రం రోజు రెండు లక్షలమంది భక్తులు వస్తారని అంచనా వేసారు. కొండపైకి వీవీఐపీ వాహనాలు మినహా ఇతర వాహనాలు నిషేధించారు. కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు భక్తుల రద్దీని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. అదనపు బలగాల సాయంతో భక్తుల రద్దీని క్రమబద్ధీకరిస్తున్నారు,.

## శ్రీ మహాశక్తి ఆలయంలోని అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురి లోగల శ్రీ మహాశక్తి అమ్మవార్ల ఆలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి అమ్మవార్లను మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, గందె మహేష్, వాల రమణారావు, బోనాల శ్రీకాంత్, నక్క కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేష్, ఏ వి రమణ, జంగిలి సాగర్, తుల బాలయ్య, తోట రాములు, ఒంటెల సత్యనారాయణ, ఐలెంధర్ యాదవ్, గూడూరు మురళి, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ఎస్ నియోజవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు సతినేని శ్రీనివాస్, సుధీర్ రెడ్డి, తొంటి రాజేందర్, మిడిదొడ్డి నవీన్, మెచినేని పవన్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీలో జూబ్లీహిల్స్ అలకలు



హైదరాబాద్, సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)
జూబ్లీహిల్స్‌లో గులాబీ ముళ్ళు గట్టిగానే గుచ్చుకుంటున్నాయా? అభ్యర్థి ప్రకటన తర్వాత అలకలు పెరిగిపోయాయా? వాటివల్ల విజయావకాశాలు ప్రభావితం అయ్యే ప్రమాదం ఉందా? అందుకు అధిష్టానం దగ్గర విరుగుడు ఉందా? లేక వాళ్ళవల్ల ఏమవుతుందని లైట్ తీసుకుంటారా? అలిగిన నేతలు ఎవరు? పార్టీ బై పోల్ వ్యూహం ఏంటి? ఉప ఎన్నిక? జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్‌లో అసంతృప్తులకు ఆజ్యం పోస్తోందట. సిట్టింగ్ సీటును తిరిగి నిలబెట్టుకోవాలన్న టార్గెట్‌తో.. ఇప్పటికే డివిజన్ల వారీగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఇన్చార్జ్‌లుగా పెట్టింది పార్టీ. అన్ని పార్టీల కంటే ముందుగానే అభ్యర్థిని ప్రకటించేసింది. సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందన్న అంచనాతో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీతకే టికెట్ కన్ఫామ్ చేసింది. అయితే? అసలు ట్విస్ట్ ఇక్కడే మొదలైంది. మాగంటి కుటుంబాన్ని సపోర్ట్ చేయాలని ఓవైపు కేటీఆర్ చెబుతున్నా?మరోవైపు కొంతమంది నేతలు అలకపాన్పు ఎక్కేశారట. ఈ ఉప ఎనికల్లో ఎలాగైనా పోటీ చేయాలి అనుకుని టిక్కెట్ ఆశించిన వాళ్ళు.. ఇక టిక్కెట్ రాదని తెలిశాక?డివిజన్ మీటింగ్స్‌లో కూడా కనిపించడం లేదని చెప్పుకుంటున్నాయి బీఆర్ఎస్ వర్గాలు.ప్రధానంగా గతంలో ఇదే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా పనిచేసిన విష్ణు వర్ధన్ రెడ్డి టికెట్ ఆశించారు. ఇక టికెట్ రాదని అర్థమయ్యాక విష్ణు ముఖం చాటేసినట్టు తెలుస్తోంది. డివిజన్ మీటింగ్ సమయంలో కేటీఆర్ విష్ణువర్ధన్ రెడ్డి గురించి చెబుతూ మాగంటి గోపీనాథ్ కూతుళ్లు తనకు రాఖీ కట్టారని ఆ కుటుంబానికి అండగా ఉంటానని అన్నారని గుర్తు చేశారు. దీంతో విష్ణు.మాగంటి కుటుంబాన్ని సపోర్టు చేస్తారని అందరూ భావిస్తున్నారు. కానీ..ప్రస్తుతానికి ఆయన కొంత దూరం పాటిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. అయితే? అదంతా తాత్కాలికమేనని, కేటీఆర్ నచ్చజెబితే అంతా సెట్ అవుతుందని భావిస్తోంది బీఆర్ఎస్ కేడర్. మాగంటి మరణం తర్వాత రావుల శ్రీధర్ రెడ్డి కూడా ఇక్కడ టికెట్ ఆశించారు. మాగంటి గోపీనాథ్ సంతాప సభలలో కూడా కీలకంగా పాల్గొన్నారాయన. తర్వాత వినాయక చవితి ఉత్సవాల సమయంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం మొత్తం గట్టిగా తిరిగారు శ్రీధర్ రెడ్డి. ఇక పార్టీ టికెట్ మాగంటి సునీత కు కన్ఫర్మ్ అయ్యాక ఆయన కూడా నియోజకవర్గంలో ఎక్కడా కనిపించడం లేదు.అయితే,, కేటీఆర్‌కి సన్నిహితంగా ఉండే శ్రీధర్ రెడ్డి ఆయన చెప్తే మళ్ళీ యాక్టివ్ అవుతారని అంటున్నారు మాగంటి అనుచరులు. ఇదంతా ఒకవైపు ఉంటే మాగంటి గోపీనాథ్ కుటుంబంలో కూడా ఈ టికెట్ పై పెదవి విరిచినట్టుగా ప్రచారం జరుగుతోంది. స్వయానా గోపీనాథ్ అన్న వజ్రనాథ్ కూడా ఇక్కడి నుంచి బిఆర్ఎస్ తరఫున పోటీ చేయడానికి ఒక దశలో సిద్ధమయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఫ్లెక్సీలు పోస్టర్లతో హడావుడి చేశాడు. ఆ తర్వాత మాగంటి సునీతకు టికెట్ రావడంతో ఆయన కూడా అలిగినట్టుగా ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఇవాళ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ని కలవడానికి వచ్చారు వజ్రనాథ్. దీంతో ఆయన కూడా సునీతకు సపోర్ట్ చేస్తారని భావిస్తోంది కేడర్. అధికార కాంగ్రెస్ పార్టీ మీద వ్యతిరేకత ఉంది కాబట్టి? అది తమకు అడ్వాంటేజ్ అవుతుందన్నది గులాబీ నేతల లెక్క అట. గెలుపు గ్యారంటీ ఉంది కాబట్టే? తమ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీలు పడుతున్నట్టు చెబుతున్నారు వాళ్ళు. అందరికంటే ముందుగా అభ్యర్థిని ప్రకటించిన బి ఆర్ ఎస్ అధిష్టానం ఈ అలకల వ్యవహారాల్ని కూడా త్వరలోనే సెట్ చేస్తుందని అంటున్నారు ఆ పార్టీ నాయకులు. అయితే?. వాళ్ళలో ఎంతమంది పూర్తిగా ట్రాక్‌లోకి వచ్చి పార్టీ అభ్యర్థికి సపోర్ట్ చేస్తారన్నది చూడాలంటున్నారు పొలిటికల్ పరిశీలకులు.

# కాంగ్రెస్ లో మదర్ డెయిరీ మంటలు

నల్గొండ, సెప్టెంబర్ 29,(భారత శక్తి ప్రతినిధి)
మదర్ డైరీలో మూడు డైరెక్టర్ల స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీలో అగ్గి రాజేశాయి. మూడు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉన్నప్పుడు? బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పదం ఎందుకని ప్రశ్నిస్తున్నారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్. రెండు కాంగ్రెస్, ఒకటి బీఆర్ఎస్ గెలుచుకునేలా ఒప్పందం కుదిరిందని, దీని వెనక ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఉన్నారంటూ సంచలన ఆరోపణలు చేస్తున్నారు తుంగతుర్తి ఎమ్మెల్యే.ఏ ఒక్క స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయినా? ఆలేరు ఎమ్మెల్యే నైతిక భాధ్యత వహించి.. తన పదవికి రాజీనామా చేస్తారా అని ప్రశ్నిస్తున్నారు తుంగతుర్తి శాసనసభ్యుడు. ఆలేరు నియోజకవర్గంలోనే? మదర్ డైరీ డైరక్టర్లను ఎన్నుకునే ఓటర్లు ఎక్కవగా ఉన్నారని, అందుకే కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యదే బాధ్యత అన్నది ఆయన వాదన. ఆలేరు నియోజకవర్గానికే చెందిన డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్‌లు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని బొందపెట్టే పనులు చేస్తున్నారంటూ.. తీవ్ర పదజాలంతో సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు సామేల్.. ఓ వైపు బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు చేసేందుకు సీయం రేవంత్ రెడ్డి రాజీలేని పోరాటం చేస్తుంటే? కొందరు నేతలు మాత్రం ఇలాంటి వంకర పనులు చేస్తున్నారని ఫైర్ అయ్యారు మందుల.నకిరేకల్ నియోజకవర్గంలోని ఒక డైరక్టర్ స్థానానికి జరిగే ఎన్నికకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఒకరికి, ఎమ్మెల్యే వేముల వీరేశం మరో అభ్యర్థికి తమ మద్దతు ప్రకటించగా.. ఇక తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన రెండు డైరక్టర్ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కోసం ఆలేరు కాంగ్రెస్ నేతలు కలిసి కట్టుగా పనిచేస్తున్నారంటూ తప్పు పడుతున్నారు తుంగతుర్తి ఎమ్మెల్యే.అది కూడా తనకు సమాచారం లేకుండా, ప్రమేయం లేకుండా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కాంగ్రెస్ నేతలు వ్యూహాత్మకంగా వ్యవహారించడం వెనక మర్మం ఏంటన్నది ఆయన క్వశ్చన్. నా నియోకవర్గంలో మీ పెత్తం ఏంటని ప్రశ్నిస్తున్నారు మందుల. ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షుడు, మదర్ డైరీ చైర్మన్‌కు వేరే నియోకవర్గాల్లో కూడా ఇలాగే జోక్యం చేసుకునే దమ్ముందా అన్నది ఆయన క్వశ్చన్. కొంత కాలంగా అధికార నేతల మధ్య జరుగుతున్న అధిపత్య పోరుకు దీన్ని పరాకాష్టగా చెప్పుకుంటున్నారు హస్తం పార్టీ నేతలు.అయితే? మొత్తం ఈ ఎపిసోడ్‌లో పలికింది మందుల సామేల్ ఐనా.. పలికించింది మాత్రం మరో సీనియర్ నేత అనేవాళ్ళు కూడా ఉన్నారు. పాలు, నీళ్లుగా కలిసిపోవాల్సిన అధికార పార్టీ నేతల మధ్య మదర్ డైరీ పేరుతో రచ్చ జరగడానికి అది ఆదాయ వనరు కావడమే కారణం అన్న చర్చ జరుగుతోంది. డైరీ నష్టాలపాలైనాగానీ.. అందులో పదవులు అనుభవించిన వాళ్ళు మాత్రం ఆర్థికంగా, రాజకీయంగా బలపడటం వెనక అసలు కథ వేరే ఉందని అంటున్నారు.. మదర్ డైరీ పాల సేకరణ లెక్కల్లో తేడాలు, కమిషన్స్ దండుకోవడాలు, ఇలా చాలా జరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. ఇది పైకి కనిపించని ఆదాయ వనరు కావడంతో? డైరీ మీద గుత్తాధిపత్యం సంపాదిస్తే? ఆర్థిక వనరులకు ఢోకా ఉండదని? రాజకీయంగా కూడా బలోపేతం కావచ్చన్న ఉద్దేశ్యంతోనే? అలా రోడ్డెక్కుతున్నట్టు చెప్పుకుంటున్నారు.




## నరక ప్రాయం... ఈ రహదారి...

రంగారెడ్డి, సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)
మేడ్చల్ జిల్లా పరిధిలో 44 వ నెంబర్ జాతీయ రహదారి నరకప్రాయంగా తయారైంది. ఒకవైపు ఫ్లైఓవర్ పనులు, మరోవైపు భారీ వర్షాలతో గుంతల మయంగా మారడంతో ఈ రోడ్డు మీద



ప్రాణాలు అరచేతుల పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. 44వ నెంబ రు జాతీయ రహదారి జిల్లా పరిధిలో సుచిత్ర సర్కిల్ నుంచి కాళ్లకల్ వరకు ఉంది. జిల్లా పరిధిలో మొత్తం ప్రమాదకరంగా ఉంది. రద్దీ ఎక్కువగా ఉంటున్నం దున పలు ప్రాంతాల్లో ఫ్లైఓవర్ లు నిర్మిస్తున్నారు.మరికొన్ని చోట్ల రోడ్డు వెడల్పు చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు మీద ఇప్పటివరకు 40 మందికి పైగా మృత్యువాత పడ్డారు. వాస్తవానికి ఫ్లైఓవర్ పనులు రోడ్డు వెడల్పు చేసిన తర్వాత ప్రారంభించాలి. కానీ చాలా చోట్ల రోడ్డు వెడల్పు చేయకుండానే ఫ్లైఓవర్ పనులు ప్రారంభించడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. అంతేగాక ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నప్పటికీ వాహనాలు వెళ్లడానికి రోడ్డు మరమ్మ తులు చేపట్టాలి. కొంపల్లి నుంచి సుచిత్ర మధ్యలో సర్వీస్ రోడ్డు వేసి రోడ్డు మధ్యలో ఫ్లై ఓవర్ పిల్లర్లు వేస్తున్నారు. మేడ్చల్ మాత్రం ఇరుకు రోడ్డు మధ్యలోనే ఫ్లైఓవర్ పిల్లర్లు నిర్మిస్తున్నారు.మేడ్చల్ లో జాతీయ రహదారి మరీ దారుణంగా తయారయింది. పట్టణ మధ్య నుంచి ఇరుకు రోడ్డు ఉండడం, పనులు జరుగుతుండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాదచారులు రోడ్డు దాటడానికి వీలు లేకుండా ఉంది. ప్రస్తుతం పండుగ సీజన్ కావడంతో వాహనాల రద్దీ చాలా ఎక్కువగా ఉంది. అంతేగాక ప్రతిరోజు వర్షం కురుస్తోంది. దీంతో ట్రాఫిక్ తరచూ నిలిచిపోతోంది. రోడ్డు ఇరువైపులా 75 అడుగులు విస్తరించాలని నిర్ణయించారు. 75 అడుగులు విస్తరించడానికి ప్రైవేట్ ఆస్తులకు పెద్దగా నష్టం జరగడం లేదు.మాత్రమే నష్టం జరుగుతుండగా అధికారులు ఇదివరకే నోటీసులు జారీ చేశారు. రోడ్డు వెడల్పు చేయడానికి అవకాశం ఉన్నప్పటికీ కాంట్రాక్టు కంపెనీ నిర్లక్ష్యం చేస్తోంది. భవిష్యత్తులో ఫ్లైఓవర్ పైన స్లాబులు వేసే సమయంలో మరింత ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉంది. విస్తరణకు రెండు చోట్ల లీగల్ సమస్యలు ఉన్నాయి. చెక్పోస్ట్ వద్ద యజమానులు, గుండ్ల పోచంపల్లి వద్ద ఐటీసి వారు కోర్టు స్టే తెచ్చుకోవడం వల్ల ఈ రెండు చోట్ల సర్వీస్ రోడ్డు వేయడానికి ఇబ్బంది ఎదురవుతుంది. మిగతా చోట్ల రోడ్డు వెడల్పు చూడండి అవకాశం ఉన్నప్పటికీ చేయడం లేదు.రోడ్డు విస్తరణ, పనులు మందకోడిగా సాగుతున్నాయి. పనుల్లో ఇలాగ జాప్యం జరిగితే మరో రెండేళ్లయిన పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. మేడ్చల్, కాళ్లకల్ మధ్యలో రోడ్డు విస్తరణ పనులు కూడా ముందుకు సాగడం లేదు. ఇక్కడ కొన్ని నెలలుగా పనులు నిలిచిపోయాయి. కాంటాక్ట్ కంపెనీకి బిల్లులు సరిగ్గా రానందున పనుల్లో జాప్యం జరుగుతున్నట్లు తెలిసింది.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయి. నిబంధనలు పాటించకుండా పనులు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కూడా లేదు. ఈ రోడ్డు మీద అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. పనులు తొందరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. రోడ్డుమీద గుంతలను పూడ్చి వేయించాలి.

## పల్లెకు పోదాం..పండగ చెద్దామ్ ఛలో ఛలో..

సికింద్రాబాద్.. సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)
దసరా పండుగ నేపథ్యంలో జూబ్లీ బస్ స్టాప్ వద్ద రద్దీ నెలకొంది. దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులతో జేబీఎస్ కిక్కిరిసింది. దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులు చిన్నారులు పెద్ద ఎత్తున స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. జేబీఎస్ నుండి దసరాకు ప్రత్యేక బస్సులు నడుపుతున్న తరుణంలో ప్రయాణికుల రద్దీన్ సైతం పెరిగింది. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో ఎంజీబీఎస్ కు ఉత్తర తెలంగాణ బస్సులు లేకపోవడంతో జేబీఎస్ నుంచి మళ్లిస్తున్న క్రమంలో ప్రయాణికుల రద్దీ విపరీతమైంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపడంతో పాటు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

కమాన్ పూర్ సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)
రామగిరి మండలంలయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో ఓసీ టు లో ఎంవీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న నాయిని సందీప్ రెడ్డి తల్లి రజిత మూడవ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించి అర్హులైన పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ క్లబ్ డైరెక్టర్ ఎల్లంకీ రామారావు సహకారంతో సందీప్ రెడ్డి తీసుకొన్న నిర్ణయం ద్వారా సమాజంలో అవసరమున్నవారికి తోడ్పడడం ద్వారా రజిత అమ్మ స్ఫూర్తి ఎల్లప్పుడూ నిలిచి ఉంటుందని తెలిపారు.

రజిత అమ్మ తన జీవితకాలంలో సేవా భావంతో, అందరితో కలిసిమెలిసి జీవిస్తూ అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని ఎప్పుడూ కోరుకునేవారని కుటుంబ సభ్యులు గుర్తుచేసుకున్నారు. ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకే ఈ సేవా కార్యక్రమం చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ,లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి , ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, డైరెక్టర్ బెల్లం శ్రీనివాస్, సర్వీస్ యాక్టివిటీ ఇంచార్జి టీవీ సురేష్ బాబు,రవీందర్ రెడ్డి, సది ,గ్రామస్థులు మరియు నాయిని సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## విజయవంతంగా ముగిసిన సంగోష్ఠి

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 28: ప్రిన్సిపాల్స్ కొలోక్వియం–2025 పేరిట హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ పాఠశాల ప్రిన్సిపాల్స్ శిఖరాగ్ర సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. పాఠశాల విద్య యొక్క భవిష్యత్తును తిరిగి ఊహించుకోవడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నాయకులు, ఆలోచనాపరులను గీతం ఒకచోటకు చేర్చింది. ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ (పీఎస్ పీఏ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల సంగోష్ఠిలో పాల్గొనేందుకు గాను దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ, ఐబీ, జాతీయ పాఠశాలలకు చెందిన 150 మంది ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.రెండవ రోజు డాక్టర్ బి.ఎస్.ఎన్. మూర్తి తన స్వాగతపన్యాసంలో తొలి రోజు కార్యకలాపాల సారాంశాన్ని వివరించారు. రోజంతా విధాన ఆవిష్కరణ, సాంస్కృతికంగా సంబంధిత విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ–విద్యా సహకారం, సమ్మిళిత పాఠశాల విద్య, వ్యవస్థాపకత, శ్రేయస్సు, స్థిరత్వం వంటి విభిన్న అంశాలపై లోతైన అవగాహన ఏర్పరిచేలా చర్చలు



జరిగాయి. మగధ చక్రవర్తి చంద్రగుప్త మౌర్య ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ఉపాధ్యాయుల పరివర్తన శక్తిని ప్రముఖ విద్యావేత్త అశోక్ పాండే కొనియాడారు. ప్రతి విద్యార్థిలోని దైవిక సామర్థ్యాన్ని గుర్తించాలని కోరారు. విద్యావేత్తలకు నిరంతరం నైపుణ్యం పెంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీకాంత్ సిన్హా నొక్కి చెప్పారు. పరిశ్రమ ధోరణులు, సహజ బలాలతో విద్యార్థుల ఆసక్తులను సమలేఖనం చేయడం అనే మూడు కోణాల విధానాన్ని వివరించారు. విద్యార్థులు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి కమ్యూనికేషన్, విమర్శనాత్మక ఆలోచన, డిజిటల్ అక్షరాస్యతపై దృష్టి పెట్టాలని సిన్హా పిలుపునిచ్చారు. విద్యా నిపుణులు ఐదు ముఖ్యమైన లక్షణాలైన విశ్వాసం, నిబద్ధత, కరుణ, మర్యాద, సృజనాత్మకతలతో పాటు ఎల్లప్పుడు చెరగని చిరునవ్వు చెరగని మోముతో ఉండాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ శిక్షకుడు అరవింద్ రాఘవేంద్రన్ సూచించారు. సరైన సమయంలో సరైన ఆలోచనను కలిగి ఉండే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఎల్లప్పుడూ ఎవరిపై వారు, దేవునిపై, ప్రకృతిపై విశ్వాసం కలిగి ఉండాలని, అలాంటి నమ్మకం ఎల్లప్పుడూ వారికి అనుకూలంగా పనిచేస్తుందని చెప్పారు.భారత్ ఎడ్యుకేషనల్ ట్రస్టు వ్యవస్థాపకుడు–ముఖ్య కార్యనిర్వహణాధికారి రాఘవ కృష్ణ, ఫార్మా నిపుణుడు ఎస్.ఆర్. పార్థసారథి, యునిసెఫ్ విద్యా నిపుణుడు శేషగిరిరావు, టి–హబ్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సీనియర్ శిక్షకుడు అరవింద్ రాఘవేంద్రన్, ఇంగ్లాండులోని సెయింట్ మైఖేల్ అబ్బే స్కూల్ వ్యవస్థాపక ప్రధానోపాధ్యాయుడు రాబ్ ఫోర్డ్, డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర డైరెక్టర్ ఫరీదా తంపాల్ డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్తదితరులు ఆయా అంశాలపై తమ అనుభవం, అవగాహనలను పంచుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా కూడా ప్రసంగించారు. పాఠశాల నుంచి శ్రామికశక్తి వరకు: సంస్థలు, విద్యావేత్తల నుంచి ఏమి ఆశిస్తారు అనే అంశంపై ప్యానెల్ చర్చను ఏర్పాటు చేశారు. ఇందులో మోనింట్రా హెల్త్ కేర్ సహ వ్యవస్థాపకురాలు అపర్ణ, అభయ స్కూల్ ప్రిన్సిపాల్ అమిత్ ఖాన్, శిక్షార్థ ట్రస్టు పరిశోధనా–అభివృద్ధి విభాగాధిపతి పవన్ దేశ్ ముఖ్, తెలుగు సినీ పరిశ్రమ డైరెక్టర్ నంద కిషోర్ పాల్గొని, తమ అభిప్రాయాలను వెల్లడించగా, ఈ చర్చను టీసీఎస్ హైదరాబాద్ ప్రాంతీయ అధినేత (ఆర్ఎంజీ) అన్షికా సింగ్ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసినందుకు గుర్తుగా, ఇందులో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులందరికీ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.

## జీఎస్టీ అవగాహనా ర్యాలీ

ఒంగోలు సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణ ఫలాల గురించి విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ర్యాలీని ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో మెప్మా పొదుపు సంఘాల మహిళలు, వివిధ వాణిజ్య సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ అద్దంకి బస్టాండ్ వరకు సాగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ...సూపర్ సేవింగ్స్ పేరుతో నెల రోజుల పాటు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతోందన్నారు. నాలుగు వారాల పాటు నాలుగు థీమ్ లతో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

=============================

## బాధితులను కలిసిన కేంద్ర మంత్రులు

కరూర్ సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) తమిళనాడులోని కరూర్‌లో నటుడు విజయ్ పార్టీ టీవీకే ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనాస్థలిని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర మంత్రి ఎల్ మురుగన్‌తో కలిసి సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆమె, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కలిశారు. అధికారులు ఘటన వివరాలు తెలియజేశారు

==============================

## శిరివెళ్ళలో భయం పుట్టిస్తున్న గ్రామ సింహాలు



నంద్యాల సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గంలోని మండల కేంద్రము మేజర్ గ్రామ పంచాయతీ అయిన శిరివెళ్ళలో వీధి కుక్కల వీర విహారం చేస్తున్నాయి. ఏ కాలనీ లో చూసిన, ఏ వీధిలో చూసిన మందలు మందలుగా గుంపులు గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు భయాందోళనలో గ్రామ ప్రజలు వున్ననారు. ముఖ్యంగా చిన్న పిల్లల , వృద్ధుల పరిస్థితి వర్ణనాతీతం. దసరా సెలవులు బయట ఆడుకునే పిల్లలకు పెద్ద ముప్పు. తల్లిదండ్రుల అజాగ్రత్తతో చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం వుంది. వీధి కుక్కలు జనాలపైకి ఎగబడుతున్నాయి. రోడ్లపైకి దూకి వాహనాలకు అడ్డం అవుతున్నాయి. ఎన్నో సమస్యలతో అల్లాడుతున్న గ్రామ ప్రజలకు కుక్కలతో మరో తలనొప్పి ఏర్పాడుతుంది.

# లిక్కర్ షాపుల కోసం సిండికేట్లు

వరంగల్, సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) రాష్ట్రంలో కొత్తగా బ్రాండీ షాపుల నిర్వహణ కోసం ఎక్సైజ్ శాఖ దరఖాస్తుల స్వీకరణ కు నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించి, 23న దుకాణాల కేటాయింపుకు లక్కీ డ్రా నిర్వహించనున్నారు. డ్రాలో ఎంపికైన షాపుల యజమానులు 24 తేదీ వరకు మొదటి విడత లైసెన్సు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.డిసెంబర్ 1 నుండి కొత్త మద్యం షాపులో మద్యం విక్రయాలు ప్రారంభిస్తారు. మహబూబాబాద్ జిల్లాలో 59 మద్యం షాపులకు 2027 నవంబర్ 30 వరకు కొత్తగా లైసెన్స్ పొందిన యజమానులు రెండేళ్ల పాటు మద్యం విక్రయాలు నిర్వహించాల్సి ఉంటుంది.అయితే గత రెండేళ్ల క్రితం మద్యం షాపుల నిర్వహణ సమయంలో దరఖాస్తు ఫీజు రెండు లక్షలు ఉండగా ఇప్పుడు మరో లక్ష రూపాయలు పెంచి మూడు లక్షలకు నిర్ణయించారు. ఒక్క వ్యక్తి మూడు లక్షల రూపాయల చొప్పున చెల్లిస్తూ ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. దరఖాస్తు రుసుము మూడు లక్షలు తిరిగి చెల్లించబడదు. లక్కీ డ్రా ద్వారా మద్యం షాపులను ఎక్సైజ్ శాఖ కేటాయిస్తుండడంతో ఒక్కో దరఖాస్తు చేస్తే షాపు లభిస్తుందో లేదో అన్న అనుమానంతో 'సిండికేట్' గా



ఏర్పడుతున్నారు. 10 వేల నుంచి లక్షా రెండు లక్షల వరకు స్థాయికి బట్టి తలా కొంత పోగేసి మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసేందుకు కూటమి కడుతున్నారు. మద్యం షాపు నిర్వహించే ప్రస్తుత వ్యాపారులతో పాటు కొత్తవారు కూడా ఈ రంగంలోకి రావడానికి ఉత్సాహం చూపిస్తున్నారు.ఈ క్రమంలో ఎక్కువగా వ్యాపారం సాగే మద్యం షాపుల వివరాలను సేకరించి, ఆ షాపులకు ఎక్కువ దరఖాస్తులు చేసి డ్రాలో దక్కించుకునే విధంగా వ్యూహరచన చేస్తున్నారు. దీనితో దరఖాస్తు ఫీజు 3 లక్షల రూపాయలు తిరిగి వచ్చే పరిస్థితి లేకపోవడంతో, ఒక్కరే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేసే పరిస్థితి లేకపోవడంతో కూటమి గా ఏర్పడుతున్నారు. ఎవరెంత పెట్టుబడి పెడితే ఒకవేళ గనుక ఆ షాపు డ్రాలో దక్కితే వారికి అందులో డబ్బులు చెల్లించిన ప్రకారం వాటా ఇచ్చే విధంగా ముందుగానే 'అగ్రిమెంట్' చేయిస్తున్నారు. పదివేల రూపాయలు ఉన్నా 30 మంది కలిసి ఒక దరఖాస్తు చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. అలాగే లక్ష, 50,000, ఇద్దరు కలిసి లక్షన్నర చొప్పున, మరికొందరు సొంతంగానే ఐదు నుంచి పది షాపుల వరకు, ఇంకొందరు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేయడానికి ప్రయత్నాలు ఆల్రెడీ మొదలుపెట్టారు. గత నెల రోజుల నుండి కొత్త మద్యం షాపుల నిర్వహణ కోసం ఎక్సైజ్ శాఖ ఎప్పుడు ప్రకటిస్తుందో నన్న ఆత్రుతతో ఎదురుచూస్తుండగా, గురువారం ఎక్సైజ్ శాఖ ప్రకటనతో ఔత్సాహికులు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. పూర్తిగా అదృష్టం పైనే మద్యం షాపు కేటాయింపు ఆధారపడి ఉండడంతో దరఖాస్తు ఫీజు చెల్లించడంతోపాటు 'లక్కు' ఎవరిపై ఉందనే అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఎవరి పేరు పై బాగుందో చూసి చెప్పండని, జాతకాలను చూపిస్తున్న చూపించుకుంటున్నారు. పేర్లలో అక్షరాలు, సంఖ్యల ఆధారంగా జాతకం బాగుంటే లక్కీ డ్రాలో బ్రాండీ షాపు దక్కుతుందని జాతకం చూసి చెప్పే పండితుల సూచన మేరకు ఆ 'నామ'దేయుల కోసం వెతుకులాట ప్రారంభించారు.అన్నా నీ పేరు మీద జాతకం చూపిస్తే 'బలం' బాగుందని చెప్పారు.. దరఖాస్తు ఫీజు నేనే కడతా.. డ్రాలో షాపు వస్తే కొంత 'గిఫ్ట్' ఇస్తా.. షాపు కోసం నీ పేరుపై దరఖాస్తు చేస్తానంటూ డబ్బున్న కొందరు జాతక ప్రకారం అనుకూలమైన వారి వెంట పడుతున్నట్లు ప్రచారం సాగుతుంది.మద్యం షాపుల నిర్వహణలో నష్టాలు వస్తున్నాయి అంటూనే ఏటేటా మద్యం షాపుల కోసం పోటీపడే వారి సంఖ్య పెరుగుతూనే ఉంది.

గత రెండేళ్ల క్రితం మహబూబాబాద్ జిల్లాలో 59 షాపులకు తక్కువలో తక్కువ పది నుంచి 100కు పైగా దరఖాస్తులు చేయగా మొత్తం 2,571 దరఖాస్తులు వచ్చాయి.ఈసారి దరఖాస్తు సొమ్ము రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచడంతో దరఖాస్తుల సంఖ్య కొంత తగ్గవచ్చుని చెబుతున్నారు. లక్కీ డ్రాలో షాపులు పొందిన వారు 'గుడ్ విల్' తీసుకొని మద్యం వ్యాపారం చేసే వారికి అప్పగించే వారే అధికంగా ఉంటున్నారు. దీనివల్ల మద్యం షాపుల దరఖాస్తులు సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతోందని చెబుతున్నారు.

# మీ ప్రాంత ఆడబిడ్డనై వస్తున్నా.. ఆశీర్వ దించండి...

**మణుగూరును మరింతగా అభివృద్ధి చేసుకుందాం**
**జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నా ప్రతి ఒక్కరూ ఆదరించండి...!**
**ఆఖరిశ్వాస వరకూ మీ కోసమే పని చేస్తా...ప్రజల రుణం తీర్చుకుంటా...**
**ఊరురా ప్రగతిని పరుగులు పెట్టిద్దాం**
**స్వతంత్ర జడ్పిటిసి అభ్యర్థి పాల్వంచ దుర్గ**

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) వచ్చే జడ్పి టిసి ఎన్నికలలో మణుగూరు నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని,మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ తెలిపారు. సోమవారం సామాజిక కార్యకర్త కర్నెరవి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మణుగూరు ప్రాంత అభివృద్ధి కోసం పార్టీలు, కుల మతాలకు అతీతంగా ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం సామాజిక కార్యకర్త, న్యాయవాది రవి బలపరి తనను జడ్పిటిసి ఎన్నికలలో ఆదరించాలని, ఆశీర్వదించి గెలిపించాలని, విజ్ఞప్తి చేశారు. మండలాన్ని అన్ని రంగాలలో అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ప్రజల్ని అభ్యర్థించారు. నా తల్లి నాకు జన్మ నిస్తే మణుగూరు గడ్డ రాజకీయ జన్మనిచ్చిందని, మీ ఆశీర్వాదం,భిక్షతో గతంలో జెడ్పిటిసిగా ఎక్కడా తలవంపులు లేకుండా మీరందరూ గర్వపడేలా పని చేశానని గుర్తు చేశారు. ముఖ్యంగా జడ్పిటిసిగా తనను అలాగే మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు సామాజిక కార్యకర్త కర్నె రవి బలపరుస్తున్న స్వతంత్ర అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి ఓటు వేసే గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాల చదివే పిల్లలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని, ఒంటరి మహిళలు, వితంతు మహిళలకు స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందించేందుకు కృషి చేస్తామని మణుగూరు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో మీ బిడ్డలుగా మీ ముందుకు వస్తున్నా జడ్పిటిసిగా తనను ఎంపీటీసీలుగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని ఆఖరిశ్వాస వరకూ మీ కోసం అన్ని విధాలా అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని పాల్వంచ దుర్గ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జీ.నాగార్జున రెడ్డి,కుంజ.రాము పాల్గొన్నారు

# వరంగల్ ఆర్టీసీలో ఏఐ అద్భుతాలు

వరంగల్, సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఉంది. కేవలం ఐటీ రంగాలకే పరిమితం కాకుండా, ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాన్ని ప్రభావితం చేస్తున్న ఈ సాంకేతికతను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రెగ్యులర్ బిజినెస్‌లోకి విజయవంతంగా తీసుకువచ్చింది. కేవలం ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరచడమే కాకుండా, అంతర్గత సామర్థ్యాన్ని పెంచడం, ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవడం, ముఖ్యంగా సిబ్బంది ఆరోగ్యస్థితిని అత్యంత ఆధునిక పద్ధతిలో పర్యవేక్షించడం వంటి బహుళ ప్రయోజన లక్ష్యాలతో ఆర్టీసీ ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.టీజీఆర్టీసీ తీసుకొచ్చిన ఈ ఏఐ ప్రాజెక్ట్ ఒక సమగ్రమైన ప్రయత్నంగా కనిపిస్తోంది. సంస్థ ప్రకటన ప్రకారం, తమ ఉత్పాదకతను పెంపొందించుకోవడంతో పాటు, సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకోవడం, వారి ఆరోగ్య స్థితిని పర్యవేక్షించడం దీని ముఖ్య ఉద్దేశాలుగా కనిపిస్తున్నాయి. ప్రజలకు మరింతగా సేవలను అందించేందుకు, రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం కోసం ఏఐ ఉపయోగించనున్నారు. మానవ వనరుల సంక్షేమం, ఆపరేషనల్ ఎఫిషియెన్సీని ఒకే తాటిపైకి తీసుకురావడంలో టీజీఆర్టీసీ లేటెస్ట్ సాంకేతికతను వాడుకుంటోంది. ఏఐ ప్రాజెక్టుల అమలు అనేది కేవలం సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయడంతో చేతులు దులుపుకునే ప్రక్రియ కాదు. దానికి సరైన సాంకేతిక పరిజ్ఞానం, లోతైన నైపుణ్యం, పటిష్టమైన ప్రణాళికాబద్ధమైన అమలు వ్యూహం అవసరం. ఈ కీలకమైన అంశాలలో టీజీఆర్టీసీకి హన్స ఈక్విటీ పార్టనర్స్ ఎల్ఎల్పీ అనే సంస్థ తోడ్పాటు అందిస్తోంది. ఈ కంపెనీ భాగస్వామ్యం ద్వారా, సాంకేతిక సలహాలు, నైపుణ్యం వ్యూహాలను అందించి, ఏఐ వ్యవస్థను రాష్ట్రంలోని అన్ని డిపోల్లోనూ సులభంగా అమలు జరిగేలా ఆర్టీసీ ప్లాన్ చేసింది. అంతేకాకుండా, కేవలం బయటి నిపుణులపై ఆధారపడకుండా, సంస్థాగతంగా ఏఐ వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు యాజమాన్యం ఒక ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసింది. సంస్థలో సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి, అవగాహన ఉన్న అధికారులను గుర్తించి, వారికి ఈ టీమ్‌లో ప్రాధాన్యం కల్పించారు. ఈ ప్రత్యేక టీమ్ సభ్యులకు హన్స ఈక్విటీ పార్ట్ నర్స్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇది, భవిష్యత్తులో ఆర్టీసీ పూర్తిగా సాంకేతికతను తమ అదుపులోకి తీసుకునేందుకు చేస్తున్న అంతర్గత పెట్టుబడిగా చూడవచ్చు.

ఏఐతో సిబ్బంది సంక్షేమం: 40 వేల మంది ఆరోగ్య పర్యవేక్షణ

సాధారణంగా ఏఐ అంటే మొదటగా ఆపరేషనల్ లేదా కస్టమర్ సేవల్లో వినియోగాన్నే ఊహించుకుంటాం. కానీ, టీజీఆర్టీసీ తీసుకున్న నిర్ణయాల్లో అత్యంత ప్రత్యేకమైన, విలువైన అంశం ఏమిటంటే తమ 40 వేల మంది సిబ్బంది ఆరోగ్య స్థితిని ఏఐ ద్వారా పర్యవేక్షించడం. 'గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్'లో భాగంగా ఉద్యోగులకు చేసిన వైద్య పరీక్షల డేటాను ఏఐ, మెషిన్ లెర్నింగ్ సహకారంతో విశ్లేషిస్తున్నారు. ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని ముందుగానే అంచనా వేసేందుకు అవకాశం కలుగుతుంది. ఉదాహరణకు, ఒక డ్రైవర్ లేదా కండక్టర్ భవిష్యత్తులో గుండె సంబంధిత లేదా ఇతర దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంటే, ఏఐ ఆ రిస్క్‌ను గుర్తించి హెచ్చరించగలదు. తద్వారా నివారణ చర్యలు తీసుకోవడానికి, సకాలంలో వైద్య సలహా అందించడానికి వీలు కలుగుతుంది.మొదటగా, ఈ ఆరోగ్య పర్యవేక్షణ ప్రాజెక్ట్‌ను ఆరు డిపోల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేశారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ నుంచి వచ్చిన ఫలితాలు అత్యంత సానుకూలంగా ఉండటంతో, ప్రస్తుతం ఈ కీలకమైన కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని డిపోల్లోనూ అమలు చేస్తున్నారు. ఇది ఉద్యోగుల భద్రతకు, పనితీరుకు ఎంతో కీలకం. ఆరోగ్యంగా ఉన్న సిబ్బంది మాత్రమే రోడ్డుపై సురక్షితమైన సేవలను అందించగలరు.ఆర్టీసీ కార్యకలాపాలలోకి విస్తృతంగా ఏఐని




వినియోగించుకోవాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో అత్యంత ముఖ్యమైన మార్పు ఆటోమెటిక్ షెడ్యూలింగ్. త్వరలోనే ఏఐ ద్వారా బస్సుల షెడ్యూలింగ్‌ను పూర్తిగా ఆటోమెటిక్ చేసేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది.ప్రస్తుతం మాన్యువల్‌గా లేదా సంప్రదాయ పద్ధతుల్లో రవాణా షెడ్యూల్స్ తయారు చేయడం జరుగుతుండగా, ఏఐ ప్రవేశంతో ఇది పూర్తి డేటా ఆధారితంగా మారుతుంది. ఏఐ వ్యవస్థ.. ఆ రోజు ఏ వారం, ఏమైనా పండుగలు ఉన్నాయా అనే అంశాల ఆధారంగా ప్రయాణికుల రద్దీని అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తుంది. అంచనా వేసిన రద్దీకి అనుగుణంగా, అదనపు బస్సులను ఏ డిపో నుంచి, ఏ రూట్‌లో, ఏ సమయాల్లో ఏర్పాటు చేయాలో నిర్ణయించేలా ప్లాన్ చేస్తున్నారు.

దీని వలన రెండు ప్రధాన ప్రయోజనాలు కలుగుతాయి:

1. ఖర్చుల తగ్గింపు: రద్దీ లేని సమయాల్లో అనవసరంగా బస్సులు నడపాల్సిన అవసరం ఉండదు, ఫలితంగా ఇంధనం, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి.
2. ప్రజా సంతృప్తి: రద్దీ ఎక్కువగా ఉన్న సమయాల్లో, పండుగలు లేదా ప్రత్యేక రోజుల్లో ప్రయాణికులకు సకాలంలో బస్సులు అందుబాటులో ఉంటాయి, దీంతో సేవలు మరింత ప్రజానుకూలంగా మారతాయి.

మంత్రి అభినందనలు, భవిష్యత్తు మార్గదర్శకాలు

ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇటీవల సచివాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ఏఐ ప్రాజెక్టు అమలు తీరుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సంస్థ పనితీరు మెరుగుపరచుకోవడానికి ఏఐని వినియోగించుకోవడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆయన ఆర్టీసీ ఉన్నతాధికారులను అభినందించారు కూడా.ఆర్టీసీ పురోగతికి, ఈ ప్రాజెక్టు విజయవంతం కావడానికి సమష్టిగా పని చేయాలని, సంస్థ మరింత అభివృద్ధి సాధించేలా అధికారులందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ రాజకీయ మద్దతు, ప్రభుత్వ ప్రోత్సాహం టీజీఆర్టీసీ ఏఐ ప్రాజెక్టుకు మరింత బలాన్ని చేకూరుస్తుంది.టీజీఆర్టీసీ తీసుకున్న ఈ ఏఐ నిర్ణయం కేవలం ఒక సాంకేతిక అప్డేట్ మాత్రమే కాదు, ఇది సంస్థ భవిష్యత్తు దృష్టికి, సిబ్బంది సంక్షేమానికి, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అధికారులు చెబుతున్నారు. ఒకవైపు, 40 వేల మంది సిబ్బంది ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం ద్వారా మానవ వనరుల విలువను పెంచగా, ఆటోమెటిక్ షెడ్యూలింగ్ ద్వారా ప్రజా రవాణాను మరింత సమర్థవంతంగా, ఖర్చు తగ్గించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా చరిత్రలో ఈ ఏఐ అడాప్షన్ ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. మిగిలిన రాష్ట్రాల ఆర్టీసీలకు కూడా ఇది ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది. అధికారులు మంత్రి సూచనలను పాటిస్తూ, ఏఐ పూర్తి సామర్థ్యాన్ని వినియోగిస్తే, టీజీఆర్టీసీ కచ్చితంగా మరింత వేగంగా అభివృద్ధి సాధిస్తుంది అనడంలో సందేహం లేదని అభిప్రాయపడుతున్నారు.

## గచ్చిబౌలిలో బీఆర్ఎస్ నిరసన




హైదరాబాద్ , సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) బీఆర్ఎస్ నాయకులు పట్లోల్ల కార్తీక్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. నిరసన చేపడుతున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసారు. అరెస్ట్ చేసిన నాయకులను గచ్చిబౌలి, నార్సింగి పీఎస్ లకు తరలించారు.

==============================

## పవిత్రమైన పండగల వేళ ఎలక్షన్ ట్రైనింగ్ క్యాంపులు తగదు

### రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన విశ్వహిందూ పరిషత్

హైదరాబాద్ సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ ట్రైనింగ్ క్యాంపులకు రావాలని ఆగమేఘాలపై ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయం కాదని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 29వ తేదీన మూల నక్షత్రం, అమ్మవారికి పవిత్రమైనటువంటి శుభదినం కావడం ... అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ అయిన బతుకమ్మ సంబరాలు జరుగుతున్న శుభ సందర్భంగా వాటన్నిటిని రద్దు చేసుకొని ట్రైనింగుకు రావాలని ఆదేశాలు జారీ చేయడం తగదని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఎలక్షన్ కమిషన్ తీరును తప్పుపట్టారు. ఇది హిందూ వ్యతిరేక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్లు నిర్వహించుకోవాల్సిందేనని, అయితే పండగ తర్వాత వారికి ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉద్యోగులు, మహిళలు అందరు కూడా సెలవుల రీత్యా వారి వారి స్వగ్రామాలకు వెళ్లారని అన్నారు. బంధుమిత్రులతో కుటుంబమంతా సంతోషంగా పండగలు చేసుకునే మూడ్ (ఆలోచన)లో ఉన్నారని చెప్పారు. అయితే ఇప్పటికిప్పుడు పండుగలు, బతుకమ్మ సంబరాలు వాయిదా వేసుకుని ట్రైనింగ్ కు రావాలని ఎలక్షన్ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ఏమాత్రం సరికాదని బాలస్వామి విమర్శించారు. వెంటనే ట్రైనింగ్ క్యాంపును మరో రోజుకు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ బతుకమ్మ పర్వదినాన అత్యంత ఉల్లాసంగా, భక్తిశ్రద్ధలతో బతుకమ్మలు ఆడుతూ గౌరమ్మను పూజించే శుభదినము అని గుర్తు చేశారు.

# సోమవారం నుంచే అమలులోకి ఎన్నికల కోడ్



హైదరాబాద్ సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) సోమవారం నుంచే అమలులోకి ఎన్నికల కోడ్తెలంగాణ: ఎలక్షన్ కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వస్తుందని అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామని, 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే అన్ని మండలాలు, జిల్లాల్లో రిజర్వేషన్ల ఖరారు అయిపోయాయని పేర్కొన్నారు.

==================================

# సీఎం సహాయ నిధి లక్షల చెక్కుల పంపిణీ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరవింద బాబు



నరసరావుపేట, సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద 17 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల 98 వేల 418 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 16 నెలల్లో నరసరావుపేట నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. వైద్య ఖర్చులు భరించలేని అనేక మంది పేదలకు ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

================================

# నరసరావుపేటలో రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూం నూతన బ్రాంచ్ ప్రారంభం

## ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద్ బాబు



నరసరావుపేట, సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) నరసరావుపేట పట్టణంలో రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూం నూతన బ్రాంచ్ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. పల్నాడు రోడ్ లో ఈ మెగా షోరూమ్ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మరో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూం ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ ఫర్నిచర్ చైన్గా గుర్తింపు పొందింది. 2005లో స్థాపించబడిన ఈ కంపెనీ, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ వంటి నగరాల్లో 7 బ్రాంచ్లతో ప్రస్తుతం విస్తరిస్తోంది. నూతనంగా నరసరావుపేటలో బ్రాంచ్ ప్రారంభించారు. ఇక్కడి యూనిక్ డిజైన్లు, లగ్జరీ వుడెన్ ఫర్నిచర్, స్టైలిష్ సోఫాలు, డైనింగ్ సెట్లు కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి" అని పేర్కొన్నారు. రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూం తమ స్వంత తయారీలు మరియు ఇంపోర్టెడ్ ప్రొడక్టులతో ప్రసిద్ధి చెందింది. ఈ షోరూమ్లో బెడ్రూమ్ సెట్లు, లివింగ్ రూమ్ ఫర్నిచర్, కిచెన్ యూనిట్లు, డిజైనర్ చెయిర్లు వంటివి అందుబాటులో ఉన్నాయి. (ఇఓఎ) ఇ ఎం ఐ ఆప్షన్లు, హోమ్ డెలివరీ, అఫ్టర్ సేల్స్ సర్వీస్లతో కస్టమర్ల సంతృప్తికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కొత్త బ్రాంచ్తో నరసరావుపేట ప్రాంత ప్రజలకు సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవం అందుతుందని ఎమ్మెల్యే అరవింద్ బాబు చెప్పారు.ప్రారంభోత్సవంలో కంపెనీ డైరెక్టర్లు, స్థానిక వ్యాపారవేత్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా స్పెషల్51 డిస్కౌంట్లు, ఆఫర్లు ప్రకటించారు.

# ఏసీబీ వలలో ఆర్ అండ్ బీ ఏఈ

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) ఆళ్లగడ్డ రహదారులు భవనాలు శాఖ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న దూదేకుల దస్తగిరి ని సోమవారం జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటుండగా వల పని పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సోమన్న మీడియాతో మాట్లాడుతూ.. ఆప్టిక్ ఫైబర్ కేబుల్ కు సంబంధించిన వర్క్ చేసుకునేందుకు గాను కాంట్రాక్టర్ నుండి ఏఈ దస్తగిరి 55 వేలు లంచం డిమాండ్ చేశారు అన్నారు. బాధితుడు రమేష్ మొదట 40000 నగదు ఇవ్వడం జరిగిందని, మరో మరో 15 వేల కోసం ఏ ఈ డిమాండ్ చేయగా లంచం ఇచ్చే ఇష్టం లేక తమకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు తాము , తమ సిబ్బంది దాడులు నిర్వహించి దస్తగిరిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ సోమన్న తెలిపారు

# హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, సెప్టెంబర్ 29,(భారత శక్తి ప్రతినిధి) సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రం రోడ్డు నందు నూతనంగా ఏర్పాటుచేసిన రూట్స్ స్కిన్ అండ్ హెయిర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి ప్రభుత్వంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్ బంద్ను విజయవంతం చేద్దాం

ఐకాస సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)

ఆళ్లగడ్డ వచ్చే శుక్రవారం ఆలిండియా పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు నిర్వహిస్తున్నా భారత్ బంద్ కార్యక్రమాన్నీ విజయవంతం చేద్దామని జేఏసీ నాయకుడు బీరువాల భాష పేర్కొన్నారు. ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలోని జేఏసీ కార్యాలయంలో ప్రజాసంఘాలు, కుల సంఘాలు, హక్కుల సంఘాలు, పలు సంఘాల నాయకులు మరియు సభ్యులు రాజ్యాంగ విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డుపై ప్రవేశపెట్టనున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల ముస్లిం జేఏసీ నాయకులు మౌలానా అబ్దుల్ రసాది ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ భారతదేశంలోని ప్రతి పౌరుడు యొక్క బాధ్యత అని కావున కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డుపై ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు నిరసనగా వచ్చేనెల మూడవ తేదీ అనగా శుక్రవారం నాడు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు భారత్ బంద్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ నంద్యాల జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని అన్నారు. అలాగే ఆళ్లగడ్డ జేఏసీ నాయకులు తమ అనుబంధ సంస్థలైన రాష్ట్ర మాల మహానాడు, బీసీ సంఘం, హక్కుల సంఘాలు, కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు, పూర ప్రముఖులు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కేవలం కుల మతాల మధ్య చిచ్చులు పెడుతూ అన్నదమ్ముల వలె ఐక్యమత్యంగా ఉన్నటువంటి ప్రజల మధ్య మత విద్వేషాల ను రెచ్చగొడుతు పాలన చేస్తుందని ఆరోపించారు. వీటిని విజ్ఞులైన సెక్యులర్ వాదులు ఎప్పటికప్పుడు ఖండిస్తున్నప్పటికీ మతోన్మాద శక్తులు కొత్త కొత్త పద్ధతులతో సమస్యలను ఉత్పన్నం చేస్తున్నాయని అన్నారు. కావున శుక్రవారం నాడు నిర్వహించే భారత్ బంద్ ను ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోగల అన్ని దుకాణా దారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను బంద్ చేసి భారత్ బంద్ కు సహకరించా లని కోరారు. అలాగే పలు కుల సంఘాల




నాయకులు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంల భారతదేశంలో అన్నదమ్ములు ఉన్న ప్రజల మధ్య మతం మతం పేరుతో పెట్టే చిచ్చును చూస్తూ ఉపేక్షించేది లేదని భారత్ బంద్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు సంఘాల నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో అఖిలభారత రజక సంఘం నాయకుడు అమ్మడాల రమణ, బీసీ సంఘం నాయకులు వెంకట నరసయ్, మరియు వెంకటసుబ్బయ్య రాష్ట్ర మాల మహానాడు నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రమల చక్రవర్తి, ఆళ్లగడ్డ అధ్యక్షుడు బద్రి వెంకట నారాయణ మరియు ఆళ్లగడ్డ జెఏసి సభ్యులు షేక్ నూర్ భాషా, వలి, షేర్ షావలి, అబ్దుల్ ఖాదర్, మొహమ్మద్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట షాలేంనగర్ లో శానిటేషన్ డ్రైవ్ పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద బాబు

నరసరావుపేట, సెప్టెంబర్ 29(భారత శక్తి ప్రతినిధి) నరసరావుపేట పట్టణంలోని 12వ వార్డు షాలెంనగర్లో మున్సిపాలిటీ సిబ్బంది మరియు శానిటేషన్ వర్కర్లు స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శానిటేషన్ డ్రైవ్లో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాకారం చేసే దిశగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శానిటేషన్ సిబ్బందితో కలిసి షాలెంనగర్ పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు, మరియు బహిరంగ ప్రదేశాలలో చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా మార్చడంలో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. మన పట్టణాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడానికి మనమంతా కలిసి పనిచేయాలి. శానిటేషన్ వర్కర్లు చేస్తున్న కృషిని గౌరవించాలి" అని అన్నారు.మున్సిపాలిటీ సిబ్బంది మరియు శానిటేషన్ వర్కర్లు ఈ కార్యక్రమంలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ డ్రైవ్ను సమర్థించారు మరియు కొందరు



స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా షాలెంనగర్ ప్రాంతం పరిశుభ్రంగా మారడమే కాకుండా, స్థానికుల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడంలోనూ విజయవంతమైంది. ఈ శానిటేషన్ డ్రైవ్ నరసరావుపేట పట్టణంలో స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను మరింత బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగించాలని, ప్రజల సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి)

స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం భట్టి విక్రమార్కడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ, వాటిని సరిచేస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇళ్లు, ఉచిత బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను వివరించారు.

# సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు




తుగ్గలి: సెప్టెంబర్ 29, (భారత శక్తి ప్రతినిధి) తుగ్గలి మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామం నందు దేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా 8వ రోజున శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.సోమవారం రోజున గిరిగెట్ల గ్రామంలోని బసవేశ్వర దేవాలయం నందు దేవీ నవరాత్రుల ఉత్సవాలను మఠం గిరిబసవరాజు స్వామి ఆధ్వర్యంలో మఠం శంకర స్వామి,మఠం సతీష్ శర్మ లు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవికు నూతన వస్త్రాలను ధరింపజేసి,ప్రత్యేక పూలతో అలంకరించి అమ్మవారుకు కుంకుమార్చనలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు శ్రీ సరస్వతి దేవి ప్రసాదాన్ని వితరణ చేశారు.అనంతరం పంచభూతాల సాక్షిగా శ్రీ సరస్వతి దేవి మంత్రోచ్చారణతో భక్తులకు ప్రత్యేక హోమాలను నిర్వహించారు.అనంతరం వేద పండితులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని,ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారని వారు తెలియజేశారు.ఆసక్తిగల భక్తులు దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాలుపంచుకోవచ్చని వారు తెలియజేశారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,మంచి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హోమాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు మఠం శంకర స్వామి,సతీష్ శర్మ లు తెలియజేశారు.సరస్వతీదేవి దర్శనార్థం విచ్చేసిన భక్తుల కొరకు సోమవారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రాష్ట్ర ప్రగతి కూటమి ప్రభుత్వ ధ్యేయం

రాయచోటి సెప్టెంబర్ 29(భారత శక్తి ప్రతినిధి)

రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుతోపాటు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లో మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పలు మండలాలలో పర్యటించారు .ప్రజలను నేరుగా కలుసుకొని వారి వద్ద నుండి సమస్యలను సావధానంగా విని ఆ సమస్యలను పరిష్కారం అక్కడికక్కడే చేశారు. నియోజకవర్గంలోని చిన్నమండెం మండలంలోని భోగి రెడ్డి వాండ్ల పల్లెలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన అన్ని హామీలన్నింటినీ నెరవేర్చిందన్నారు. చెప్పనివి హామీలను కూడా అమలు చేస్తూ ప్రజా సంక్షేమం చేస్తున్నామన్నారు .దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా అత్యధికంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వృద్ధాప్య, వికలాంగుల వితంతు పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీనే అర్హులకు పింఛన్ వారి ముంగిళ్ళకే అధికారులు వచ్చి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శ్రీ శక్తి పథకం రాష్ట్రంలో చైతన్యవంతంగా అమలవుతోందన్నారు. మహిళలు శ్రీ శక్తి పథకం పట్ల చాలా సంతోషకరంగా ఉన్నారని



వివరించారు. ప్రాజెక్టులు, రోడ్లు లతోపాటు గ్రామాలలో కనీస వసతులు అన్నింటిని కల్పిస్తున్నామని చెప్పారు .ముఖ్యంగా హంద్రీనీవా కాలువను త్వరలోనే పూర్తి చేసి రాయచోటి నియోజకవర్గం లో నీళ్లను పారిస్తామని స్పష్టం చేశారు .ఈ హంద్రీనీవా నీళ్లతో నియోజకవర్గంలో నీటి ఎద్దడి లేకుండా చేస్తామని హామీ ఇచ్చారుమండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా మంత్రి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.రాయచోటి పట్టణంలోనే మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి, వారిని ప్రత్యక్షంగా కలుసుకున్నారు. మంత్రిని కలిసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు క్యాంప్ కార్యాలయానికి హాజరై తమ సమస్యలను విన్నవించారు.ప్రతి ఒక్కరి సమస్యను ఓపికతో విన్న మంత్రి గారు, వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో విశ్వాసం కలిగేలా, సానుకూల రాజకీయానికి ప్రతిబింబంగా ఈ కార్యక్రమం నిలిచింది.. ఈ సందర్భంగా పలువురు మంత్రిని శాలవులతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.అనంతరంపట్టణంలోనే మంత్రి క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండల జడ్పిటిసి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డి మరియు మండల టిడిపి ఇన్చార్జి ఉ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవ గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను మంత్రిదృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్యలకు సంబంధించిన శాశ్వత పరిష్కారాలు చూస్తానని వారికి హామీ ఇచ్చారు...చిన్నమండెం కస్బా నందు మైనార్టీ టిడిపి కార్యకర్తలు మహమ్మద్ ఖాన్ మరియు కాసింఖాన్ లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇవాళ వారి ఇంటి దగ్గరకి పరామర్శించి వారి కుటుంబానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ధైర్యం చెప్పారు.

భారత శక్తి
మంగళవారం 30 సెప్టెంబర్ 2025

## లబదిలీపై వెళుతున్న పి.ఓ జే.కే ఓ.సి. కృష్ణ మోహన్ రావు కు సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 29 ( భారత శక్తి )



ఇల్లందు ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో జే.కే 5 ఓ.సి లో ఏజెంట్ గా పనిచేసి కొత్తగూడెం ఏరియా లోని కార్పొరేట్ కు బదిలీపై వెళుతున్న కృష్ణ మోహన్ రావు ని జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య మరియు ఇతర అధికారులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వి. కృష్ణయ్య మాట్లాడుతూ కృష్ణ మోహన్ రావు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని, వారు జే.కే ఓపెన్ కాస్ట్ లో చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని కొనియాడారు. ఇల్లందు ఏరియాలో పని చేసి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కార్పొరేట్ ఏరియాలో పి.సి.ఓ లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం రామస్వామి, , కే.ఓసి. పి. ఓ గోవింద రావు, ఏ. జి యం. ఇ డి గిరిదర్ రావు ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, ఏ. యస్. ఓ. జాకీర్ హుస్సేన్ డిజియం పర్సనల్ అజ్మీర తుకారం, డిజియం సివిల్ రవికుమార్, డీజీఎం మధుబాబు జెకె మేనేజర్ పులి పూర్ణచంద్రరావు దిలీప్ కుమార్, నాగేశ్వరరావు రాందాసు, రామ్మూర్తి, సతీష్ కుమార్, చిన్నయ్య మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మా నోటి కాడి ముద్ద లాగద్దు: మంత్రి పొన్నం

గాంధీ భవన్ సెప్టెంబర్ 29 ( భారత శక్తి )

మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా తెలంగాణ లో కుల సర్వే నిర్వహించి,డెడికేటెడ్ కమిషన్ , సబ్ కమిటీ వేసి కేబినెట్ లో చర్చించి శాసన సభలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తో ఆమోదం పొంది గవర్నర్ ఆమోదం తర్వాత రాష్ట్రపతి కి పంపడం జరిగిందని అన్నారు.

రాష్ట్రపతి ఆమోదం తెలపాలని దేశం మొత్తం ఎంపీలతో కలిసి ఢిల్లీలో కార్యక్రమాలు తీసుకున్నాం గతంలో ఇందిరా సహాని , కృష్ణమూర్తి కేసు రిజర్వేషన్లకు సంబంధించి రాష్ట్రాలకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు రాష్ట్రాల చేతిలోనే ఉంటాయి అన్నారు. ఇటీవల తమిళనాడు లో పెండింగ్ లో బిల్లు మూడు నెలలు మించి ఆమోదించకపోతే సుప్రీం కోర్టు ఆమోదించుకున్నట్టే అని తెలిపింది.. దానిని ఆ రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. అందుకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్ 9 విడుదల చేశాం. న్యాయ స్థానాలపై గౌరవం ఉంది.. ఎవరు మా నోటి కాడి ముద్ద లాగద్దు అని విజ్ఞప్తి చేశాం. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే ఎవరికి అన్యాయం జరగదు. ప్రామాణిక లెక్కల ప్రకారం ప్రజల అభిప్రాయం ప్రకారం ఇది అమలు చేయడం జరిగింది. 8 వ తేది కోర్టు వాదనలు వింటామనీ తెలిపింది. ఈ కార్యాచరణలో అనేక అడ్డంకులు అవాంతరాలు ఎదుర్కొని ఇక్కడి వరకు వచ్చింది. సామాజిక కోణం లో సామాజిక న్యాయం కాంక్షించే ప్రతి వ్యక్తి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై న్యాయ స్థానాల వద్ద సుమోటో గా ఉండేలా మద్దతు ఇవ్వాలి. రాజకీయ వేదికల్లో బలహీన వర్గాల కు 100 శాతం రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి.. శాసన సభలో ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. 8 వ తేది నుండి వాద ప్రతివాదనలు ఉంటాయి. ఏకాభ్రీయంగా జరిగిన శాసన సభలో ఆమోదం పొందిన బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇస్తున్నామని హైకోర్టుకు అఫిడవిట్లు ఇవ్వాలి. కాంగ్రెస్ బీజేపీ ఎతీబ, సీపీఎం, సీపీఐ,జనసమితి అన్ని పార్టీలు ,కుల సంఘాలు సామాజిక న్యాయానికి మా పార్టీ కట్టుబడి ఉంది 42 శాతం రిజర్వేషన్లు కొనసాగించాలని చీఫ్ జస్టిస్ బెంచ్ కి



ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

నేను మంత్రులు కొండా సురేఖ,వాకిటి శ్రీహరి అన్ని పార్టీల అధ్యక్షులను కలుస్తాం..రాజకీయ భేషజాలు పోమని అన్నారు. 10 ఈడబ్ల్యూ రిజర్వేషన్లకు ఇచ్చినప్పుడు 50 కాబ్ ఎత్తివేయడం జరిగింది.. అప్పుడే 50 శాతం పరిమితులు దాటిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దీనికి నాయకత్వం వహిస్తున్నారు..మా నాయకుడు రాహుల్ గాంధీ సామాజిక న్యాయం పై తీసుకున్న దానికి ముందుకు పోతున్నాం. మా నోటి కాడి ముద్ద లాగద్దని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం. 9 వ తేది నుండి నోటిఫికేషన్ రాగానే నామినేషన్ లు స్టార్ట్ అవుతాయి. రాజకీయ పార్టీలుగా సామాజిక న్యాయం కలవాలని అడుగుతున్న దానిపై మీ న్యాయవాదుల బృందాన్ని పంపి అఫిడవిట్ లు పంపండి. తెలంగాణ లో సామాజిక న్యాయం ఆలోచించే వారంతా బలహీన వర్గాల గొంతుకు మద్దతు ఇవ్వాలి. పక్కన ఉన్న తమిళనాడు లో షెడ్యూల్ 9 లో పొందుపరిచి 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్.

బీజేపీ అధికారంలో ఉన్న కేంద్రం కూడా కుల సర్వే కి అంగీకరించింది. రాబోయే కాలంలో దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. 50 కాబ్ మాట్లాడుతున్న వారు దేశలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న రిజర్వేషన్లు గమనించాలి.. 50 శాతం కాబ్ దాటి రిజర్వేషన్లు ఆయా స్థానిక పరిస్థితులను బట్టి జనాభా ను బట్టి మారుతుంది. దేశంలోనే తొలి సామాజిక మార్పు కి శ్రీకారం చుడుతున్న తెలంగాణ రాష్ట్రానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్న. పీటీసీ, జడ్పీటీసీ ,ఎంపీపీ జడ్పిపి, సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఇప్పటికే ప్రకటింపబడ్డాయి. మా సంఘాల తరుపున పిటిషనర్లకు విజ్ఞప్తి చేస్తున్నాం మీరు పిటిషన్ ఉపసంహరించుకోవాలి. మేము ఎవరికి వ్యతిరేకం కాదు.. సామాజిక మార్పు కు మేము తీసుకున్న నిర్ణయం కు మద్దతు తెలపండి. రాబోయే కాలంలో సామాజిక న్యాయానికి తొలి ప్రజా ప్రతినిధులు మార్పుకు శ్రీకారం చుట్టబోతున్నారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన ,పార్టీ పక్షాన బలహీన వర్గాల పక్షాన సామాజిక న్యాయానికి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేస్తున్న. బీజేపీ జాతీయ బీసీ సెల్ అధ్యక్షులు లక్ష్మణ్ ను బహిరంగంగా అడుగుతున్న. బీసీ లకు రిజర్వేషన్లు అమలౌకవడానికి ఇంతకన్నా బెస్ట్ ఏముందో చెప్పు. మీ అధిష్టానంతో మాట్లాడి రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్న బిల్లు ఆమోదింపజేయాలి. మీరు బలహీన వర్గాల గొంతు అయితే మద్దతు తెల్పండి. సామాజిక న్యాయం పై రామచంద్ర రావు లాంటి వారు వ్యతిరేకిస్తున్న వారందరూ తెలంగాణ గొంతు ఒకటి కావాలి. రిజర్వేషన్లకు వ్యతిరేక భావజాలం పెరగలేదు అంటే రామచంద్రరావు బీసీ రిజర్వేషన్ లకు మద్దతు తెలపాలి.. పాయల్ శంకర్ లాంటి వారు వారి పార్టీ అధిష్టానాన్ని ఒప్పించి రిజర్వేషన్లు ఆమోదం తెలిజేయాలని అన్నారు.

# చట్టసభల్లో మహిళా భాగస్వామ్యం పెరిగేదెప్పుడు?

(మహిళల హక్కులకు స్వాతంత్రం ఎప్పుడు ?)

ఒక దేశ ప్రగతి పురోగతి స్త్రీ పురుష సమానత్వం పై ఆధారపడి ఉంటుంది.మానవ వనరుల్లో సగ భాగమైన మహిళలకు ప్రాధాన్య మిస్తున్న దేశాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది అగ్రస్థానంలో నిలిచాయి. స్త్రీ 'పురుష అసమానతలు ఎక్కువగా వున్న దేశాలు ఆర్థికంగా సామాజికంగా 'సాంస్కృతికంగా ఆశించిన మేరకు అభివృద్ధి చెందలేదు.

ప్రపంచ ఆర్థిక ఫోరం లింగ సమానత్వ సూచీ భారత దేశం

ప్రపంచ ఆర్థిక ఫోరం 2022 నివేదిక ప్రకారం ప్రపంచం లోని లింగ సమానత్వ సూచీలో భారత దేశం 146 దేశాల్లో 135 వ స్థానంలో నిలిచింది. స్త్రీ 'పురుష సమానత్వం కోసం నాలుగు ప్రధాన అంశాలు తీసుకొని అంచనా వేశారు 1) ఆర్థిక బాగస్వామ్యంలో143 వ స్థానం 2)రాజకీయ సాధికారిత అధికారం లో 48వ స్థానం 3)విద్యాభ్యాసంలో 107 వ స్థానం నిలిచిన భారత దేశం 4)వైద్య రంగములో అట్టడుగు 146వ స్థానములో వుంది. సమానత్వ సూచిలో 135. వస్థానములో ఉన్న మనదేశం కంటే కేవలం 11 దేశాల మాత్రమే మన కంటె వెనుక బడి ఉన్నాయి. మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ 'నేపాల్ లాంటి చిన్న దేశాలు స్త్రీ' పురుష సమానత్వంలో మనకంటే ముందు ఉన్నాయి.

లోకసభ మహిళా సభ్యులు

మన దేశంలో లోసభలో 543 పార్లమెంట్ సభ్యులు ఉంటే మహిళా సభ్యులు లోకసభలో .81 మంది రాజ్యసభలో 29మంది మహిళాఎం'పిలు వున్నారు .మొత్తం మహిళా సభ్యులు14.9 శాతం మాత్రమే వున్నారు. మొదటి లోకసభలో మహిళా ఎం' పి ల సంఖ్య22 కాగా ప్రస్తుత లోకసభలో మహిళా ఎంపి లసంఖ్య 81మాత్రమే వుంది.

మాటలకే పరిమితమైన మహిళా సాధికారిత

అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు మహిళా సాధికారితను మాటలకే పరిమితం చేశాయి . శుష్క వాగ్దానాలు శూన్య హస్తాలతో మహిళా ప్రాతినిధ్యం పెంచడానికి కృషి చేయలేదు.

శాసన నిర్మాణం స్త్రీల భాగస్వామ్యం

శాసన నిర్మాణ వ్యవస్థలో స్త్రీల భాగస్వామ్యం అతి తక్కువగా వుంది. మన పార్లమెంట్ ఉభయ సభల్లో మహిళా ఎం 'పి ల వాటా 15 శాతం లోపే వుంది .ప్రస్తుత లోకసభలో 81 మంది రాజ్య సభలో 29 మంది మహిళా ఎంపిలున్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళా ఎమ్మెల్యే సగటు సంఖ్య 8 శాతం లోపే వుంది. తెలంగాణ ఏర్పడిన తొలి కేబినెట్లో ఒక్క మహిళా మంత్రి లేరు. ప్రస్తుత ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నారు.ఇటీవల గుజరాత్' హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో ఇదే కథ పునరావృతమైంది

మహిళా రిజర్వేషన్స్ బిల్లు

మరో సారి పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది .తాజా పరిణామాలు చట్టసభల్లో స్త్రీల ప్రాతినిధ్యం మహిళా రిజర్వేషన్ మీద చర్చకు దారితీసాయి.

న్యాయ శాఖ మంత్రి లోకసభలో వెల్లడించిన గణాంకాలు రాజకీయ పార్టీల చిత్తశుద్ధిని ప్రస్ఫుటం చేశాయి .

ఆకాశంలో సగంలి లిఅవకాశాల్లో సగం

అనే నినాదం నినాదంగా నే మిగిలిపోయింది ? స్త్రీలు పురుషులతో సమానంగా అభివృధి చెందడం లేదు.అన్ని రంగాలలో స్త్రీ పురుష వివక్ష రాజ్యమేలుతుంది.

చట్ట సభల్లో మహిళా బిల్లు అనవస జాప్యం

జనాభాలో సగ బాగం వున్న మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్స్ చట్టం చేయడానికి రాజకీయ పార్టీల నేతలు మీన మేశాలు లెక్కిస్తూ తీవ్ర జాప్యం చేస్తున్నారు. మహిళలకు ఒక సారి సీట్లు రిజర్వ్ చేస్తే శాశ్వతంగా తమకు అధికారం దక్కదన్నభావన మహిళా బిల్లు ఆమోదం గాకుండా అడ్డ పడుతుంది.1996 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు .అనేక పరిణామాలు అపరిమిత ఆలస్యం తర్వాత2010 లో బిల్లును రాజ్యసభ ఆమోదించింది. నాటి లోకసభ కాల పరిమితి తీరిపోవడంతో ఆ బిల్లు అమలుకు నోచుకోలేదు.

ఇటీవల కాలములో మహిళా బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ పెరిగింది. లింగ సమానత్వం ద్వారా స్త్రీ' పురుషుల కు సమన్యాయం కలిపించడానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు తేవడానికి పార్టీల మధ్య ఏకాభిప్రాయం అనే సాకుతో ఆలస్యం చేయడం గమనార్హం.

రాజకీయ పార్టీలు మహిళలకు టికెట్ల కేటాయింపులో ధంద్వ వైఖరిలి

మహిళా సాధికారిత సాధనకు కట్టుబడి వున్నామని మహిళా సంక్షేమమే మానవ సంక్షేమమని చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడతామని ఎన్నికల మేనిఫెస్టోల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రకటించి మహిళలకు ఉచిత విద్య 'బాలికలకు ఉచితంగా సైకిల్లు ఇవ్వడం కంప్యూటర్' లాప్టాప్ లు ఇవ్వడం ఉచితాల ప్రకటనల్లో పోటీ పడుతున్న రాజకీయ పార్టీలు మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి వారి జనాభా దామాషా ప్రకారం సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యాన్ని ఉదాసీనత ను సాచివేత వైఖరిని అవలంబించడం శోచనీయం .

మహిళకు అందని ప్రజాస్వామిక న్యాయం

రాజ్యాధి కారంలో మహిళలకు సమాన వాటా పొందక రాజ్యాంగ పితామహుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయమైన ప్రజాస్వామిక న్యాయం మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి అందని ద్రాక్ష అయ్యింది.

మహిళలు ఓటుబ్యాంకు

అధికార పార్టీ' ప్రతి పక్ష పార్టీలు ఎన్నికల సమయంలో మహిళలను' బి'సి లను "వోటు బ్యాంకుగా 'వాడుకుంటున్నారు. పార్టీలు టికెట్ల కేటాయింపులో అదికార పంపిణీలో మగవాళ్ళకె పెద్దపీట వేస్తున్నాయి.

ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం" రాలైనప్పటికి అమృతోత్సవాలు జరుపుతున్నప్పటికి దేశ జనాభాలో సగబాగమున్న మహిళలకు శాసన నిర్మాణంలో అతి తక్కువ స్థానం ఇవ్వడం. సమంజసం కాదు తక్కువ సంఖ్యలో వున్న వారు అధికారాన్ని చెలాయిస్తూ.అధిక సంఖ్యాకులైన మహిళలు మరియు వెనుకబడిన వర్గాల వారు రాజ్యాధకారానికి దూరంగా ఉండడం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని సామాజిక 'పాలన 'రాజనీతి వేత్తలు :న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచ దేశాలు మహిళా ప్రాతినిధ్యం

2022 లెక్కల ప్రకారం.అమెరికా' ఐరోపా 'సహారా ఎడారికి 'దక్షిణాన వుండే సబ్ సహారా 'ఆఫ్రికా ప్రాంతాలలో జాతీయ పార్లమెంట్లో ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా ఎక్కువే మహిళలుఎం 'పి లు గా వున్నారు.నేపాల్ లో 34 శాతం బంగ్లాదేశ్ 21 శాతం పాకిస్థాన్ 20 శాతం భూటాన్ 17 శాతం మన దేశం కన్న మెరుగుగా ఉన్నాయి.ఆసియా దేశాల్లో 19.2 శాతం అరబ్ దేశాల్లో 18.4 శాతం పసిఫిక్ దేశాల్లో 13.5 శాతం వుంది.

మాన దేశం లో 10 నుండి 15 శాతం లోపు మహిళా ఎం 'పిలు వున్నారు..

ప్రపంచం మొత్తం మీద కేవలం రెండు దేశాల్లో మాత్రమే పార్లమెంట్లో 50 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం కలిగి వున్నారు.2016జూన్ గణాంకాల ప్రకారం రువాండా దేశంలో 63.8శాతం బోలివియా లో 53.1 శాతం వుండగా 30 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం గల.దేశాల సంఖ్య పెరిగింది. రాజకీయాలలో మహిళల ప్రాతినిధ్యం ఇవ్వడంలో ఇతర దేశాల కంటే మన దేశం చాలా వెనుకబడి వుంది. పురుషులతో సరిసమాన సంఖ్యలో వున్న మహిళలు ఓటు హక్కును పురుషులతో పాటు సమానంగా వినియోగించుకున్నప్పటికి మహిళలకు చట్ట సభల్లో సముచిత స్థానం దొరకడం లేదు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ఉన్నపటికీ 90 శాతం మగవారే పెత్తనం చెలాయిస్తున్నారు. సతుల స్థానములో పతులు అధికారం చెలాయిస్తున్నారు.

మహిళా సాధికారత సాధనకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు

ప్రభుత్వం రాజకీయ రంగములో మహిళలను ప్రోత్సహించాలి. అందుకు అనువైన పాలన సామాజిక వాతావరణాన్ని కల్పించాలి.

ఎన్నికల్లో పోటీ చేస్తే పురుషుల కన్న మహిళలకే విజయావకాశాలు ఎక్కువ వుంటాయి.మహిళలు పోటీ చేస్తున్న స్థానాలలో ఎన్నికల వ్యయం తక్కువ వుంటుంది. సమాజములో సగ బాగమున్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వార మహిళలకు ప్రజాస్వామిక న్యాయం జరుగుతుంది.ప్రాతినిధ్య ప్రజాస్వామ్య లక్ష్యం నెరవేరుతుంది. మహిళలు ప్రజా ప్రతినిధులగా ఎన్నికైతె నేర రహిత రాజకీయాలు అవినీతి రహిత పాలనను అందించ వచ్చు.

రాజ్యాంగంలో పొంద పరచిన స్త్రీ 'పురుష సమానత్వం అందరికీ సమాన అవకాశాలు కల్పించబడి సామాజిక 'ఆర్థిక 'రాజకీయ పంపిణీ న్యాయం సిద్ధిస్తుంది.

ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు

రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో కచ్చితమైన శాతాన్ని రిజర్వ్.చేస్తెనే ఆయా పార్టీల గుర్తింపు కొనసాగుతుందనే నిబంధన ఎన్నికల కమిషన్ విధించాలని గిల్ ఫార్ములా సిఫారసు చేసింది.ఈ దిశగా ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు అమలు చేయాలి.

పార్టీలు మహిళలకు సముచిత స్థానం

అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో వారి జనాభా దామాషా ప్రకారం టికెట్టు ఇచ్చి వారికి చట్ట సభల్లో సముచిత స్థానం ఇవ్వాలి.పార్టీలు అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ మహిళలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి.

ప్రభుత్వం మహిళా సాధికారిత

కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాల మంత్రివర్గములో మహిళలకు స్థానం ఇవ్వాలి . నీతి ఆయోగ్ లాంటి ఉన్నత స్థాయి సంస్థల్లో రాజకీయ నిర్ణయాలలో స్త్రీ పురుషులకు సమాన భాగస్వామ్యాన్ని కలిపించాలి .లిలింగ వివక్షతలి స్త్రీ పురుషుల ఉపాధి 'ఉద్యోగ కల్పనలో వున్న అసమానతలు లింగ 'వివక్షత రూపుమాపాలి.

మహిళా సాధికారిత సాధనకు మహిళలు పనిచేసే ప్రదేశాల్లో అనువైన వాతావరణాన్ని సృష్టించాలి. మహిళల మీద బాలికల మీద జరుగుతున్న హింస అత్యాచారాలను అరికట్టాలి.

స్త్రీలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించాలి.ప్రజా జీవితంలో రాజకీయ ఆర్థిక సామాజిక నిర్ణయాలలో శాసన నిర్మాణములో మహిళలకు క్రియ శీల ప్రాతినిధ్యం కల్పించాలి.స్త్రీలకు పురుషులతో పాటునాయకత్వానికి సమాన అవకాశాలు కల్పించాలి.

మహిళా సాధికారిత ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గి సుస్తిరాభి వృద్ధి తో కాలుష్య రహిత పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుంది.మహిళలు రాజకీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.మహిళలు నాయకత్వ లక్షణాలు పె%శీ%పొందించుకోవాలి.మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి. పాలనా సంస్థల్లో సహకార ఉద్యమంలో పౌర ఉద్యమాలలో మహిళలు చురుకుగా పాల్గొనాలి.ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశించి భంగపడకుండ మహిళలు తమ హక్కుల రక్షణ భద్రత సంరక్షణ సంక్షేమ పథకాల మీద చట్టాల మీద అవగాహన చైతన్యం పెంచుకోవాలి. ప్రభుత్వం స్థానిక సంస్థల ప్రత్యక్ష ఎన్నికల్లో1/3 వంతు సీట్లు మహిళలకు కేటాయిస్తూ ప్రవేశ పెట్టిన చట్టాలు సమర్థవంతంగా అమలు చెయ్యాలి. రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో టికెట్లు ఇవ్వడానికి పార్టీల పరంగా విధి 'విధానాలు 'నియమ నిబంధనలు ఏర్పాటు చేసుకోవాలి. రాజకీయ పార్టీలు అనుబంధ విభాగాలలో పార్టీల రాష్ట్ర 'జిల్లా స్థాయి ఆఫీస్ భేరెర్లలో మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలి.

మహిళా చైతన్యమే శ్రీరామరక్ష

మహిళా సంఘాలు స్వశక్తి మహిళా గ్రూపులు డ్వాక్రా మహిళలు ప్రతి గ్రామ పంచాయితీ స్థాయిలో వున్న తల్లుల సంరక్షణ సంఘాలు పొదుపు సంఘాల ప్రతి నెల జరిగే సమావేశాల్లో మహిళా సాధికారిత సాధన మహిళల రాజకీయాల పట్ల చర్చించి అవగాహన పెంచుకోవాలి.ప్రతి గ్రామంలో మహిళల చేత మధ్యపాన నిషేధ కమిటీలు ఏర్పాటు చేసి మధ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలను చైతన్య పరచాలి.మహిళా లోక చైతన్యమే మహిళకు శ్రీరామరక్ష.

మహిళలు వివక్ష

మహిళలను కించ పరిచే అన్ని రకాల వివక్షలను రూపుమాపాలి. స్త్రీలను చిన్న చూపు చూసే సమాజ పరిస్థితులు మారాలి. మహిళల పట్ల గౌరవం పెరగాలి.మహిళల పట్ల పురుషుల ఆలోచన వైఖరిలో మార్పురావాలి.

మహిళా మానవ నిర్మాత

మహిళా మానవ నిర్మాత అనే స్పృహ పెరగాలి. లింగ సమానత్వం సమాన వేతన చట్టం 'గృహహింస చట్టం' వుమెన్ ట్రాఫికింగ్' చట్టం అత్యాచారాల నిరోధ చట్టం' బాల్యవివాహాల నిషేధ చట్టం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన హిందూకొడ్ బిల్లును అమలు చేయాలి'మహిళల పై అత్యాచారాలు 'ఆసిడ్ 'దాడులు అరికట్టాలి. దిశా 'నిర్భయ చట్టం అమలుకు ఫాస్ట్ ట్రాక్కోర్టులు ఏర్పాటు చెయ్యాలి. పోలీస్ సేషన్ లో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి మహిళ సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలి.

జాతీయ' రాష్ట్ర స్థాయిలో స్వతంత్ర ప్రతిపత్తితో కూడుకున్న" మహిళా కమిషన్స్ "ఏర్పాటు చేసి మహిళా కు సత్వర న్యాయం జరిగే వ్యవస్థను బలోపేతం చెయ్యాలి.

జాతీయ మహిళా విధానం 2001 ను అమలు చెయ్యాలి.ఆడ' మగ అనే విచక్షణ పాటించకుండా స్త్రీ పురుషులు ఇద్దరు సమాజ ప్రగతి రథానికి చక్రాలలాంటి.వారని సమాజం భావించాలి. సాంప్రదాయకంగా మహిళలు ఇంటికి ఇంటి వ్యవహారాలకు పరిమితం కావాలన్న భావన కుటుంబాలు విడనాడాలి. స్త్రీ పురుష సమానత్వం సమాన అవకాశాల కల్పన కుటుంభం నుండే ప్రారంభం కావాలి. నూతన విద్యా విధానంలో లింగ వివక్షత స్త్రీ 'పురుష ' సమానత్వం సమాన అవకాశాల మీద పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టి విద్యార్థి దశలోనే లింగ సమానత్వ సాధనకు ఉపకరించే విద్యా పాలన సంస్కరణలు అమలు చెయ్యాలి.

మహిళా విద్యను ప్రోత్సహించాలి.

మహిళా సమస్యలు అభివృధి సంక్షేమం మీద సామాజిక ఆర్థిక పాలనా వేత్తల చేత అధ్యయనం పరిశోధన జరగాలి. ప్రభుత్వం యూనివర్సిటీలలో వుమెన్ స్టడీస్%డ% రీసెర్చ్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి పరిశోధనకు బడ్జెట్లో నిధులు కేటాయించాలి.

సాక్షరత భారత్ 'జన శిక్ష సంస్థాన్ స్వాధార్ యోజన స్త్రీ శక్తి పురస్కార్ యోజన భేటీ భచావో భేటీ పడావో లాంటి విద్యాభివృద్ధి పథకాలు ఆరోగ్యం తాగునీరు ఆర్థిక స్వావలంబన లింగ సమానత్వం మహిళా సాధికారత కు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి.

సమర్థత నైపుణ్యాలతో స్త్రీ పురుషుల మధ్య విచక్షణను కట్టడి చేయాలి. మహిళా రాజకీయ ప్రాతినిధ్యం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రచారం చెయ్యాలి. ప్రభుత్వం ప్రసార సమాచార శాఖ మహిళా హక్కులు మహిళా చట్టాల మీద మహిళా సంఘాలకు శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.

న్యాయ సాధికారిత సంస్థ అద్వైర్యంలో మహిళల రాజ్యాంగ హక్కుల రక్షణ సివిల్' క్రిమినల్ హక్కుల రక్షణకు 'భద్రతకు ఉచిత న్యాయ సేవలు అందించి మహిళకు సామాజిక న్యాయం సమకూర్చాలి. షీ టీములు' సఖీ సెంటర్స్.మహిళా హక్కులపై అవగాహన కల్పించాలి. చరిత్రలో ప్రసిద్ది చెందిన మహిళల జీవిత చరిత్రలు వారు సాధించిన విజయాల గురించి పాఠశాల కళాశాల విద్యార్థులకు వివిధ కళారూపాల ద్వారా ప్రదర్శనలు ఏర్పాటు చేసి మహిళా శక్తి సామర్థ్యాలను సమాజానికి చాటాలి.


మీడియా స్త్రీల ప్రతిష్ట

మీడియా సినిమా పత్రిక ప్రసార మాధ్యమాలు మహిళలను కించ పరిచేలా దృశ్యాలను చిత్రీకరించవద్దు. మహిళా విలువలను తక్కువ చేసి చూపించే నాటికలు నాటకాలు సీరియళ్ళ నిషేధించాలి.మహిళా సంక్షేమమే ధ్యేయంగా స్త్రీ జాతి ప్రతిష్టను కాపాడుకోవడంలో ప్రభుత్వం పౌరసమాజం మహిళా సంఘాలు గురుతర బాధ్యత పోషించాలి. అధికార పార్టీలు తమ గెలుపులో సగ భాగమైన స్త్రీ ల రుణం తీర్చుకోవడానికి ఆరోగ్యం విద్య 'వైద్యం ఉపాధి' శిక్షణ తదితర రంగాలలో దీర్ఘకాలిక ప్రణాళికలతో మహిళా సాధికారిత ను సాధించే పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చెయ్యాలి.

కేంద్ర' రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన చట్టాలు హక్కులు తమ రక్షణకు ఉపయోగ పడతాయని విశ్వాసం స్త్రీలకు కలిపించాలి. మహిళలకు విద్య 'వైద్యం పోషకాహారం అన్ని రంగాలలో సరైన న్యాయం కల్పించాలి. మెరుగైన జీవన ప్రమాణాల పెరుగుదలకు చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్స్ ఉపయోగపడతాయి. మానవీయ కోణంలో లింగ సమానత్వం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక మహిళాభివృది వ్యూహాలను రూపొందించింది అమలు చేయాలి.

మహిళాభివృద్ధే మానవాభి వృద్ధి

లక్ష్యంగా మహిళా హక్కులు మానవ? హక్కుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం సమగ్ర మహిళా వికాసానికి దోహద పడే కార్యాచరణతో మహిళా సాధికరితక సాధనకు ఉపక్రమిస్తుందని ఆశిద్దాం.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన
వేదిక కరీంనగర్

# 'సొగసు చూడతరమా..'



సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'తెలుసు కదా'. ఈ సినిమా నుంచి ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ 'మల్లికా గంధ' చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇది సిద్దూ, రాశీ ఖన్నా అలరించిన క్లాసిక్ లవ్ నెంబర్. కాగా, సిద్దు, శ్రీనిధి శెట్టి నటించిన సెకండ్ సింగిల్ 'సొగసు చూడతరమా..'ను హీరోయిన్ నయనతార మంగళవారం లాంచ్ చేశారు. స్టైలిస్ట్ నీరజ కోన ఈ చిత్రంతో డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రానికి తమన్ సంగీతం అందించారు. సాయంత్రం ముగిసే సమయానికి సిద్దూ బయలుదేరడానికి సిద్ధమవు తుండగా, శ్రీనిధి తన వాచ్ సమయాన్ని రీసెట్ చేస్తుంది, ఆమె ఇంకా వీడ్కోలు చెప్పడానికి సిద్ధంగా లేదని చూపించే సైన్ ఇది. ఈ ట్రాక్‌తో తమన్ మరో అద్భుతమైన కంపోజిషన్ అందించాడు. బాస్‌లైన్, డ్రమ్‌బీట్, ట్రంపెట్ పాటకు రెట్రో వైబ్‌ను ఇచ్చింది.

కార్తీక్ వోకల్స్ పాటకు డెప్త్, ఎమోషన్‌ని యాడ్ చేసింది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ అమ్మాయి పట్ల సిద్దు ఎమోషన్స్‌ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ సాంగ్‌కు మరింత బ్యూటీని యాడ్ చేశాయి. సిద్దు, శ్రీనిధి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయింది. సిద్దు స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్ ఆకట్టుకుంటున్నాయి. వైరల్ ట్యూన్, అద్భుతమైన విజువల్స్‌తో ఈ పాట నేరుగా మ్యూజిక్ చార్ట్‌లలో టాప్‌లోకి వెళ్ళింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ కావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. దీపావళి కానుకగా అక్టోబర్ 17న ఈ సినిమా విడుదల కానుంది అని మేకర్స్ తెలిపారు. సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్ష తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డిఓపి: జ్ఞాన శేఖర్ వి.ఎస్., ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా

# కృతజ్ఞత లేని వ్యక్తి.. బండ్ల ట్వీట్



బండ్ల గణేశ్.. కమెడిన్‌గా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి.. ఆ తర్వాత నిర్మాతగా మారి బడా చిత్రాలను నిర్మించాడు.ఎన్టీఆర్, రవితేజ, పవన్ లాంటి స్టార్ హీరోలతో వరుస సినిమాలు నిర్మించి..టాలీవుడ్‌లో కొన్నాళ్ల పాటు అగ్ర నిర్మాతగాను కొనసాగాడు. అయితే గత కొంతకాలంగా ఆయన నిర్మాణ సంస్థ నుంచి ఎలాంటి చిత్రాలు రావడం లేదు. నటుడిగానూ తెరపై కనిపించడం లేదు. అయినప్పటికీ బండ్ల గణేశ్ పేరు ఇండస్ట్రీలో ఏదో ఒక రకంగా వినిపిస్తూనే ఉంటుంది. అందుకు కారణం ఆయన చేసే ప్రసంగాలు.. సోషల్ మీడియా పోస్టులు అనే చెప్పాలి. ప్రీరిలీజ్ ఈవెంట్స్‌తో ఆయన ఇచ్చే స్పీచ్‌లు వైరల్ అవుతుంటాయి. హీరోలను పొగడ్తలతో ముంచేస్తుంటాడు. ఇక పవన్ కల్యాణ్‌కు ఆయన చేసే భజన అంత ఇంతా కాదు. అవకాశం వచ్చినప్పుడల్లా పవన్‌ని ఆకాశానికి ఎత్తేస్తుంటాడు. అలాంటి వ్యక్తిని పవన్ కల్యాణ్ కొంతకాలంగా దూరం పెట్టినట్లు తెలుస్తుంది. పవన్ సినిమా ఈవెంట్స్‌కి బండ్ల గణేశ్ కి ఆహ్వానం అందడం లేదు. ఇటీవల జరిగిన ఓజీ ప్రీరిలీజ్ ఈవెంట్‌కి సైతం


బండ్ల గణేష్‌కు పిలుపు రాలేదు. దీంతో పవన్‌పై బండ్లన్న అలిగినట్లు ఉన్నాడు. తన అసహనాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు.'కొంతమంది నీ కోసం ఎంత చేస్తున్నావో చూడరు. నీవు చేయని వాటినే మాత్రమే చూస్తారు. కృతజ్ఞత లేని వ్యక్తిని ఎప్పటికీ సంతృప్తిపరచలేవు' అని బండ్ల గణేష్ ట్వీట్ చేశాడు. ఈ పోస్ట్ పవన్ కల్యాణ్ గురించే చేశాడని నెటిజన్స్ అభిప్రాయపెడుతున్నారు. 'నిజమే.. పవన్‌కి కృతజ్ఞత ఉండదు', 'ఈ విషయం ఇదివరకే అర్థమై చెప్పిన వారిపై గయ్యిన లేచే వాడివిగా! గుడ్డి మైకం లో ఉన్నప్పుడు, నీకు కూడా అర్దం కాలేదుగా! అయినా ఎప్పటికీ అర్దం కాని కొంతమంది పిచ్చి మలోకాలు ఎప్పటికీ ఉంటాయి! అందుకే ఎందుకు పనికి రాని వారు అందలం ఎక్కి ఊరేగుతారు! వారు వీరందరినీ పల్లకి మోసే బోయలు మాత్రమే!' అని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.

## తమిళనాడు అవార్డ్స్ ప్రకటన.. సాయి పల్లవి,
## అనిరుధ్, ఎస్ జే సూర్యలకు దక్కిన గౌరవం



తమిళనాడు ప్రభుత్వం తాజాగా కలైమామణి అవార్డ్సను ప్రకటించింది. సాహిత్యం, సంగీతం, నాటకం వంటి రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి ఈ అవార్డ్‌తో గౌరవిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఈ అవార్డ్‌కు ఎంపికైన వారి జాబితాను తమిళనాడు ప్రభుత్వంవిడుదల చేసింది. వచ్చే నెలలో చెన్నైలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. రాష్ట్రంలో అత్యున్నత పౌర పురస్కారంగా 1954 నుంచి ఈ అవార్డ్సను అందిస్తున్నారు. ఈ అవార్డు అందుకోనున్న గ్రహీతలలో నటి సాయి పల్లవి, దర్శకుడు-నటుడు ఎస్.జె. సూర్య, దర్శకుడు లింగుసామి (2021), నటుడు విక్రమ్ ప్రభుతో పాటు మరో ముగ్గురు (2022), సంగీత స్వరకర్త అనిరుధ్ రవిచందర్, నటుడు మణికందన్ (2023) ఉన్నారు. 2021- 2023 సంవత్సరాలకు సంబంధించి ఈ అవార్డ్ కోసం మొత్తం 90 మంది కళాకారులు ఎంపికయ్యారు. కొరియోగ్రాఫర్, నటుడు శాండీతో పాటు నేపథ్య గాయని శ్వేతా మోహన్ వంటి స్టార్స్ ఉన్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు1954లో తమిళనాడు ప్రభుత్వం స్థాపించిన తమిళనాడు ఈశై నాటక మండలిద్వారా ఈ అవార్డ? ప్రారంభించబడింది. సంగీతం, నాటకం, నృత్యం, చిత్రకళ, సినిమా, సాహిత్యం వంటి రంగాల్లో విశిష్ట కృషి చేసిన కళాకారులకు ఈ అవార్డు అందజేస్తారు. ఇది తమిళనాడులో అత్యున్నత కళా పురస్కారంగా భావించబడుతుంది. దక్షిణ భారతదేశంలో కళాకారులకు ఇది ఒక గౌరవ చిహ్నంగా నిలుస్తుంది. కమల్ హాసన్, రజనీకాంత్, ఇళయరాజా, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, వైయస్ సుధా రఘునాథన్, వైజయంతీమాలా వంటి ప్రముఖులు ఈ అవార్డును ఇప్పటికే పొందారు.

## 'సోనూ సూద్'ను
## విచారిస్తున్న ఈడీ అధికారులు



ఆన్‌లైన్ బెట్టింగ్ ఈడీ విచారణకు బాలీవుడ్ నటుడు సోనూ హాజరయ్యారు. దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కారణంగా ఇప్పటికే పలువురు సినీ సెలబ్రిటీలు విచారణ ఎదుర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో సోనూసూద్‌కు ఈడీ ముందుకు వచ్చారు. 1బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి ఆయనకు గతంలోనే ఈడీ సమన్లు పంపిన విషయం తెలిసిందే. ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో ఈ మధ్యాహ్నం 12 గంటలకు సోనూ సూద్ విచారణకు హాజరయ్యారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌నకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనూసూద్‌తో పాటు క్రికెటర్లు కూడా ఉన్నారు. ఇప్పటికే వారిని కూడా విచారించారు. నిషేధం ఉన్న బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన పలువురు టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా చిక్కుల్లో పడ్డారు. విజయ్ దేవరకొండ, రానా, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి వంటి స్టార్స్‌తో పాటు మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, హర్భజన్‌సింగ్, యువరాజ్‌సింగ్, సురేశ్ రైనాలను కూడా ఈడీ విచారించింది.

## 'విద్రోహి'
## విజయం సాధించాలి అల్లరి నరేశ్

రవి ప్రకాష్, శివకుమార్, చరిష్మా శ్రీఖర్, సాయికి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'విద్రోహి'. వి ఎస్ వి దర్శకత్వంలో సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా



రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని వెంకట సుబ్రహ్మణ్యం విజ్జన నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని హీరో శ్రీకాంత్, ఫస్ట్ సాంగ్‌ని వివి వినాయక్ , రెండో పాటను ఆర్ పి పట్నాయక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్రం ట్రైలర్ ను తాజాగా కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఆవిష్కరించారు. త్వరలోనే విద్రోహి చిత్ర విడుదల తేదీని ప్రకటించనున్నారు.ట్రైలర్ విడుదల అనంతరం అల్లరి నరేష్ మాట్లాడుతూ.. 'విద్రోహి' ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమాలో పని చేసిన వారు నాకు చాలా క్లోజ్ పర్సన్స్. వారికి ఈ సినిమా మంచి సక్సెస్‌ని ఇవ్వాలని కోరుకుంటున్నాను'అన్నారు.ఈ చిత్ర నిర్మాత వెంకట సుబ్రమణ్యం మాట్లాడుతూ – మా 'విద్రోహి' మూవీ ట్రైలర్ ను విడుదల చేసిన కామెడీ కింగ్ అల్లరి నరేష్‌గారికి మా టీమ్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఇంతకు ముందు హీరో శ్రీకాంత్ గారు, దర్శకుడు వివి వినాయక్‌గారు , సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్ గారు మాకు సపోర్ట్ చేశారు. ఇండస్ట్రీ తరపున ఇలాంటి సపోర్ట్ మాకు లభించడం చాలా ఆనందంగా ఉంది. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నామని తెలిపారు.

# లగ్జరీ కార్ల స్మగ్లింగ్..
## స్టార్ హీరోల ఇళ్లపై కస్టమ్స్ దాడులు



భూటాన్ ద్వారా లగ్జరీ వాహనాల అక్రమ దిగుమతిపై కొచ్చి కమిషనరేట్ ఆఫ్ కస్టమ్స్ (ప్రివెంటివ్) కేరళ వ్యాప్తంగా భారీ దాడులను ప్రారంభించింది. సినీ తారలు, పారిశ్రామికవేత్తలు, సీనియర్ అధికారులతో సహా వారి నివాసాల్లో రవాణ కస్టమ్స్ అధికారులు దాడులు చేశారు. ఇందులో భాగంగా కొచ్చిలోని నటుడు దుల్కర్ సల్మాన్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఇళ్లపై కూడా ఈ బృందం దాడులు చేశాయి.'ఆపరేషన్ నమ్‌ఖోర్' (భూటాన్ భాషలో వాహనం) పేరుతో ఈ ఆపరేషన్ కేరళ అంతటా కొచ్చి, తిరువనంతపురం, కోజికోడ్, మలప్పురం, కుట్టిపురం, త్రిస్సూర్‌తో సహా దాదాపు 30 ప్రదేశాల్లో ఏక కాలంలో దాడులు చేశారు. భూటాన్ నుంచి హై-ఎండ్ కార్లను అక్రమంగా భారత్‌లోకి దిగుమతి చేసుకున్నట్లు కస్టమ్స్ అనుమానిస్తోంది. ఇందులో ల్యాండ్ క్రూయిజర్లు, ప్రాడో, ల్యాండ్ రోవర్లు వంటి లగ్జరీలు ఉన్నాయి. భూటాన్‌లో మొదట రూ.5 లక్షల కంటే తక్కువ ధరకు అక్కడ కొనుగోలు చేస్తారు. ఆపై కేరళ నంబర్ ప్లేట్‌తో రీమోడల్ చేసి తిరిగి రూ.40 లక్షల వరకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. వాటి అసలు ధర కోట్ల రూపాయల్లో ఉంటుంది. ఈ క్రమంలో పన్ను వెగవేతకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

అయితే, ఈ వాహనాల్లో కొన్నింటిని మలయాళ నటులు కొనుగోలు చేశారని కస్టమ్స్ అనుమానిస్తోంది. ఈ క్రమంలోనే దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ ఇళ్లపై కూడా కస్టమ్స్ అధికారులు దాడులు చేశారు. అయితే, వారి వద్ద ఎలాంటి అక్రమ వాహనాలు లేవని కస్టమ్స్ అధికారులు గుర్తించారు. ఈ వాహనాల స్మగ్లింగ్ వెనుక హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఒక రాకెట్ ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ వాహనాలను తెలిసి కూడా ప్రముఖులు ఎందుకు కొంటున్నారనేది విచారణలో తేలాల్సిన విషయం.

వివిధ నివేదికల ప్రకారం, భూటాన్ ఆర్మీ వాహనాలతో పాటు ఫారిన్ కార్లను వేలంలో తక్కువ ధరలకు విక్రయించి, కస్టమ్స్ సుంకాలు చెల్లించకుండా భారతదేశంలోకి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఆ తర్వాతనే ఈ దర్యాప్తు ప్రారంభమైంది. ఈ ఖరీదైన వాహనాలను హిమాచల్ ప్రదేశ్‌కు రవాణా చేసి, తాత్కాలిక చిరునామాలను ఉపయోగించి మొదట నమోదు చేస్తారు. నటులు, వ్యాపార ప్రముఖులు సహా ప్రముఖ కొనుగోలుదారులకు అధిక ధరలకు వాటిని ప్లాన్ ప్రకారం విక్రయిస్తారు. ఈ వాహనాలను భూటాన్‌లో చట్టబద్ధంగా వేలం వేస్తున్నప్పటికీ, సరైన పన్ను లేకుండా భారతదేశంలో వాటిని దిగుమతి చేస్తున్నారు. సరైన ఆధారాలు లేని ఈ వాహనాల వల్ల భారత సెలబ్రిటీలకు కూడా చిక్క?లు తప్పవని చెప్పవచ్చు.

# ఈ హీరోలు అసలెక్కడున్నారు?
## సినిమాలు ఎందుకు చేయట్లేదు?



సినిమాల్లో హిట్ కొట్టినంత ఈజీ కాదు క్రేజ్‌ని నిలబెట్టుకోవడం. స్టార్ హీరోలకు పర్లేదు, మూడు నాలుగు ఫ్లాప్స్ పడినా సరే కొత్త ప్రాజెక్టులు వస్తాయి. యంగ్ హీరోల పరిస్థితి అలా ఉండదు. మూవీ ఫెయిలైందంటే తర్వాత దినదిన గండమే. దర్శక నిర్మాతలు కూడా వీళ్లని లైట్ తీసుకుంటారు. రీసెంట్ టైంలో అలా కొందరు హీరోలు పూర్తిగా స్క్రీన్‌పై కనిపించట్లేదు. ఓ రకంగా చెప్పాలంటే అజ్ఞాతవాసం చేస్తున్నారు. ఇంతకీ అలాంటి హీరోలు ఎవరు? అసలెక్కడున్నారు? ఏం చేస్తున్నారు?


మెగా ఫ్యామిలీలోనే ఇద్దరు హీరోల చేతిలో ఇప్పుడు కొత్త ప్రాజెక్టులు లేవు. 'ఉప్పెన'తో హిట్ కొట్టి, ఎంట్రీతోనే రూ.100 కోట్ల కలెక్షన్ అందుకున్న వైష్ణవ్ తేజ్ ఇప్పుడేం చేస్తున్నాడో తెలియదు. 'ఉప్పెన' తర్వాత మూడు మూవీస్ చేస్తే అవన్నీ ఫ్లాప్. చివరగా 2023 నవంబరులో 'ఆదికేశవ'తో వచ్చాడు. తర్వాత నుంచి పూర్తిగా సైలెంట్. అల్లు అర్జున్ తమ్ముడు శిరీష్ కూడా హీరోగా ప్రయత్నిస్తున్నాడు గానీ వర్కౌట్ అవట్లేదు. గతేడాది ఆగస్టులో 'బడ్డీ' అనే మూవీతో చివరగా కనిపించాడు. అప్పటినుంచి ఇతడు కూడా సైలెంట్. ప్రస్తుతానికైతే శిరీష్.. ముంబైలో ఉంటున్నట్లు తెలుస్తోంది. 'ఆర్ఎక్స్ 100'తో అదిరిపోయే క్రేజ్ తెచ్చుకున్న హీరో కార్తికేయ.. తర్వాత కూడా పలు సినిమాలు చేశాడు. మంచి యాక్టర్ అనిపించుకున్నాడు. కారణమేంటో తెలీదు గానీ గతేడాది రిలీజైన 'భజే వాయువేగం' మూవీ తర్వాత నుంచి సైలెంట్. ప్రస్తుతం ఫ్యామిలీ బిజినెస్ చూసుకుంటున్నాడని తెలుస్తోంది. మరి కొత్త మూవీ అప్‌డేట్ ఎప్పుడు ఇస్తాడో?ప్రముఖ దర్శకనిర్మాత ఎమ్ఎస్ రాజు కొడుకు సుమంత్ అశ్విన్.. హీరోగా పలు సినిమాలు చేశాడు. 'కేరింత' ఇతడికి గుర్తింపు తీసుకొచ్చింది. కానీ తర్వాత పెద్దగా మూవీస్ వర్కౌట్ కాలేదు. దీంతో పెళ్లి చేసుకుని విదేశాలకు వెళ్లిపోయాడు. ప్రస్తుతానికైతే హీరోగా సినిమాలు చేసే ఇంట్రెస్ట్ ఉన్నట్లు కనిపించట్లేదు. 90స్‌లో లవర్ బాయ్ ఇమేజ్ సొంతం చేసుకున్న తరుణ్ కూడా ప్రస్తుతం సినిమాలేం చేయట్లేదు. ప్రస్తుతం బిజినెస్ చేసుకుంటున్నాడు. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ఫొటోలు మాత్రం పోస్ట్ చేస్తుంటాడు. వీళ్లతో పాటు అల్లరి నరేశ్ సోదరుడు రాజేశ్ కూడా 'సొంతం' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఇతడు కూడా సినిమాలకు పూర్తిగా దూరమైపోయి, బిజినెస్‌లోకి ఎంటరైనట్లు తెలుస్తోంది. అప్పట్లో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వేణు కూడా కొన్నాళ్ల క్రితం నటుడిగా రీఎంట్రీ ఇచ్చాడు. ఎన్టీఆర్, రవితేజ సినిమాల్లో నటించాడు గానీ పెద్దగా వర్కౌట్ కాలేదు. దీంతో యాక్టింగ్‌కి గుడ్ బై చెప్పేసినట్లు కనిపిస్తోంది. వీళ్లే కాదు ప్రస్తుతం ప్రేక్షకుల ఆలోచన చాలా మారిపోయింది. సమ్‌థింగ్ స్పెషల్ ఉండే సినిమాలకు మాత్రమే వస్తున్నారు. ఇలాంటి వాటినే ఆదరిస్తున్నారు. ఒకవేళ ఇదే ట్రెండ్ కొనసాగితే మాత్రం చాలామంది మిడ్ రేంజ్ హీరోలు కూడా రాబోయే కొన్నాళ్లలో ఇంటికే పరిమితమైపోయిన ఆశ్చర్యపోనక్కర్లేదు.

# అవకాశాల వేట..
## ఈ మూడు చిత్రాలపైనే కృతిశెట్టి కెరీర్



సినిమా ఎవరిని ఎప్పుడు అందలం ఎక్కిస్తుందో తెలియదు. అందుకే అవకాశం వచ్చినప్పుడే దాన్ని సద్వినియోగం చేసుకోవాలంటారు. అలా ఉప్పెన చిత్రంతో టాలీవుడ్‌లోకి వచ్చిన నటి కృతిశెట ఈ కన్నడ భామ వాస్తవానికి 17 ఏళ్ల వయసులోనే నటిగా రంగప్రవేశం చేశారు. అలా తొలుత సూపర్ 30 అనే హిందీ చిత్రంలో నటించారు. తరువాత తెలుగులోకి ఉప్పెన చిత్రంతో దిగుమతి అయ్యారు. ఈ చిత్రం అనూహ్య విజయం సాధించడంతో మరో ధ్రువతార వచ్చిందని అందరూ అనుకున్నారు. అన్నట్లుగానే తెలుగులో శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాల్లో నటించి వరుసగా విజయాలను అందుకున్నారు. ఆ తరువాతనే కథ అడ్డం తిరిగింది. తెలుగులో తను నటించిన చిత్రాలు ఫ్లాప్ కావడంతో మలయాళం, కన్నడం, తమిళం భాషలపై దృష్టి సారించారు. అలా మలయాళంలో నటించిన ఏఆర్ఎం అనే చిత్రం ఈ బ్యూటీకి మంచి పేరే తెచ్చి పెట్టింది. అయితే ద్విభాషా చిత్రం పేరుతో ది వారియర్, కస్టడీ చిత్రాలతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ రెండు చిత్రాలు పూర్తిగా నిరాశపరిచాయి. ఎంత ఉప్పెనలా ఎట్రీ ఇచ్చారో ఇప్పుడు అంత చప్పగా ఈమె కెరీర్ సాగుతోంది. కృతిశెట్టికి ప్రస్తుతం మలయాళం, కన్నడం, తెలుగు భాషల్లో ఒక్క చిత్రం కూడా లేదు. తమిళంలో మాత్రం మూడు చిత్రాలు చేతిలో ఉన్నాయి. రవిమోహన్‌కు జంటగా నటించిన జీనీ చిత్రం చాలా కాలంగా నిర్మాణంలో ఉంది. అదేవిధంగా కార్తీకు జంటగా నటించిన వా వాద్దియార్ చిత్రం నిర్మాణాంతర కార్యమాల్లో ఉంది. కాగా ప్రదీప్ రంగనాథ్‌తో జత కట్టిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రం త్వరలో తెరపైకి రావడానికి సిద్ధం అవుతోంది. ఈ మూడు చిత్రాలపైనే నటి కృతిశెట్టి కెరీర్ ఆధారపడి ఉందని చెప్పవచ్చు. దీంతో ఈ అమ్మడు అవకాశాల వేటలో పడ్డారు. అందుకు అందరు హీరోయిన్ల బాటలోనే గ్లామరస్ ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసి దర్శక నిర్మాతల దృష్టిలో పడే ప్రయత్నం చేస్తున్నారు. అవకాశాల సంగతి ఏమోగానీ, ఇప్పుడు ఆమె గ్లామరస్ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

## నిషేధ చట్టాన్ని ఉల్లంఘించిన రణ్‌బీర్ కపూర్‌పై చర్యలు



బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్ చిక్కుల్లో పడ్డారు. నిషేధ చట్టాన్ని ఆయన ఉల్లంఘించారని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) చర్యలకు సిద్ధమైంది. షారుక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వం వహించిన తొలి సిరీస్ బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ లో రణ్‌బీర్ కపూర్ అతిథి పాత్రలో నటించారు. అయితే, ఒక సీన్‌లో ఈ-సిగరెట్‌తో ఆయన కనిపిస్తారు. భారత్‌లో ఎలక్ట్రానిక్ సిగరెట్ల నిషేధ చట్టం ఉంది. దీనిని ఆయన ఉల్లంఘించారని ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేర్కొంది. బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్‌తో పాటు చిత్రనిర్మాతలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌పై చట్టపరమైన చర్యలకు ఎన్‌హెచ్‌ఆర్‌సీ సిద్ధమైంది. భారత్‌లో నిషేధించిన ఉత్పత్తులను నెట్‌ఫ్లిక్స్ ఎలా చూపించిందంటూ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారిచేసింది. ఈ సిరీస్‌లో రణ్‌బీర్ కపూర్ ఎటువంటి చట్టబద్ధమైన హెచ్చరిక లేకుండా ఈ-సిగరెట్ తాగుతున్నట్లు చూపించారని లీగల్ రైట్స్ అబ్జర్వేటరీ దాఖలు చేసిన ఫిర్యాదులో పపేర్కొన్నారు. నిషేధిత పదార్థాలను ఇలా ప్రోత్సాహించడం నేరం దాని ద్వారా యువతను తప్పుదారి పట్టించేలా ప్రభావితం చేస్తుందని తెలిపారు. అయితే, ఈ వివాదం జరిగిన కొద్దిసేపటికే ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యులు ప్రియాంక్ కనూంగో స్పందించారు. 'భారతదేశంలో ఈ-సిగరెట్‌లు నిషేధం. ఇక్కడి చట్టం ప్రకారం ఏ వ్యక్తి కూడా ఈ-సిగరెట్లను ప్రోత్సహించకూడదు. ఎవరైనా భారత్‌లో వాటిని విక్రయించినా లేదా దిగుమతి చేసుకున్నా నేరం. కనీసం ఎలాంటి అమ్మకాలు జరిపేందుకు అనుమతి లేదు. రణ్‌బీర్ కపూర్‌తో పాటు నిర్మాణ స?ంస్థ, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాని ముంబై పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశాం' అని చెప్పారు.



# అదరహో.. ఆపరేషన్ ఆసియా కప్

టీమ్ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

**తిలక్ వర్మ అద్భుతం: మహ్మద్ కైఫ్ టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టాడు.**

**వెల్ డన్ ఇండియా: సౌరభ్ గంగూలీ**

టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బాల్‌తోనూ తర్వాత బంతితోనూ రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు.

**తిలక్ వర్మ అద్భుతం: మహ్మద్ కైఫ్**

టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్ట్‌లు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణిస్తున్నాడు' అని కైఫ్ ప్రశంసించాడు.

**ఓటమి ఎరుగని విజేత: రాజీవ్ శుక్లా**

ఆసియా కప్ 2025ను టీమ్ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3–0తో గెలిచిన టీమ్ఇండియాకు అభినందనలు. తిలక్‌వర్మ, కుల్‌దీప్ వర్మ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు' అని రాజీవ్ శుక్లా కొనియాడాడు.

**గర్వించదగ్గ క్షణం: జైషా**

భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భు తం. ఈ టోర్నీలో టీమ్ ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు' అని జైషా పేర్కొన్నారు

## 'ఇదయ్యా మీ అసలు బుద్ధి..'
### పాక్ కెప్టెన్ తీరుపై విమర్శలు



ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో పాక్ ఓడిపోయింది. పాకిస్థాన్ ఉగ్రదాడులకు సహకారం అందిస్తుందని భారత్ ఏకంగా ఏసీసీ ఛైర్మన్‌గా ఉన్న మోసిన్ నఖ్వీ చేతులమీదుగా ట్రోఫీని తీసుకోలేదు. దీంతో భారత జట్టుపై పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా నోరుపారేసుకున్నాడు. క్రికెట్‌ను టీమ్ఇండియా అగౌరవపరిచిందని వ్యాఖ్యానించాడు. సరే, ఓటమి ఆక్రోశంలో అలా చెప్పాడని సర్దుకుపోదామని భావిస్తే.. తీరా, అతడు చేసిన ఓ ఘనకార్యం ఇప్పుడు నెట్టింట తీవ్ర విమర్శలకు దారితీసింది. అలాగే మ్యాచ్ అనంతరం ప్రెజెంటేషన్ కార్యక్రమంలో వ్యవహరించిన తీరూ ట్రోలింగ్‌కు గురైంది.

**చెక్‌ను విసిరేసి..**

ట్రోఫీ ప్రెజెంటేషన్ సమయంలో తొలుత విజేతకు ట్రోఫీ, చెక్ అందజేస్తారు. కానీ, టీమ్ఇండియా తీసుకోలేదు. ఏసీసీ అధ్యక్షుడిగా పాక్‌కు చెందిన మోసిన్ నఖ్వీ ఉండటంతో తిరస్కరించింది. ఆ తర్వాత రన్నరప్ తమ ప్రైజ్‌మనీ చెక్‌ను తీసుకోవాలి. పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా పోడియం మీదకు వచ్చాడు. చెక్ తీసుకొని ఆ తర్వాత అక్కడి కామెంటేటర్‌తో మాట్లాడేందుకు వెళ్లాడు. ఇక్కడే సల్మాన్ అఘా ప్రవర్తించిన తీరు విమర్శలకు గురైంది. సాధారణంగా ఆ డమ్మీ చెక్‌ను తీసుకున్నాక.. పక్కన ఉన్నవారికి లేదా తమతోపాటు తీసుకెళ్లడం చేస్తారు. అలా కుదరకపోతే కనీసం దాన్ని ఓ పక్కన పెడతారు. సల్మాన్ మాత్రం దానిని గిరాటేశాడు. కాస్త దూరంగా విసిరాడు. భారత్ క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించిందని వ్యాఖ్యానించిన సల్మాన్ ఇలా చేయడం సరైందేనా? అనే ప్రశ్నలు తలెత్తాయి.

**సూర్యను కాపీ కొట్టిన సల్మాన్**

ఫైనల్ తర్వాత నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో భారత సారథి సూర్యకుమార్ యాదవ్ (%ాబతీఝునబఝితీ ్ఘఝుజ%) తన మ్యాచుల ఫీజును భారత ఆర్మీకి ఇస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా కూడా అదే బాట పట్టాడు. కానీ, అతడు ఎవరికి ఇచ్చేడనేది తెలిస్తే ఆశ్చర్యం కలగకమానదు. తమ జట్టు మొత్తం మ్యాచ్ ఫీజును 'ఆపరేషన్ సిందూర్'లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఇస్తామని ప్రకటించాడు. 'ఇది కదా పాక్ అసలు రూపం' అని సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. ఆపరేషన్ సిందూర్‌లో మృతి చెందింది ఉగ్రవాదులేనన్న సంగతి ప్రతిఒక్కరికీ తెలుసు. అంటే, ఉగ్రవాదానికి తమ మద్దతు ఉంటుందని ఈ చర్యతో చెప్పినట్లైందని విమర్శలు వస్తున్నాయి. సూపర్ –4లో హారిస్ రవూఫ్ 'ఫ్లైట్' హావభావాలు చేయడంతో మ్యాచ్ ఫీజులో జరిమానా ఎదుర్కొన్నాడు. ఏసీసీ చీఫ్‌గా ఉన్న మోసిన్ నఖ్వీ పాక్ పేసర్ చేష్టలను ఖండించకపోగా.. జరిమానా మొత్తం తన వ్యక్తిగత ఖాతా నుంచి చెల్లిస్తానని చెప్పారు. ఇప్పుడు ఆ జట్టు సారథి ఏకంగా 'ఉగ్రవాద' అనుకూలురకు సొమ్ము ఇస్తాననడం భారత అభిమానుల ఆగ్రహానికి కారణమైంది.

## శర్మ కాదు.. వర్మ

: ఐపీఎల్‌లో ముంబయి తరఫున మెరుపులతో 20 ఏళ్ల వయసులోనే భారత టీ20 జట్టులో చోటు దక్కించుకున్న తిలక్.. ఆరంభం నుంచి నిలకడగా ఆడుతున్నాడు. అయితే జట్టులో స్టార్ ఆటగాళ్ల మధ్య అతడికి రావాల్సినంత గుర్తింపు రాలేదు. మిడిలార్డర్లో ఆడడం కూడా తిలక్ పేరు పెద్దగా చర్చల్లో రాకపోవడానికి కారణం. అయితే నిరుడు దక్షిణాఫ్రికా పర్యటనలో వరుసగా రెండు శతకాలతో సంచలనం రేపాడీ తెలుగు కుర్రాడు. ప్రస్తుత ఆసియా కప్‌లోనూ అతను నిలకడగా రాణించాడు. పాక్‌పై గ్రూప్ దశలో 31 పరుగులు చేసిన తిలక్.. సూపర్–4లో ఆ జట్టుపై 30 పరుగులతో అజేయంగా నిలిచాడు. శ్రీలంకపై చివరి సూపర్–4 మ్యాచ్‌లో 49 పరుగులతో అజేయంగా నిలిచాడు. అయితే ఇవన్నీ ఒకెత్తయితే.. ఫైనల్ ఇన్నింగ్స్ మరో ఎత్తు. ఫైనల్ మ్యాచ్‌లో, చిరకాల ప్రత్యర్థిపై, జట్టు కష్టాల్లో ఉండగా గొప్ప పట్టుదలతో క్రీజులో నిలిచి తిలక్ జట్టును గెలిపించిన తీరు గురించి ఎంత కొనియాడినా తక్కువే. 20 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి జట్టు పూర్తిగా ఆత్మరక్షణలో పడ్డపుడు.. తనపైనే కాక సహచరుడు సంజు మీద కూడా ఒత్తిడి ఎగిరిపోయేలా చేశాడు తిలక్.



2 వికెట్లతో భారత్‌ను గట్టి దెబ్బ తీసిన ఫహీమ్ అష్రాఫ్ బౌలింగ్‌లో 4, 6తో పరిస్థితిని మార్చేశాడు. ఫైన్‌లెగ్‌లో సిక్స్ అయితే కళ్లు చెదిరిపోయేదే. ఈ షాట్‌ను మ్యాచ్‌లో కీలక మలుపుగా చెప్పొచ్చు. ఆ తర్వాత అబ్రార్ బౌలింగ్‌లో మిడ్‌వికెట్‌లో స్వీప్‌తో కొట్టిన ఫ్లాట్ సిక్సర్ కూడా భారత అభిమానులకు చాన్నాళ్లు గుర్తుంటుంది. ఒక భారీ షాట్ ఆడగానే.. మళ్లీ ఆవేశపడకుండా సంయమనంతో సింగిల్స్ తీయడం.. స్ట్రైక్ రొటేట్ చేస్తూ భాగస్వామ్యాలు నిర్మించడం తిలక్ పరిణతికి నిదర్శనం. ఏ దశలోనూ అతను సంయమనం కోల్పోలేదు. ఒక లెక్క ప్రకారం సమయోచితంగా షాట్లు ఆడాడు. అభిషేక్, సూర్య స్లో బంతులకు బోల్తా కొట్టిన నేపథ్యంలో రవూఫ్ 15వ ఓవర్లో తిలక్‌కు కూడా అలాంటి బంతినే సంధించాడు. కానీ అది స్టాండ్స్‌లో తేలింది.



## 'నా పెళ్లి కంటే ముందే నా సోదరుడి నుంచి ఇలాంటి బహుమతి కోరుకున్నా'

ఆసియా కప్ ఫైనల్ ) మినహా టోర్నీ ఆసాంతం అద్భుతంగా ఆడిన భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డు దక్కింది. అతడు 7 మ్యాచుల్లో 314 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తన సోదరుడి నుంచి శతకం చూడాలని ఉందని అభిషేక్ సోదరి కోమల్ శర్మ ఫైనల్‌కు ముందు చెప్పింది. ఆ కోరిక ఈసారి నెరవేరలేదు. అయితేనేం టాప్ స్కోరర్‌గా నిలిచాడు. తన కుమారుడికి వచ్చినందుకు చాలా గర్వంగా ఉందని అభిషేక్ తండ్రి రాజ్‌కుమార్ శర్మ తెలిపారు. కుటుంబంతో కలిసి ఆయన ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తన సోదరుడి నుంచి ఇలాంటి గిఫ్ట్‌ను కోరుకున్నట్లు సోదరి కోమల్ తెలిపారు. అభిషేక్‌కు హవాల్ హెచ్ 9 కారు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గా వరించింది.

"ఈ టోర్నీలో అభిషేక్ ప్రదర్శనపై ఎంతో గర్వంగా ఉన్నాం. అతడికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు రావడం సంతోషంగా ఉంది. ఇది గర్వపడే విషయం. తొలిసారి భారీ టోర్నీలో ఆడుతూ జట్టు కోసం ఇలాంటి ప్రదర్శన చేయడం అద్భుతం. తప్పకుండా ఈ టోర్నీ అతడికి గుర్తుండిపోతుంది. ఈసందర్భంగా టీమ్ఇండియాను అభినందిస్తున్నా. అన్ని మ్యాచుల్లోనూ ఆధిపత్యం ప్రదర్శించింది. ప్రతిఒక్కరూ జట్టు విజయంలో భాగస్వాములయ్యారు. చివరివరకూ ఆసక్తికరంగా సాగిన మ్యాచ్‌లో విజయం సాధించడం బాగుంది" అని రాజ్‌కుమార్ వెల్లడించారు.

**మా ఇంటికి తీసుకెళ్తాం**

"నా సోదరుడు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు నెగ్గడం గర్వకారణం. మేం కారును మా ఇంటికి తీసుకెళ్తాం. నా పెళ్లికి ముందే నా సోదరుడి నుంచి ఇలాంటి గిఫ్ట్ కావాలని ఆశించా. అలాగే జరిగింది. మ్యాచ్ చివరివరకూ వెళ్తే తప్పకుండా మనం విజయం సాధిస్తామని తెలుసు. ప్రతిఒక్కరూ అదరగొట్టారు" అని కోమల్ శర్మ

## మోసిన్ నఖ్వీవి పిల్ల చేష్టలు..
### అతడికి ఆ హక్కు ఎక్కడిది?: బీసీసీఐ కార్యదర్శి

ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ ) వ్యవహారంపై ఇప్పుడు పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. టీమ్ఇండియా ఆసియా కప్‌ను నెగ్గినా సరే ట్రోఫీని మైదానంలో లేకుండా తన హొటల్ రూమ్‌కు తీసుకెళ్లిపోయాడని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వ్యాఖ్యానించారు. ట్రోఫీని తనతోపాటు పట్టుకుపోయారని, అలా చేసే హక్కు అతడికి ఎక్కడిదని ఘాటుగా స్పందించారు. పాకిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో నఖ్వీ చేతులమీదుగా ట్రోఫీని తీసుకోకూడదని భారత్ భావించింది. యూఏఈ బోర్డు వైస్ ప్రెసిడెంట్ ఖలీద్ చేతులమీదుగా తీసుకుంటామని పేర్కొంది. కానీ, నఖ్వీ మాత్రం ట్రోఫీతో పారిపోయాడంటూ బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సంచలన వ్యాఖ్యలు చేశారు.



"ఏసీసీ ఛైర్మన్ నుంచి మేం ట్రోఫీని తీసుకోకూడదని నిర్ణయించాం. పాకిస్థాన్ ప్రభుత్వంలో ఆయన సీనియర్ నాయకుడు. అలాంటప్పుడు ఎందుకు తీసుకుంటాం? వేదిక పంచుకోవడం జరగదు. కానీ, భారత జట్టుకు ట్రోఫీ ఇవ్వకపోవడం సరైంది కాదు. ఆయన చేతులమీదుగా తీసుకోవడం లేదంటే ట్రోఫీ వద్దని కాదు. తనతోపాటు తీసుకెళ్లే హక్కు అతనికి లేదు. ఇదంతా పిల్ల చేష్టల వ్యవహారం. టీమ్ఇండియా ఆడిన తీరు అద్భుతం. కానీ, ఏసీసీ ఛైర్మన్ మాత్రం మనకు ట్రోఫీ ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే కనిపించారు. అందుకే, ట్రోఫీని, మెడల్స్‌ను ఆయన హొటల్ రూమ్‌కు తీసుకెళ్లారు. తప్పకుండా ఈ విషయంపై మేం ఐసీసీకి ఫిర్యాదు చేస్తాం. ట్రోఫీని, మెడల్స్‌ను త్వరలోనే పంపిస్తారని భావిస్తున్నా. ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంపై నిరసన తెలుపుతాం" అని సైకియా స్పష్టంచేశారు.

## ఆసియా కప్ విజేత భారత జట్టుకు రూ.21 కోట్ల నజరానా

పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో టీమ్ఇండియాపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. భారత క్రికెట్ బోర్డు కూడా తమ సంతోషాన్ని ఆటగాళ్లతో పంచుకొనేందుకు కీలక ప్రకటన చేసింది. విజేతగా నిలిచిన భారత జట్టుకు రూ.21 కోట్ల నజరానాను ప్రకటించింది. ఈ మొత్తాన్ని ఆటగాళ్లతో పాటు సహాయక సిబ్బందికి అందించనుంది. ఈమేరకు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.

టైటిల్ నెగ్గినందుకు..ఆసియా కప్ సొంతం చేసుకున్న భారత్‌కు ఏసీసీ రూ.2.65 కోట్లను ప్రైజ్‌మనీగా ఇచ్చింది. రన్నరప్‌గా నిలిచిన పాక్‌కు రూ.66.75 లక్షలు దక్కాయి. గత ఆసియా కప్‌తో పోలిస్తే ఈసారి విజేతకు అదనంగా 50వేల డాలర్లు అదనంగా దక్కింది.



# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి: జాయింట్ కలెక్టర్ అధితి సింగ్




వైయస్సార్ కడప జిల్లా, సెప్టెంబర్ 29(భారత శక్తి ప్రతినిధి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

# హత్య కేసులో నిందితుల అరెస్టు

**రక్తం మార్కులు గల కర్రలు, దుస్తులు, 01 వివో ఫోన్ స్వాధీనం**

**నిందితులు రిమాండ్ కు తరలింపు..**

**డీఎస్పీ రఘు చందర్ వెల్లడి**



జగిత్యాల సెప్టెంబర్ 29(భారత శక్తి ప్రతినిధి)జిల్లాలోని సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో ఈ నెల 27న జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ వెల్లడించారు. సోమవారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్సై గీత లతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన ఎదురుగట్ల సతీష్ (30) తన ఇన్స్టాగ్రామ్ లో ఓ అమ్మాయితో ఉన్న ఫోటోను సోషల్ మీడియా లో షేర్ చేశాడని, సదరు అమ్మాయి తన ప్రియురాలు అని పెట్టారని, వేరే ఎవ్వరూ ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవద్దని అంటూ కామెంట్ వ్రాసి పోస్ట్ చేశాడని,ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు నాథిరి .వినంజీ(22), నాథిరి శాంత(50), నాథిరి. జల(30), ఆగ్రహానికి గురై ఈ నెల 27న ఎదురుగట్ల సతీష్ పై కర్రలతో దాడి చేశారని, ఈ దాడిలో ఎదురుగట్ల సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా, నిందితులు అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. మృతుని తండ్రి ఎదురుగట్ల రాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సోమవారం లేచి పల్లి గ్రామ టి-జంక్షన్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్న క్రమంలో నిందితులను పట్టుకున్నామని డీఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుండి హత్యకు ఉపయోగించిన రక్తం మార్కులు గల కర్రలు, దుస్తులు, 01 వివో ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.హత్య కేసును త్వరగా చేధించి నిందితులను పట్టుకున్న జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, సారంగాపూర్ ఎస్సై గీత, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి....

## ధర్మపురి వద్ద నీటమునిగిన సంతోషిమాత ఆలయం శ్రాద్ధ మండపం

ధర్మపురి సెప్టెంబర్ 29(భారత శక్తి ప్రతినిధి)
ఎగువన మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాలతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ధర్మపురి వద్ద వరద ఉధృతికి సంతోషిమాత ఆలయం, శ్రాద్ధ మండపం నీట మునిగాయి. ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో గోదావరి మహా ఉగ్రరూపం దాల్చింది. దక్షిణ కాశీగా పేరొందిన ధర్మపురి వద్ద గోదావరిలో ఏడు లక్షల పైగా వరద కొనసాగుతుంది. వరద ఉధృతికి గోదావరి తీరంలోని సంతోషిమాత ఆలయంలోకి నీళ్లు చేరాయి. శ్రాద్ధ మండపం పూర్తిగా నీట మునిగింది. వరద పోటెత్తడంతో గోదావరి మాత ఆలయం దాటి దత్తాత్రేయ స్వామి ఆలయం వరకు వరద ప్రవాహం కొనసాగుతుంది. లోతట్టు ప్రాంతాలకు భక్తులు వెళ్లకుండా దత్తాత్రేయ స్వామి ఆలయం వద్ద పోలీసులు భారీకేట్లు ఏర్పాటు చేశారు. అయినా ఉగ్ర గోదావరి నదిలోని వెళ్ళి భక్తులు స్నానాలు ఆచరిస్తున్నారు.
ఉధృతంగా గోదావరి నది ప్రవహించడం ఈ నెలలో ఇది రెండవసారి. ఎగువన కురిసిన భారీ వర్షాలతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి 40 మూడు గేట్లు ఎత్తి ఏడున్నర లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరి వదులుతున్నారు. పైనుంచి ఎంత వరద వస్తే అన్ని నీళ్లను దిగువకు విడుదల చేస్తూ గోదావరి తీర ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు
==========================

# బొల్లిగూడెం బస్తీలో ఘనంగా ఆర్ ఎస్ ఎస్ విజయదశమి ఉత్సవాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 29(భారత శక్తి ప్రతినిది ;రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) బోడుప్పల్ మునిసిపాలిటి పరిధి లోని చెంగిచెర్ల నగరంలోని బొల్లిగూడెం బస్తీ పరిధిలోని లక్ష్మారెడ్డి కాలనీలో ఛత్రపతి శివాజీ శాఖ ఆధ్వర్యంలో, సంఘం స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, విజయదశమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి.. ఈ కార్యక్రమంలో 22 మంది మహిళలు, బాలికలు మరియు 75 మంది పురుషులు పాల్గొనడం విశేషం. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా మోతీలాల్ (డిప్యూటీ స్థపతి, వైటీడీఏ), ముఖ్య వక్తగా పి. రాము యాదవ్ (ఉప్పల్ భాగ్ ఐటీ మిలన్ ప్రముఖ్) హాజరయ్యారు. అలాగే చెంగిచెర్ల నగర సంఘచాలక్ శ్రీ శివతేజ , లక్ష్మారెడ్డి కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి ,సూరజ్ నగర్ కాలని చేర్మెన్ డాక్టర్ మహేశుని లక్ష్మయ్య నేత, చంగిచర్ల సంఘ్ చాల్ శివ తేజ, బొల్లిగూడెం బస్తీ ప్రముఖ్ రుకుం కుమార్ కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.ఈసందర్భంగా పి. రాము యాదవ్ మాట్లాడుతూ విజయదశమి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఇది సంప్రదాయ విలువలను కాపాడటమే కాక సమాజంలో ధైర్యం, సంకల్పబలం పెంపొందించడంలో కీలకమని పేర్కొన్నారు. అలాగే సంఘం నిర్దేశించిన పంచ పరివర్తన ? సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ జాగరణ, పౌర బాధ్యతలు గురించి విశదీకరించారు

# కదం తొక్కిన ఆదివాసులు

భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 29(భారత శక్తి ప్రతినిధి)భద్రాచలంలో ఆదివాసీలు కదం తోక్కారు. .లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని చలో భద్రాచలం పేరిట పిలుపునిచ్చిన ఆదివాసి జేఏసీ సంఘాలు ఆ మేరకు ఈరోజు ధర్మం యుద్ధం పేరిట భద్రాచలం పట్టణం లోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు..ఐతే ఈ సభకు అంచనాలకు మించి ఆదివాసీలు హాజరవడంతో సభా ప్రా?ంగణం కిక్కిరిసి పోయింది. .సుమారు 50 వేలకు పైచిలుకు ఆదివాసికి చెంధిన 9 తెగల ప్రజలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చారు.భద్రాచలం చెరుకున్న ఆదివాసీలు ముందుగా గిరిజన సాంప్రధాయ నృత్యాలతో బ్రిడ్జి సెంటర్ నుంచి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి సభను ప్రారంభిం చారు..పెద్దయెత్తున ఆదివాసీలు పోలోగొన్న ఈ కార్యక్రమంలోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే వందల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు భద్రాద్రి పోలీసులు..ధర్మ యుద్ధం నిర్వహించిన సభకు హాజరైన ఆదివాసీ సంఘాల నాయకులు మరియు అధివాసి మాజీ ఎమ్మెల్యేలు పోల్గొని వారు మాట్లాడుతు......ప్రస్థుతం ఎస్ టి రిజర్వేషన్లు పొందుతున్న బంజారా, లంబాడా, సుగాలీ వర్గాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని...వీరు గిరిజనులు కాదని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వలస వచ్చి ఇక్కడి అసలైన గిరిజనుల హక్కులను కొల్లగొట్టారని ఆరోపిం చారు. అంతకు ముందు వారు బీసీ జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్ లో విలీనమైన సందర్భంలో ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉందని, ఆ సమయంలో లంబాడా, సుగాలీలను ఏపీ ప్రాంతం లో ఎస్టీలుగా గుర్తించారని తెలిపారు. కానీ హైదరాబాద్ స్టేట్లో కాదని స్పష్టం చేశారు. తర్వాతి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆ మూడు వర్గాలను ఎస్టీ జాబితాలో చేర్చిందని వివరించారు. ఇప్పుడు మళ్లీ తెలంగాణ, ఏపీలు రెండు రాష్ట్రాలుగా విడిపోయినందున తెలంగాణలోని బంజారా, లంబాడా, సుగాలీలను తిరిగి బీసీ జాబితాలో చేర్చేలా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని వారు కోరారు..

# లాఫ్టర్ యోగ (నవ్వు యోగ) ఒత్తిడిని తగ్గించే దివ్య ఔషధం

**(నవ్వుదాం నవిద్దాం నవ్వులను పంచుదాం)**

**"నవ్వుకుండా ఒక రోజు ఉండం అంటే ఆ రోజు వృధా అయినట్లే ": చార్లీ చాప్లిన్**

నవ్వవయ్యా బాబు నీ సొమ్మేం పోతుంది అని ఓ పాటుంది. అవును నవ్వితే మన సొమ్ము పోదుగా ఒక చిరునవ్వుతో యుద్ధాలెన్నో ఆపేయ్యచ్చు అని కవి అంటాడు .
నవ్వండి నవ్వించండి నవ్వుల పాలు కాకుండి. 'నవ్వడం ఒక యోగం నవ్వకపోవడం రోగం" అన్నాడో కవి. ప్రతి ఏటా మే మొదటి ఆదివారం రోజు ప్రపంచ నవ్వుల దినోత్సవం జరుపుకుంటూరు. భారత దేశంలో ము%శీ%బై నగరానికి చెందిన డాక్టర్ మధన్ కటారియా నవ్వుల దినోత్సవ సృష్టి కర్త.భారత దేశం ప్రపంచానికి యోగ 'ఆయుర్వేదం మాత్రమే కాకుండా ప్రపంచానికి నవ్వుల దినోత్సవాన్ని అందించిన ఖ్యాతి దక్కడం గర్వకారణం. ఒక రోజు డాక్టర్ కటారియా ఉదయం వాకింగ్ కు వెళ్లి జనాన్ని పోగుచేసి జోకులు చెపుతూ 30 నిమిషాలు నవ్వించారు.1955 మార్చి 13 న లాఫింగ్ క్లబ్ ఏర్పాటు చేశాడు. ప్రపంచమంతటా నవ్వుల యోగ ఉద్యమం విస్తరించి 105 దేశాల్లో వేలాది లాఫ్టర్ క్లబ్బులు ఏర్పడ్డాయి.ప్రపంచ వ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు 'యోగ కేంద్రాలు నవ్వుల ఉద్యమాన్ని నిర్వహిస్తూ ప్రపంచ మానవాళి మధ్య స్నేహం' సౌభ్రాతృత్వం' సౌహార్ధత శాంతి 'చైతన్యం పెంపొందించడానికి నవ్వుల దినోత్సవాన్ని జరపడం గమనార్హం ..నవ్వు వల్ల వ్యక్తులు తమను తాము మార్చుకోవడానికి అప్రమత్తంగా ఉండడానికి 'కోపాన్ని వదిలించుకోవడానికి త్వరగ క్షమించడానికి సహాయపడుతుంది. నవ్వు ప్రపంచంలో మానవాళి మధ్య మెరుగైన సంబంధాలు
శాంతి యుత సానుకూల దృక్పథం ఏర్పడడానికి శక్తి వ%శీ%తమైన సాధనం . నవ్వు వ్యక్తి యొక్క ముఖ కవళికల మీద మానసిక భావోద్వేగాల పై ప్రభావం చూపుతుందనే ఉద్దేశ్యం తో మధన్ కటారియా నవ్వుల ఉద్యమాన్ని ప్రారంభించాడు.
" ఎవరూ నవ్వుతూ చనిపోవడం నేను చూడలేదు కాని లక్షలాది మంది నవ్వక పోవడం వల్ల చనిపోతున్నారని నాకు తెలుసు " "డాక్టర్ మధన్ కటారియా అన్న వాఖ్య లాఫ్టర్ యోగ( నవ్వు యోగ) పట్ల మేలుకొలుపు కావాలి. నవ్వు మానవునికి ప్రకృతి ఇచ్చిన గొప్ప వరం. నవ్వు యోగ మానసిక ఆరోగ్య సంరక్షణకు ఆహ్లాదానికి స్వత సిద్ధ శక్తి .నవ్వు మానసిక ఆనందం కల్గించే సాధనం. నవ్వు శరీరానికి మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ అందించే ఒక ఏరోబిక్ వ్యాయామం వంటిది.లాఫ్టర్ యోగ (నవ్వు )యోగ భౌతిక మానసిక మరియు భావోద్వేగ ఒత్తిడి తగ్గించే వ్యాయామం.
నవ్వు ఒత్తిడి నిరాశ నిస్పృహల ను దూరం చేసి అహల్లాదానికి ఆనందానికి చేరువచేస్తుంది.
మనిషినీ ఆనందం ఆశ్చర్యం చుట్టు ముట్టినపుడు ఎక్కువగా నవ్వుతాడు .నవ్వు మానవుల ఆయుస్సును పెంచుతుందని వైద్య ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి.

**లాఫ్టర్ యోగ (నవ్వు యోగ) ప్రయోజనాలు**

లాఫ్టర్ యోగ (నవ్వు యోగ )ద్వారా అనేక ప్రయోజనాలు గలవు.నవ్వు మంచి మూడ్ కు సాధనం .మనిషి మూడ్ మీద జీవితం వ్యాపారం సామాజిక సంబంధాలు ఆధారపడి ఉంటాయి. మూడ్ మంచిగా వుంటే అన్ని విషయాల.మీద శ్రద్ధ ను కేంద్రీకరిస్తారు. అనుకున్న కార్యాలు సాధించి విజయం సాధిస్తారు.నవ్వడం వల్ల మెదడు కణాల నుండి ఎండార్ఫిన్ అనే నిర్దిష్ట రసాయనాలు రిలీజ్ అయ్యి మూడ్ మారటానికి తోడ్పడతాయి.రోజంత హాయిగా హుషారుగ ఉల్లాసం ఉత్సాహం ఉప్పొంగి సంతోషంగా వుండి ఉత్పాదక శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి.

**నవ్వు ఆరోగ్య ప్రయోజనాలు**

నవ్వు యోగ తో ఆరోగ్య%శీ% సిద్ధిస్తుంది ఒత్తిడి తగ్గును ఏక కాలంలో భౌతిక మానసిక భావోద్వేగాలను ఒత్తడి ని తగ్గిస్తుంది.నవ్వితే కోపం భయం అసూయ ఆందోళన ద్వేషం ఒత్తిడి మాయమైపోతుంది.
నవ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలవు నవ్వు యోగ రోగనిరోధక శక్తిని పెంచి ఆరోగ్య%శీ%గా జీవితాన్ని గడుపటానికి ఖర్చు లేని గొప్ప పెట్టుబడి నవ్వు .నవ్వితే రక్త ప్రసరణ సక్రమంగా పెరిగి ఊపిరి తిత్తులకు ఆరోగ్యం సిద్ధిస్తుంది. నవ్వు అధిక రక్త పోటు తగ్గించడానికి దివ్య ఔషధం.ప్రతి రోజూ 10 నుండి 15 నిమిషాలు నవ్వితే 40 కాలరీలు ఖర్చు అవుతాయి.
రక్త పోటు గుండె వ్యాధులు మధుమేహం రాకుండా నిరోధిస్తుంది నిరాశ' ఆర్థరైటిస్ అలర్జీలు ' ఆస్తమా 'బ్రాంకైటిస్ వెన్ను నొప్పి 'తల నొప్పి 'ఋతు సంబంధ లోపాలు 'క్యాన్సర్ ఇతర వ్యాధులు నయం చేయటంలో నవ్వు గొప్ప ఆరోగ్య సాధనంగా ఉపయోగపడుతుంది.

**నవ్వు గొప్ప ఔషధంలి .లిజెస్సీ డైలాన్**

జీవితంలో ప్రేమ మరియు నవ్వును మేల్కొలిపినపుడు మనసులో భయం ఆందోళన దూరమవుతుంది.సంతోషమైన ఆత్మ మానవ అనుభవంలో ప్రతి అంశాన్ని వైద్యంగా నవ్వు గొప్ప ఔషధంగా మారుతుంది. బిలిజెస్సీ డైలాన్లి
లినవ్వు ఉత్తమ జీవన ప్రమాణ సాధనంలి నవ్వు. నవ్వడం వల్ల జ్ఞాపక శక్తి 'సృజన శక్తి 'పాజిటివ్ నెస్ 'ప్రాణవాయువు సరఫరా పెరిగి మానసిక దృఢత్వం ఏర్పడుతుంది.

**నవ్వు మెరుగైన సంబంధాలు**

నవ్వడం వల్ల ఉత్తమ ప్రజా సంబంధాలు ఏర్పడతాయి. అభిమానులు పెరుగుతారు. బాధలు స్నేహితులతో షేర్ చేసుకొని ఆరోగ్యానికి కావలసిన కేర్ దొరుకుతుంది. నవ్వడం వల్ల మనుషుల మధ్య అడ్డుగోడలు తొలిగి పోతాయి నవ్వుఆనందానికి ఆందానికి సూచిక నవ్వు ప్రపంచ భాష నవ్వు ద్వారా విశ్వ శాంతిని పెంపొందించ వచ్చునని నవ్వుల దినోత్సవం తెలియ చేస్తుంది. నవ్వు వల్ల వ్యక్తులతో కనెక్ట్ కావచ్చు సానుకూల దృక్పథ%శీ% పెరుగుతుంది. అధిక నవ్వుతో అధిక స్నేహితులను సంపాదించుకోవచ్చు. నవ్వుతో స్నేహ సౌభాగ్యం మై వర్ధిల్లి సంతోష సంబరాలు వికసించి ఆయు: ప్రమాణం పెరుగు తుంది.

**నవ్వు లాఫ్టర్ కామెడీ ఆత్మకు ఔషధంలి లిహియమ్ అబ్బాస్**

నవ్వు అనేది దైనందిన జీవితంలో కలిగే భాధల వల్ల కలిగే ఒత్తిడిని.వదిలించుకోవడానికి ఒకమార్గం కామెడీ అనేది ఒక విధంగా మీ ఆత్మకు ఔషధం లాంటిది " "హియమ్ అబ్బాస్"

**ప్రతికూల పరిస్థితుల్లో ఆప్త బ%శీ%ధువు నవ్వు**

మనిషికి ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పుడు సవాళ్లు ఎదుర్కోవడానికి నవ్వు సానుకూల దృక్పథం సృష్టించడానికి నవ్వు ఉపయోగ పడుతుంది. కష్ట కాలములో ఏర్పడే సమస్యల పరిష్కారానికి కావలసిన విశ్వాసాన్ని ఆశావాద దృక్పథాన్ని కలిగిస్తుంది.లినాడు నవ్వడం నాలుగు విధాల. చేటు నేడు పలు విధాల.మేలులి అని వైధ్య ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి.
నవ్వు ఒక యోగం నవ్వక పోవడం రోగం కరోనా మహమ్మారికి విరుగుడు మనోల్లాసానికి ప్రకృతి సిద్ధ ఔషధం నవ్వు అని నమ్మాం
నవ్వుల పంటలు లేని జీవితం నరక%శీ% తో సమానం.

**ప్రపంచం బి నవ్వుల దినోత్సవం**

నవ్వుల దినోత్సవం ప్రపంచ దేశాలలో విస్తరించింది .భారత దేశం వెలుపల జనవరి 9 వ తేదీన డెన్మార్క్ రాజధాని కోపెన్ హగ్గన్ లో 25 వేల మందినవ్వుల దినోత్సవానికి హాజరయ్యారు.
2004 మే 2వ తేదీ నాడు స్విజ్జర్లండ్ రాజదాని నగరములో నవ్వుల దినోత్సవం నిర్వహించారు ఆ దేశ పార్లమెంట్ చుట్టూ నవ్వుతూ ప్రధక్షణలు చేయడం చరిత్ర లో మరచిపోని సంఘటన. ప్రజలలో రాజకీయ నాయకులలో ఆరోగ్యకరమైన హాస్యం పట్ల అభిరుచి పెరిగితే ప్రజాస్వామ్యంలో తిట్ల తీవ్రత తగ్గి ఆరోగ్య కరమైన నిర్మాణాత్మక విమర్శలతో ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమోతుందని నవ్వుల ఉద్యమ నిర్వాహకులు అభిప్రాయ పడుతున్నారు.

**పాఠ్యాంశంగా లాఫ్టర్ యోగ( నవ్వు యోగ)**

పాటశాల కళాశాల స్థాయిలో నవ్వుల యోగ ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టి విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి తగ్గించి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విద్యా ప్రణాళికలు రూపొందించే కార్యాచరణకు ప్రభుత్వాలు పూనుకోవాలి.

**నవ్వు జీవనశైలిలో భాగం కావాలి**

**( నవ్వు సామాజిక ఉద్యమంగా కొనసాగాలి)**

ప్రభుత్వం పౌరసమాజం 'మహిళా యువజన ' స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా సంస్థలు ధార్మిక సంస్థలు ఎన్ "ఎన్' ఎస్ ఎన్' సి' సి గ్రామాలలో అంగన్వాడీ కార్యకర్తలు పొదుపు సంఘాల తల్లుల సంఘాలు' కుటుంబాలు నవ్వుల ఉద్యమ%శీ% ముందుకు సాగడానికి ఉద్యుక్తులై నవ్వుల పువ్వుల పంటలు పండించి నవ్వుతూ నవ్విస్తూ నవ్వులను పంచుతూ నవ్వులతో సంతోషకరమైన జీవితానికి నాంది పలుకుదాం. దైనందిన జీవితంలో నవ్వును జీవన శైలిలో భాగం చేసుకొని ఒత్తిడిని ఓడిద్దాం ఆరోగ్యకర ఆనంద భారత్ ను నిర్మిద్దాం.



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్9440245771

# వరల్డ్ హార్ట్ డే 3 కే రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, సెప్టెంబర్ 29 (భారత శక్తి): వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సోమవారం ఓజోన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 3 కే వాక్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజు వ్యాయాయం చేయండి, గుండెను కాపాడుకోవాలని తెలిపారు. ఇటీవల కాలంలో చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గుండెపోటు రావడం జరుగుతుంది. రక్తపోటు,షుగర్ కొలెస్ట్రాలు సాధారణ మోతాదులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ గా నియామకమైనా రవితేజ



కామారెడ్డి జిల్లా,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 29: టిజీపిఎస్సి గ్రూప్-1 లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన కామారెడ్డి జిల్లాలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ గా నియామకమైనా రవితేజ సోమవారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం.హరిత

### శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 29 (భారత శక్తి) : జిల్లా కలెక్టర్ గా ఎం.హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా, అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం.హరిత బాధ్యతలు స్వీకరించారు.అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు,అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ ఎమ్.హరితని మర్యాదపూర్వకంగా కలిసిన రాజన్న ఆలయ ఈవో



వేములవాడ,సెప్టెంబర్ 29 (భారత శక్తి) : రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.హరిత ని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈ.వో ఎల్. రమాదేవి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవో పూల మొక్కతో శుభాకాంక్షలు తెలిపి, ఆలయం తరపున శాలువాతో సత్కరించారు.ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేసి స్వామివారి ప్రసాదాన్ని కలెక్టర్ కి అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై, ప్రస్తుత పనుల పురోగతిపై ఆరా తీశారు.

# హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తిని కలిసిన బార్ కార్యవర్గం



వేములవాడ,సెప్టెంబర్ 29 (భారత శక్తి): దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ దర్శనానికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తిని సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో బార్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, గుజే మనోహర్,కనికరపు శ్రీనివాస్, గుడిపల్లి మహేష్ తదితరులున్నారు.

# సినిమా స్టైల్ లో దారి దోపిడి

సంగారెడ్డి సెప్టెంబర్ 29 (భారత శక్తి): కొండాపూర్ (మం) మల్కాపూర్ చింతల్ వద్ద జాతీయ రహదరి 65 పై సినిమా స్టైల్లో జరిగిన దారి దోపిడీ జరిగింది. సిమెంట్ లోడుతో సదాశివపేట వైపు నుంచి వస్తున్న లారీని ఆపి డ్రైవర్ పై దాడి చేసారు. తల్వార్లతో డ్రైవర్ పై దాడి చేసి అతడి వద్ద ఉన్న డబ్బులు గుంజుకున్నారు. తీవ్ర గాయాలతో డ్రైవర్ తప్పించుకుని వస్తుండగా లారీ అదుపుతప్పి డివైడర్ ఎక్కింది. పోలీసులు డ్రైవర్ ని ఆస్పత్రికి తరలించారు. దారి దోపిడీకి పాల్పడ్డ దొంగలను హైదరాబాద్ కూకట్ పల్లిలో పట్టుకున్నట్టు సమాచారం

# వరద ముప్పును తప్పించండి

### నాలాల ఆక్రమణలు తొలగించాలంటూ విజ్ఞప్తులు

## హైడ్రా ప్రజావాణికి 29 ఫిర్యాదులు




హైదరాబాద్, సెప్టెంబరు 29 (భారత శక్తి): వర్షాలు కొనసాగుతున్న వేళ నాలాల ఆక్రమణలపైనా అదే స్థాయిలో ఫిర్యాదులందుతున్నాయి. నగరం నలుమూలల నుంచి ఇవే ఫిర్యాదులందుతున్నాయి. ఆక్రమణలతో మా కాలనీలు, నివాస ప్రాంతాలను వరద ముంచెత్తుతోందని పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.నాలాలను ఆక్రమించి ప్రవాహ వేగాన్ని తగ్గిస్తున్నారని.. దీంతో వరద పోటెత్తుతోందని పలువురు వాపోయారు. ఓపెన్ నాలాలను మూసేయడంతో కూడా సిల్ట్ రిమూవల్ సరిగా సాగడంలేదని పలువురు ఫిర్యాదు చేశారు.సోమవారం హైడ్రా ప్రజావాణికి వచ్చిన 29 ఫిర్యాదుల్లో అధిక మొత్తం నాలాల ఆక్రమణల పైనే ఉన్నాయి. వీటి తర్వాత స్థానం రహదారుల ఆక్రమణలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ ఫిర్యాదులను హైడ్రా అదనపు కమిషనర్ ఎన్. అశోక్‌కుమార్ పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను అధికారులకు అప్పగించారు.

ఫిర్యాదులు ఇలా...

బేగంపేటలోని మెథడిస్ట్ కాలనీని వరద ముంచెత్తుతోందని ఆ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వర్షం వస్తే చాలు పై నుంచి బేగంపేట రైల్వే స్టేషన్, కంట్రీక్లబ్, కుందన్‌బాగ్ మీదుగా వచ్చిన వరద మా కాలనీలో నిలిచిపోతోందని వాపోయారు. ఎన్ని సార్లు అన్ని విభాగాలకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయిందని..తమ కాలనీ నుంచి ధారాలంగా వెళ్లే వరదకు అడ్డుకట్టలా నిర్మాణాలు జరగడంతోనే తమకు ఈ సమస్య తలెత్తుతోందని పేర్కొన్నారు. 660 ఇళ్ల వారితో పాటు చుట్టుపక్కల ఉన్న అపార్టుమెంట్ వాసులు కూడా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే వరద సాఫీగా వెళ్లేలా చూడాలని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని జోడిమెట్ల క్రాస్ రోడ్స్ వద్ద ఉన్న నాలాను మేధా సెర్వో డ్రైవ్స్ కంపెనీకి చెందిన వారు ఆక్రమించడంతో వరద రహదారులను ముంచెత్తుతోందని.. వాహన రాకపోకలకు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని హిగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాలనీలలో మురుగు నీరు నిలిచిపోయి.. రోజుల తరబడి ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. రంగారెడ్డి జిల్లా జల్పల్లి మున్సిపాలిటీ, ఎర్రకుంట మస్జిద్-ఏ-కుబా పరిసరాల్లోని నాలాను అక్రమంగా మూసి వేశారని స్థానికులు ఫిర్యాదు చేశారు.అసలు 20 అడుగుల వెడల్పుతో ఉన్న నాలాను సమీప ప్రాపర్టీ యజమాని తన ఇష్టప్రకారం కేవలం 3 అడుగుల ఆర్సీసీ పైప్ వేసి మూసివేశారని దీంతో వర్షాకాలంలో నీరు నిలిచిపోతూ మజీద్ లోపలకే మురుగు నీరు ప్రవహిస్తోందని అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు.సమీప నివాస ప్రాంతాల్లో కూడా మురుగు నీరు నిలిచిపోయి నానా అవస్థలు పడుతున్నామని పలువురు ఫిర్యాదులో పేర్కొన్నారు.శేరిలింగంపల్లి మండలం, చందానగర్ సర్వే నంబర్ 366, 367లో మొత్తం 2470 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న పార్కు స్థలాన్ని స్థానిక భూకబ్జాదారులు ఆక్రమించేశారని ఇంజినీర్స్ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. షెడ్లు వేసి సర్వీసింగ్ సెంటర్లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.సమీపంలోని 3 వేల కుటుంబాలకు పార్క్ సౌకర్యం అందడంలేదని వాపోయారు. వ్యాపార కార్యక్రమాలను చేపట్టిన వారి షెడ్డులను తొలగించి పార్కును కాపాడాలంటూ ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు.

# గుండె దినోత్సవం సందర్భంగా బాలాజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

- రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి
- జిల్లా ఎస్పీపరితోష్ పంకజ్

సంగారెడ్డి, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 29: ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి సంగారెడ్డి బాలాజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పోతిరెడ్డి పల్లి చౌరస్తా నుండి సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ గుండె ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ మనిషి పుట్టినప్పటి నుండి విరామం లేకుండా నిరంతరం పనిచేసే అవయవం గుండె అని, గుండె ను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. మన వృత్తి జీవనంలో - ముఖ్యంగా పోలీస్ విధుల్లో %- % పని ఒత్తిడి ఎక్కువ, అనియమిత జీవనశైలి, ఆహారపు అలవాట్లు ఇవన్నీ గుండె సంబంధిత వ్యాధులకు దారితీసే అవకాశాలు ఉంటాయి. అందుకే శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించడం అత్యంత అవసరం అని, మనం రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండటం నిజమైన సంపద అని ఎస్పీ గారు అన్నారు.సీపీఆర్ పట్లల ప్రజలందరూ అవగాహన కలిగి, అత్యవసర సమయాలలో సరైన పద్ధతిలో సీపీఆర్ చేయడం వలన హార్ట్ ఎటాక్ నుండి బయట పడవచ్చు అన్నారు. సీపీఆర్ గుదయించి సిబ్బందికి కూడా మరింతగా అవగాహన కల్పించడం జరుగుతుందని, అన్నారు.



ఆరోగ్యకరమైన హృదయం ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితం ఉంటుంది. ఆరోగ్యకరమైన జీవితం ఉంటేనే సంతోషకరమైన కుటుంబం, శక్తివంతమైన సమాజం ఉంటుంది.ఈ కార్యక్రమంలో బాలాజీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్, అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, బాలాజీ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండవసారి బండారి నరేందర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా,(భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్ 29: భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామారెడ్డి పట్టణం లింగాపూర్ గ్రామానికి చెందిన బండారి నరేందర్ రెడ్డి రెండవ సారి నియామకం కావడం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఏర్పాటు చేసిన నూతన బీజేపీ జిల్లా పదాధికారుల కమిటీలో నరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా చోటు దక్కింది.

విద్యార్థి దశ నుండి జాతీయవాద ఉద్యమాలలో పాల్గొంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న నరేందర్ రెడ్డి ఎమ్ సి ఐ ఎమ్, ఎమ్ ఎస్ డబ్ల్యూ చదివి విద్యార్థి దశలో ఎబివిపి కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యక్ష్యుడిగా, కామారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కో కన్వీనర్, కన్వీనర్ గా పని చేసి ఎబివిపి రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా, సీతాఫల్ మండి భాగ్ కన్వీనర్ గా, పాతబస్తీ జోనల్ ఇంచార్జి గా పని చేసి అనంతరం బిఎమ్ఎస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శిగా పని చేసి, బిజెవైఎమ్ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేసి గత బీజేపీ జిల్లా కార్యవర్గంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేయటం జరిగింది.

ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తన పై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యత ఇచ్చినందుకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులుకి ధన్యవాదాలు తెలిపారు. తనకి సాధ్యమైనంత వరకు భారతీయ జనతా పార్టీ ఉన్నతికి పాల్పడుతూ, జాతీయవాద సిద్ధాంతాన్ని విసృతం చేయటానికి తగిన సమయం ఇస్తానని అన్నారు.

# యువతకు శాపం యువ వికాస పథకం..

మొదటి పేజీ తరువాయి
( స్పెషల్ కరస్పాండెంట్ )
హైదరాబాద్, సెప్టెంబర్ 29 ( భారత శక్తి ) :
"యువ వికాస పథకం" అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత శక్తిని సరైన దిశలో నడిపించేందుకు ప్రారంభించిన ఒక ముఖ్యమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమం. ఈ పథకం లక్ష్యం యువతకు విద్య, ఉద్యోగం, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, సామాజిక చైతన్యం వంటి రంగాల్లో సమగ్ర సహాయం అందించడం.

ఈ పథకం ద్వారా తెలంగాణ యువతను ఉద్యోగావకాశాలకు సిద్ధం చేయడం ఒకటైతే.. నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించడం
గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతలో సాంకేతిక అవగాహన పెంపొందించడం..సామాజిక సేవ, నాయకత్వం, పౌర బాధ్యత వంటి విలువలను బోధించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం..
ఇక స్టార్టప్‌లు, ఆవిష్కరణల దిశగా యువతను ప్రోత్సహించడం

> గత పదేళ్ల బీ.ఆర్.ఎస్. హయాంలో యువత పూర్తిగా నిర్వీర్యమై పోయింది అన్నది నిర్వివాదాంశం.. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న గొప్ప నినాదంతో మొదలైన తెలంగాణ ఉద్యమం ఉదృతంగా మారి, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ సోనియా గాంధీ. నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు జరిగింది.. తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ఆతరువాత జరిగిన పరిణామాలు మనం చూశాం.. దాని గురించి చెప్పుకోవాల్సిన అవసరం లేదు.. మరీ ముఖ్యంగా అవినీతి కుటుంబపాలనతో ప్రభుత్వం భ్రష్టుపట్టిపోయింది.. మరీ ముఖ్యంగా యువత పూర్తిగా నిర్వీర్యమైపోయింది.. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ లేవు.. నియామకాలు లేవు.. నిరుద్యోగ సమస్య ప్రభలిపోయింది.. ఆత్మహత్యలు పెరిగిపోయాయి.. కాగా డైనమిక్ యువ లీడర్ రేవంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కొన్ని మంచి కార్యక్రమాలు తీసుకురావడం జరిగింది.. యువతకోసం.. యువ వికాసపథకం తీసుకురావడం జరిగింది.. కానీ ఈ పథకం అనుకున్నంత ఫలితం తీసుకురాలేకపోయింది.. ఇందులో కూడా అవినీతి చోటుచేసుకోవడం దురదృష్టం..




నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు :
ఐటీ, డిజిటల్ మార్కెటింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, హెల్త్‌కేర్, బ్యాంకింగ్ వంటి రంగాల్లో ఉచిత శిక్షణ
ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు జారీ చేయడం..
యువతకు ఉద్యోగ అవకాశాలపై సమాచారం అందించడం.. ఇంటర్వ్యూ నైపుణ్యాలు, రిజ్యూమ్ తయారీ, కెరీర్ కౌన్సెలింగ్ ఇవ్వడం..
స్వయం ఉపాధి కోసం సహాయ సహకారాలు..: చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌ల కోసం రుణ సబ్సిడీలు ఇప్పించడం.. మార్కెట్ లింకేజీ, మెంటర్‌షిప్ సపోర్ట్ అందించడం..
అదే విధంగా..సామాజిక బాధ్యత, పౌర చైతన్యం, నాయకత్వ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం.. వాలంటీర్ ప్రోగ్రామ్‌లు, పబ్లిక్ ప్రాజెక్టుల్లో పాల్గొనడం..
ఈ పథకం కోసం అర్హతలు
తెలంగాణ రాష్ట్రానికి చెందిన యువకులు/యువతులు.. వయస్సు సాధారణంగా 18 %-% 35 సంవత్సరాలు..
కనీస విద్యార్హత: 10వ తరగతి లేదా అంతకంటే పై స్థాయి..

దరఖాస్తు విధానం:
అధికారిక వెబ్‌సైట్ లేదా జిల్లా యువ అభివృద్ధి కార్యాలయాల ద్వారా ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ దరఖాస్తు..
ఆధార్, విద్య సర్టిఫికెట్లు, చిరునామా రుజువు, ఫోటో.. జతచేయాల్సి వుంటుంది..
ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేస్తారు..
ఉద్యోగ / వ్యాపార అవకాశాలు కల్పిస్తారు..
ప్రభుత్వం, ప్రైవేట్ కంపెనీలతో కలిపి ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పిస్తారు.. ఆత్మవిశ్వాసం, నాయకత్వ నైపుణ్యాల పెంపు చేస్తారు...
ఇంతవరకు బాగానే ఉంది.. ఇప్పటికే కొన్నివేలమంది ఈ పథకం కోసం దరఖాస్తులు చేసుకొని ఉన్నారు.. కానీ కొన్ని నిబంధనలు దరఖాస్తుదారులు అయోమయానికి గురిచేశాయి.. రుణాలు ఇచ్చే బ్యాంకులు కొన్ని నిబంధనలు విధించడంతో చాలామంది ఒత్తిడికి గురైపోయారు.. సిబిల్ స్కోర్ ఆధారంగా రుణాలు ఇవ్వాలని బ్యాంకులు నిర్ణయించడంతో నివ్వెరపోయారు.. కాగా ఈ సమస్యను గమనించిన బట్టి విక్రమార్క లాంటి మంత్రులు బ్యాంకర్లతో చర్చలు జరిపి ఆ నిబంధనలను తీసివేయించారు.. ఇది కొంత ఉపశమనం కలిగించింది..
అయితే దరఖాస్తుదారుల్లో చాలామందిని తగు సంబంధించిన వారిని కొంతమంది రాజకీయనాయకులు రికమెండ్ చేస్తుండటంతో అర్హులైనవారికి అన్యాయం జరిగే పరిస్థితులు నెలకొన్నాయి.. అలాగే ఈ పథకం ఇప్పిస్తామని డబ్బులు గుంజే బ్యాచ్ లు పుట్టుకొచ్చాయి.. దీంతో చాలామంది మోసపోయి డబ్బులుపోగొట్టున్న సంఘటనలు అనేకం జరిగాయి..
ఇవన్నీ ఒక ఎత్తు అయితే అసలు ఈ పథకం కార్యరూపం దాల్చని వ్యవహారాలు ఎన్నో వెలుగుచూశాయి.. అసలు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందా..? లేదా..? అన్న అనుమానాలు సైతం నెలకొన్నాయి.. అలాగే ఈ పథకం వస్తుందనే ఆశతో ఎంతోమంది సమయాన్ని, వయసును వృథా చేసుకుంటున్నారు..
ఈ పథకం ఈ స్థాయిలో ఉంది.. ఎప్పటికీ అమలవుతుంది..? అసలు అమలవుతుందా..? లేదా..? అన్న ప్రశ్నలకు రేవంత్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ" డిమాండ్ చేస్తోంది..




## గిన్నిస్ రికార్డులో 'మన బతుకమ్మ కార్నివాల్'

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: , సెప్టెంబర్ 29 ( భారత శక్తి ) :
దసరా ఉత్సవాల్లో భాగంగా నగరంలో నిర్వహించిన ఓ బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించింది. సరూర్‌నగర్ స్టేడియంలో



ఈరోజ(సెప్టెంబర్ 29) నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్‌లో చోటు దక్కించుకుంది. 64 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన ఈ బతుకమ్మ చుట్టూలయ బద్ధంగా ఆడిన నృత్యం గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది.
బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.., ఒక్కేసి పువ్వేసి సందమామా.. చిత్తూచిత్తూల బొమ్మ.. శివుని ముద్దుల గు మ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడలోనా'అంటూ బతుకమ్మ పాటలతో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం మార్మోగింది.. బంతి, చేమంతి, గునుగు, గులాబీ, తంగేడు, గడ్డిపువ్వు వంటి తీరొక్క పూలతో తయారు చేసిన బతుకమ్మలు దర్శనమిచ్చాయి.. ఒకే వేదికపై సుమారు దివేల మంది మహిళలు బతుకమ్మ ఆడిపాడి కనువిందు చేశరు. మన బతుకమ్మ కార్నివాల్ పేరుతో ఈ వేడుక నిర్వహించారు. ఈ వేడుక అతిపెద్ద జానపద నృత్యంగా గిన్నిస్‌లో రికార్డుల్లోకి ఎక్కడం విశేషం. నవరాత్రి వేడుకల్లో భాగంగా తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సరూర్‌నగర్ వేదికగా ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డు ఈవెంట్‌కు భారీ ఏర్పాట్లు చేశారు. ఇండోర్ సహా అవుట్ డోర్ స్టేడియాల్లో 64 అడుగుల ఎత్తు బతుకమ్మను ఏర్పాటు చేశారు.
గ్రేటర్ జిల్లాలు సహా సరిహద్దు జిల్లాల నుంచి 200 బస్సుల్లో మహిళలను ఆదివారం ఉదయమే స్టేడియానికి రప్పించి, ఆయా పాటలకు శిక్షణ ఇప్పించారు. వేడుకలో భాగంగా పాడే పాటలు, ప్రదర్శనలపై ముందే రిహార్సల్స్ చేశారు.




మొదటి పేజీ తరువాయి
ఇందుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ ముఠా పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు రూ.3,700 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. దీనివల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు.
"టెలిగ్రామ్ ఛానల్స్, టొరెంట్స్ ద్వారా సినిమాల పైరసీ జరుగుతోంది. కొత్తగా ఎంవో విధానంలోనూ చేస్తున్నారు. థియేటర్‌కు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి పైరసీకి పాల్పడుతున్నారు. అందరూ విస్తుపోయేలా డిజిటల్ శాటిలైట్‌ను కూడా హ్యాక్ చేసి పైరసీ చేస్తున్నారు. పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేసి బెట్టింగ్, గేమింగ్ యాప్ ప్రకటనల ద్వారా ఆదాయం పొందుతున్నారు. 'సింగిల్', 'హిట్' సినిమాల పైరసీ జరిగినప్పుడు మాకు ఫిర్యాదులు అందాయి. పైరసీ కేసులో జానా కిరణ్‌కుమార్ అనే వ్యక్తి ప్రధాన నిందితుడు. సినిమాకు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి టెలిగ్రామ్ ఛానల్ ద్వారా మరొకరికి పంపించాడు.
హైఎండ్ కెమెరా ఉన్న సెల్‌ఫోన్‌తో నిందితులు సినిమాను రికార్డింగ్ చేస్తారు. సెల్‌ఫోన్లను జేబులో గానీ, పాప్‌కార్న్ డబ్బాలో గానీ పెడతారు. కిరణ్ ముఠా ప్రత్యేకమైన యాప్ ద్వారా సినిమాలను పైరసీ చేసింది. రికార్డింగ్ చేస్తున్నప్పుడు సెల్‌ఫోన్ స్క్రీన్‌లైట్ కూడా ఆఫ్‌లో ఉంటుంది. దీంతో ఎవరికీ అనుమానం రాదు. ఇతర భాషల చిత్రాలను రికార్డింగ్ చేసేందుకు ఏజెంట్లు కూడా ఉన్నారు. సినిమా పైరసీలకు నెదర్లాండ్స్‌కు చెందిన ఐపీ అడ్రస్ వాడుతున్నారు. ఈ ముఠాను పట్టుకునేందుకు అత్యాధునిక టెక్నాలజీని వినియోగించాం. పోలీసులు ఎప్పటికీ పట్టుకోలేని టెక్నాలజీ వాడుతున్నామని నిందితులు పేర్కొన్నారు. మేం కేసును ఛేదించిన విధానం తెలిసి షాక్ అయినట్లు నిందితుడు చెప్పాడు. అతడికి బెట్టింగ్ యాప్‌ల నుంచి నెలకు సుమారు రూ.9 లక్షల వరకు చెల్లింపులు జరిగాయి.
డిజిటల్ మీడియా సర్వర్స్ మొత్తం హ్యాక్ చేసే నైపుణ్యం
క్రిప్టో కరెన్సీ పేమెంట్స్ ద్వారా మాకు కొంత క్లూ దొరికింది. మరో ప్రధాన నిందితుడు పట్నాకు చెందిన అశ్వనీకుమార్ హ్యాకింగ్‌లో నిపుణుడు. డిజిటల్ మీడియా సర్వర్స్ మొత్తం హ్యాక్ చేసే నైపుణ్యం అతడికి ఉంది. కొన్ని సందర్భాల్లో గవర్నమెంటు వెబ్‌సైట్లను కూడా హ్యాక్ చేశాడు. ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌ను కూడా హ్యాక్ చేశాడు. ప్రభుత్వ వెబ్‌సైట్లు హ్యాక్ చేసి ఉద్యోగులు, జీతాల వివరాలు పొందగలిగాడు. బిహార్‌లో ఉన్న అతని ఇంటికి మా టీమ్ వెళ్లింది. అతని ఇంటికి 22 సీసీటీవీ కెమెరాలు పెట్టుకున్నాడు. పట్నాలో కూర్చుని పలు కంపెనీల సైట్లను హ్యాక్ చేశాడు. నిందితుల వల్ల పలు కంపెనీలు వాళ్ల ఉద్యోగులను అనుమానించే పరిస్థితి వచ్చింది. సినిమాల పైరసీని ప్రధానంగా ప్రోత్సహిస్తున్నది.. బెట్టింగ్, గేమింగ్ యాప్ నిర్వాహకులు. పైరసీ సైట్లలోని లింక్‌లను క్లిక్ చేస్తే యూజర్ వివరాలన్నీ పైరసీ ముఠాకు వెళ్తాయి. డిజిటల్ మీడియా హౌస్‌లు జాగ్రత్తగా ఉండాలి. సినిమా ఫుటేజీని భద్రపరచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలి. సర్వర్‌కు ఒక ప్రొటెక్షన్ చేస్తే.. మరో మార్గంలో వస్తారు. ఎక్కువ సినిమాల పైరసీ కిరణ్, అశ్వనీకుమార్ ముఠా వల్లే జరిగింది.

# 'స్థానిక' పోరుకు మోగిన నగారా..

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్:, సెప్టెంబర్ 29 ( భారత శక్తి ) : తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నరాగా మోగింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. మూడు విడుతల్లో స్థానిక సంస్థలు జరగనున్నట్టు ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. అక్టోబర్ 23న ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రారంభం కాగా.. నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. %ఎన్నికల సంఘం కమిషనర్ సోమవారం ఉదయం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలతో అధికారులు చర్చించారు. ఎన్నికల కోసం 15,302 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 1,12,280 వార్డులు ఉన్నాయి. 81,61,984 మంది ఓటర్లు ఉన్నారు. తెలంగాణలో 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5749 ఎంపీటీసీ, 656 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. తక్షణమే ఎన్నికల కోడ్ అమలులోకి రానున్నట్టు తెలిపారు.
ఎన్నికల షెడ్యూల్ ఇలా..
రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.
అక్టోబర్ 9, 13న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల.
మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు..
అక్టోబర్ 17, 21, 25 తేదీల్లో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్
అక్టోబర్ 23న ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత ఎన్నికల పోలింగ్,
అక్టోబర్ 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ రెండో విడత ఎన్నికలు,
అక్టోబర్ 31న, నవంబర్ 4, 8 తేదీల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు.
నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్.
పోలింగ్ రోజునే గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు.
ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి దశ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అక్టోబర్ 11.
ఎంపీటీసీ, జెడ్పీటీసీ రెండో దశ నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అక్టోబర్ 15.
ఇక, హైకోర్టు ఆదేశాల మేరకు 14 ఎంపీటీసీలు, 27 జీపీలు, 246 వార్డులకు ఎన్నికలను ఎన్నికల సంఘం నిలిపివేసింది. ములుగులో 25 జీపీలు, కరీంనగర్‌లోని రెండు జీపీలకు

## రాజకీయ లబ్ధి కోసం కేటీఆర్ అసత్య ప్రచారాలు: ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**మొదటి పేజీ తరువాయి** హైదరాబాద్: సెప్టెంబర్ 29 ( భారత శక్తి )సాగునీటి వినియోగదారుల సంఘాల అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సాగునీటి సంఘాలతో చెరువులు, కాలువలు నిర్వహించాలని సీఎం నిర్ణయించినట్లు చెప్పారు. స్థానిక ఎన్నికల అనంతరం దీనిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. మొదట చెరువులతో ప్రారంభించి పెద్ద ప్రాజెక్టుల వరకు విస్తరిస్తామన్నారు.

## 20 ఏళ్లు పార్టీ కోసం కష్టపడ్డా.. అవమానాలు ఎదుర్కొన్నా: కవిత

లండన్: సెప్టెంబర్ 29 పార్టీ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. లండన్‌లోని తెలంగాణ ప్రవాసులతో కవిత ముఖాముఖి మాట్లాడారు.
తెలంగాణ జాగృతిని దేశానికి రోల్ మోడల్‌గా నిలపాలన్నదే సంకల్పమని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం జాగృతి పనిచేస్తుందన్నారు. "అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతాం. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడంపై స్పష్టమైన ఆలోచన ఉంది. తప్పనిసరిగా నాకు అవకాశం వస్తుంది. ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్ల సమయం ఉంది. అప్పటి వరకు ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలి. నా వెనక ఏ జాతీయ పార్టీ లేదు.. జాతీయ పార్టీల్లో చేరే ఉద్దేశం కూడా లేదు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ. అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణను భ్రష్టు పట్టిస్తోంది. భాజపా డీఎన్‌ఏ నాకు సరిపడదు.
20 ఏళ్లు భారత రాష్ట్ర సమితి కోసం కష్టపడ్డాను. కొందరిలో స్వార్థం పురుడుపోసుకుంది. వారివల్ల కోట్లాది మంది బాధపడొద్దన్నదే నా తపన. పార్టీలో చీలికలు రావొద్దని ఎంత ఇబ్బందైనా తట్టుకొని నిలబడ్డాను. పార్టీలో చాలా అవమానాలు ఎదురయ్యాయి. నా ఓటమి మొదలు అసెంబ్లీ ఎన్నికల్లో భారాస ఓటమి వరకు ఎన్నో కుట్రలు జరిగాయి. తప్పనిసరి పరిస్థితుల్లోనే ఇప్పుడు మాట్లాడాల్సి వచ్చింది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy